REGD. NO. A. 18 | విడి ప్రతి 0-20 న. పై. | శుక్రవారం 8-2-63

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35] | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | [సంచిక 6

భార్గవా నివేదిక

(మా హైదరాబాదు విలేఖరి)

కృష్ణజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను స్వయంగా పరిశీలించిన పార్లమెంటు సభ్యుడు శ్రీ భార్గవా, జిల్లాసంఘాన్ని రద్దు చేయవలసిన అవసరంలేదని, అధ్యాక్షస్థానే అధ్యక్షుని ఎన్నుకొని, కార్యదర్శిని ఒక్కడిని ఆయనే మార్పు కుంటే సరిపోతుందని ఆయన అభిప్రాయపడుతున్నారట. అధ్యక్షుని ఎన్నుకోవడంకూడా జనరల్‌బాడీలో గాక, కార్యవర్గమే ఎన్నుకొనేట్లుగా అత్యయికపేర్పాటును ఆయన సూచించ వచ్చునని అనుకుంటున్నారు.

—గొరవ 7 వ పేజీలో

'ధనికుల పొడవు జుట్లు కత్తిరించాలె!'

'ఈసారి పేదలనువదలి ఉన్నవాళ్లను పట్టుకోవాలని ఆశ'

నెల్లూరులో ముఖ్యమంత్రిచే రెండవ పెట్లదిమ్మె ప్రేల్పు!

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి జిల్లా హెడ్‌క్వార్టర్ హాస్పిటల్ నూత్నభవనాలకు, దర్గామిట్టలో ప్రత్యేకింపబడిన 50 ఎకరాల సువిశాల ప్రదేశంలో, మాఘశుద్ధ చతుర్దశి (7 తేది) అమృత ఘడియలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపన గావించారు. హాస్పిటల్ ప్రాంగణానికి పేరారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పి. బలరామరెడ్డి, దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి, రాష్ట్రవైద్యశాఖాధికారి శ్రీ అబ్దుల్ ఖాదర్ గారలు వేదికనలంకరించారు. నిర్జనమైన ఆ ఎడారి ప్రదేశంలో ఆకాశమంత ఎలువ పందిరి నిర్మింపబడి, అహూతులందరూ



నెల్లూరు జిల్లాకేంద్ర హాస్పిటల్ దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి

నెల్లూరు పెద్దాసుపత్రి నూత్న భవనాలకు శంకుస్థాపన

ప్రారంభమై, 1871 నుండి 1920 వరకు మునిసిపాలిటీ ఆధీనంలో వుండి, తర్వాత ప్రభుత్వ స్వాధీనం చేసుకోబడి, కాల క్రమేణా అదనపుభవనాలతో, వసతులతో, అంటువ్యాధుల ఆస్పత్రి, జూబిలీ హాస్పిటలు అనుబంధమై, మూడు హాస్పిటల్సులో కలిసి 250 పడకలతో అభివృద్ధియై, నేడు కలు తగినంతగా వుండాలని అన్నారు. అన్నిచోట్ల జిల్లా ఆస్పత్రులు ఆపాటికే నిర్మాణమైనా నెల్లూరులో మాత్రం యింత వరకు దుస్థితిలోనే వున్నదన్నారు. పునాదిరాయి వేసిన శ్రీ సంజీవరెడ్డిగారే ఈ హాస్పిటల్ భవనాల ప్రారంభోత్సవం గూడా జరపాలన్నారు.

శిశుహెచ్చింపులో ప్రతిపక్షాల ఆందోళనకు శ్రీ సంజీవరెడ్డి సమర్థన

త్రంతరోడ్డు అనుకొని రమ్యంగా నిర్మింపబడిన ద్వారంవద్ద ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారలకు మంగళవాద్యాలతో, నోయిలేని వస్నూరు పూలహారాలతో స్వాగతమివ్వబడింది.

ప్రార్థనానంతరం ముఖ్యమంత్రి హాస్పిటల్ భవనాలకు వేదోక్తంగా పునాదిరాయి సుభాసీనులగుటకు దక్కిన ఏర్పాట్లు గావింపబడినవి.

సమావేశ ప్రారంభంలోనే దాత శ్రీ సుబ్బారెడ్డి 3 లక్షల రూపాయల డ్రాఫ్టును ముఖ్యమంత్రికి అందజేసారు.

స్వాగతం

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, శాసనసభ్యులైన శ్రీ ఆనం సంజీవరెడ్డి మంత్రులకు, అహూతులకు దాతపక్షంగా స్వాగత మిస్తూ, నెల్లూరుజిల్లాఅంటే ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన అభిమానమని, అందువల్ల ప్రణాళికలో లేకపోయినా ఈ హాస్పిటల్ శంకుస్థాపనకు వారు అంగీకరించారని అన్నారు. ఈ హాస్పిటల్‌కృషి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిదని, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి గారిని 3 లక్షల విరాళానికి ప్రోత్సహించింది వారేనని, 3 లక్షలేగాదు తన ఆస్తి నంతాయిచ్చే ప్రేమ ఆదరణ శ్రీ దొడ్ల సుబ్బారెడ్డికి ఏ. సి. పట్లవున్నదని, ఏ.సి.ని వుపయోగించుకొని, జిల్లా అభివృద్ధికి రావలసివున్నదనిచెప్పారు. ఈ హాస్పిటల్ అంతిమలక్ష్యం వైద్యకళాశాలఅని, దూరమైనా ముమ్ముందు కాలేజీకిగూడా అనుకూలంగా వుండునట్లు ఈ స్థలం నిర్ణయింపబడిందని శ్రీ సంజీవరెడ్డిచెప్పారు. మంత్రి శ్రీ బలరామరెడ్డికిగూడా నెల్లూరు అభివృద్ధి పట్ల ఆసక్తికలదన్నారు.

నివేదికలు

రాష్ట్ర వైద్యశాఖాధికారి డాక్టరు ఏ. టి. ఎం. అబ్దుల్ ఖాదర్ స్వాగతం చెప్తూ, నెల్లూరు పెద్దాస్పత్రికి శతాబ్దివయస్సు నిండినదని, అన్నిరాకర్యాలువున్నా భవనాలు చాలినంతగా లేవనిఅన్నారు. ప్రజల విరాళాలతో నిర్మాణమై, 242 పడకలకు అభివృద్ధిఅయిన క్షయాసుపత్రి అంధ్రలో యిదొక్కటేనన్నారు. వ్యక్తుల విరాళాలతో నిర్మాణమవుతున్న హెడ్‌క్వార్టర్ హాస్పిటలుగూడా రాష్ట్రంలో నెల్లూరిదేనని చెప్పారు. దీనికి కృషిచేసిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి కృతజ్ఞత వెల్లడించారు.

డి. ఎం. ఓ. శ్రీ సి. టి. ఎతిరాజులుగారు నెల్లూరు పెద్దాసుపత్రి చరిత్రను సుదీర్ఘంగా నివేదించారు. 1844 లో స్థాపింపబడి, 1850 లో 20 పడకలతో

వర్షాకాలంలో భవనాలు కూలిపోయేస్థితిలో వున్నాయని వివరించారు. క్రొత్త భవనాలు నిర్మాణమైనపిమ్మట, పాత భవనాలు దీర్ఘవ్యాధిగ్రస్తులకు, పిల్లలకు, ఔట్ పేషెంట్‌శాఖకు వుపయోగింపబడగలవని వెల్లడించారు.

పడకలు చాలవు

శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు మాట్లాడుతూ, ఇది టవునుకు దూరమని, రాత్ స్టేషన్ యీ ప్రదేశానికి మార్చడమో, లేక బస్ సౌకర్యం కల్గించడమో జరగాలని; హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని, యిప్పుడు 200 పడకలు చాలవని; టి. బి. హాస్పిటల్లో 250 పడకలున్నా చాలడంలేదని; మందులు, పడ

స్వాతంత్ర్యపరిరక్షణకు

మీవంతుకు మీరు

ఏమిచేస్తున్నారు?

ఏ. సి. సుబ్బారెడ్డి

ఈ విరాళం ఎట్లావచ్చింది?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు పునస్సమీక్షిస్తూ, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి విరాళం ఎట్లా

—గొరవ 12 వ పేజీలో

నదీజలాల వివాదంలో నెహ్రూ మధ్యవర్తిత్వం

(మా హైదరాబాదువిలేఖరి)

నదీజలాల వివాదంలో శ్రీ నెహ్రూ మధ్యవర్తిత్వం అనివార్యమనిపిస్తున్నది. గుల్హాటి కమిషన్ ప్రాతిపదికగా రాష్ట్రాలలో యిన్నిపర్యాయాలు యిందరు మంత్రులు చర్చించినా, యేరాష్ట్రం ఒక్క అంగుళమైనా దిగిరాకపోవడం, మైసూరు, మహారాష్ట్రల మొండివాదముల కారణంగా, నెహ్రూజీ చెయ్యిచేసుకుంటేతప్ప, యీ సమస్య సార్వజనీనకంగా పరిష్కారమయ్యే సూచన కన్పించదు.

కేంద్రమంత్రులు పాటిల్, లాల్‌బహదూర్‌జీలు ఆంధ్రప్రాజెక్టుల సత్వర నిర్మాణావశ్యకతను గుర్తించినా, మద్రాసీ టి. టి. కె. నిన్ననే నదీజలాలు ఆ నదులు పుట్టిన రాష్ట్రాలసొత్తు కాదని ఖచ్చితంగా తెలిపినా, సమరసధోరణి మైసూరు, మహారాష్ట్ర మంత్రులలో అంతగా కానరావటం లేదు.

దేశంలో యేర్పడిన అత్యయికస్థితి దృష్ట్యా ఆహార స్వయంపోషకత్వంతో పాటు, అధికోత్పత్తి సాగించి, విదేశీ ఎక్కువగా విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపుచేసుకోవలసిన యీ సమయంలో, ఏ ప్రాజెక్టు చవకగా, త్వరితంగా, పూర్తి అయి, ఎక్కువ ఫలితాన్ని యిస్తుందో ఆ ప్రాజెక్టులకే తొలిప్రాధాన్యత నివ్వాలనే జాతీయ దృక్పథమును అంతా అలవరచుకోవాలని శ్రీ టి. టి. కె. గావించిన ఉద్బోధ మైసూరు మహారాష్ట్రాలకు అంతర్లీనమైన హెచ్చరికగా యిక్కడి వర్గాలు భావిస్తున్నారు.

అనా అంతమాత్రాన్నే అంతా సాఫీగా సాగిపోతుందని భ్రమించరాదు. ఈవారంలోనే శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు సూచించినట్లు, ఎంతతీరుబడిలేకున్నా, ప్రధాని శ్రీనెహ్రూ యీ తలనొప్పి సమస్య పరిష్కారానికి కొంతకాలాన్ని వినియోగించడం అవసరం. ఇలాంటి సూచననే పీలేరు ఉపన్యాసం సందర్భంగా మన ముఖ్యమంత్రి చేసియున్నారు. ఎ. సి. నేరాసూచనను బహిరంగంగా పునరుద్ఘాటించడమే

—గొరవ 12.వ పేజీలో

గ్రామ్సు : భారత్ * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

* రెడ్డీస్ కాఫీపొడి

* భారత్ వక్కపొడి

పేరు - ప్రఖ్యాతి చెందినవి.

: విక్రేతలు :

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెనీ

టైఉంకురోడ్డు—కావలి

కోర్టు ప్రకటన-సవరణ:

1-2-63 తేది 'జమీన్‌రైతు' పత్రికలో 2-వ పేజీ, 5-వ కాలంలో రాజమండ్రి డి॥ ము॥ కోర్టు ప్రకటనలో దావా నె S. C. నెం. 280/1961 యని మారుగా S. C. నెం. 280/1958 యని చదువవలెను.

— అడివికొలను భీమేశ్వరరావు, వాదిప్లీడరు - రాజమండ్రి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 329 of 1962.

చెరుకుమూడి లక్ష్మీనరసింహం సన్సు అండ్ కంపెనీ Represented by two of its partners చెరుకుమూడి సదాశివరావు వగైరా. — వాదులు.

కలివేటి పిచ్చాస్వామి — ప్రతివాది.

యీ నెంబరు వాదులకు ప్రతివాదివలన చేరవలసిన సొమ్ము రాబట్టుకొనుటకొరకు దావా తెచ్చినందుకు కోర్టువారు ప్రతివాదికి దావా నోటీసును పత్రికద్వారా జారీచేస్తూ 28-2-63 తేదికి వాయిదా వేసియున్నారు. యిందునుగురించి ప్రతివాదికి యేమైనా ఆక్షేపణలున్న నాటి దినం పూర్వాహ్నం 10 గంటలకు పైకోర్టుకు హాజరై తెల్పుకోవలెను.

—అష్టకాల రామనాథం, వాది అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 159 of 61. O. S. 93 of 56.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్—పిటిషనర్.

1. తేగా పుల్లయ్య వగైరా—రెస్పాండెంట్లు.

ఈ డిక్రీదారీకిగా నెల్లూరుటౌన్ సుబేదారుపేట 15-వ వార్డులోని, డోర్ నెం 66 రుగల ఇంటిని 25-2-63 తేదీన పైకోర్టువద్ద యేలాము వేయబడును. ఆరంభ పాట మున్సిపల్ పన్నుబాకీ రూ. 111-45 లకు లోబడి రూ. 3,500/- లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 159 of 1962.

గుడుగుంట్ల సుబ్బరాయుడు —వాది.

గుడుగుంట్ల రామసుబ్బయ్య —ప్రతివాది.

యీ నెంబరులోని వాది పైవరుగా యుండిన కాలంలో ఆతనికి తక్షణం ప్రతివాది 5-8-58 తేదీన వ్రాయించిన ప్రామిసరీ నోటును బట్టి రూ. 549-11-0 లకు దావా దాఖలుచేసినారు. ప్రతివాదికేమైనా ఆక్షేపణయున్న 12-2-63 తేదిన పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—పి. భీమరావు - వాదివకీలు.

నెర్విటాల్

నరముల బలహీనత - - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల వస్తువులతో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, తక్షణ దేహదారుఢ్యము నొసగును. నిద్రలేమి, మలబద్ధకము, కాళ్లుపీకుట, తలతిరుగుట, హెంమూలిక, కాళ్లు, చేతుల మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో మించినదిగా ఔషధము మరొకటి లేదు. 8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు. రాజవీధి - గూడూరు. బజారు వీధి - నాయుడుపేట.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00

6 నెలలకు ,, 6-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

జమీన్‌రైతు

శ్రీ శుభకృత్ మాఘ శుద్ధ పూర్ణిమ

శుక్రవారం 8-2-1963

పెద్దాసుపత్రి

1844లో 20 పడకలతో ఎప్పుడు ప్రారంభింపబడిందో; వంద సంవత్సరాలతర్వాత గూడా, 180 పడకలతో అట్లాచే వున్నది నెల్లూరు పెద్దాసుపత్రి. పి నా డో అదనంగా ఒకటిరెండు వార్డులు పాతకట్టడాలకు చేర్చబడివుండవచ్చు. కాని అవి శిధిలమై, నిరుపయోగమైపోయినవంటే, నేటి అవసరాలకు అవి చాలుటలేదనే విషయం వేరుగా చెప్పబనిలేదు. శతాబ్దం దాటినా ఈ ఆస్పత్రి ఎంత దుస్థితిలో వుండేది, దిక్కుమొక్కు లేకుండా వుండేది దీనినిబట్టే వూహించుకోవచ్చు. వ్యాగ్రామమైన మహమ్మదాపురంలో విద్యాదాతయైన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి, నెల్లూరులో ఆస్పత్రి దాతకావడంవల్ల, వందేళ్లు నిండిన పెద్దాస్పత్రికి మోక్షం కలిగిందని సంతోషించాము. కాని ఆస్పత్రి శంకుస్థాపన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనిస్తే ఈ ఆస్పత్రికి అంకెంతకాలం దరలో మోక్షం కలుగబోదేమోననే నిరుత్సాహం కలుగుచున్నది.

నెల్లూరుకంటే శ్రీకాకుళంలోటి వెనుకబడిన ప్రాంతాలున్నాయట. మూడవ ప్రణాళికలో జిల్లాకేంద్ర ఆస్పత్రిభవనాల వృద్ధికింద 10 లక్షల రూపాయలుమాత్రమే వున్నవట. అందువల్ల దొడ్ల సుబ్బారెడ్డి గారివలెనే ఇతరదాతలు ముందుకువచ్చి విరాళాలిచ్చి, వార్డులునిర్మించి పూర్తిచేసుకుంటేతప్ప, ప్రభుత్వాన్ని నమ్ముకుంటే యిప్పట్లోకావనే భావం స్ఫురించేటట్లు చెప్పారు శ్రీ సంజీవరెడ్డి. నెల్లూరుజిల్లాలో లక్షలు ఇవ్వగలదాతలు పెక్కుమంది వున్నారని, శ్రీకాకుళంవంటి జిల్లాలలో అలాంటివారు లేరనిగూడా వారన్నారు.

నెల్లూరుకంటే శ్రీకాకుళం వెనుకబడిన విషయం వాస్తవంకావచ్చు. అంతకంటే వెనుకబడిన ప్రాంతాలుగూడా వుండవచ్చు. కాని నెల్లూరు సంపన్నమృద్ధమైన జిల్లాఅని శ్రీ సంజీవరెడ్డిగారు అనుకోవటమునమాత్రం కేవలం పొరబాటు. నెల్లూరుజిల్లాలో నెల్లూరు, కోవూరు తాలూకాలలో కొంతభాగం పచ్చగా వుండవచ్చు. కాని రాయలసీమకంటే, తెలంగాణాకంటే నిక్కష్టమైన స్థితిలో తక్కిన 11 తాలూకాలు వున్నవనే విషయాన్ని శ్రీ సంజీవరెడ్డిగారిలోటి నాయకులు విస్మరిస్తున్నారు. అది విచారకరం. అట్లనే ఇతరజిల్లాలకంటే లక్షాధికార్ల సంఖ్యగూడా నెల్లూరులో యెక్కువగా వుంటుందని మేమనుకోము. ఒక్కమైకాను మినహాయిస్తే, లక్షలు ఆర్జించి పెట్టే ఇతరవనరులేమీ నెల్లూరుజిల్లాలో లేవు. అయితే నెల్లూరుజిల్లా సంపన్నులు కొంత ఔదార్యవంతులుకావడం, దాతృత్వాన్ని కల్గివుండడం, తెంపుగా దానధర్మాలుచేయుటం కొంత యదార్థంకావచ్చు; ముఖ్యమంత్రిగారు ప్రస్తావించే జిల్లాలలో అది లోపించివుండవచ్చు. అంతమాత్రాన తక్కినజిల్లాలకంటే నెల్లూరు అభివృద్ధి చెందినప్రాంతంగా భావింపబడడం సరిగాదు.

ఆంధ్రలో ఎన్నో ఆస్పత్రులు నేటి అవసరాలకు తగినంత పెద్దవిగాను, ఆధునికంగాను,అందంగాను పునర్నిర్మాణం గావింపబడినవి. ఈ పునర్నిర్మాణమంతాగూడా ప్రభుత్వ వ్యయంతోనే జరిగింది. కడకు ముఖ్యమంత్రిగారి స్వస్థానమైన అనంతపురంలో 25 లక్షల రూపాయల వ్యయంతో 300 పడకల ఆస్పత్రి శ్రీ సంజీవరెడ్డిగారి స్వంతమాటలలో అయితే 'బ్యూటిఫుల్‌గా' - పునర్నిర్మాణమైంది. వ్యక్తుల విరాళంతో పునర్నిర్మాణం తలపెట్టబడుతున్న జిల్లా ఆస్పత్రి ఆంధ్రలో ఒక్క నెల్లూరేనని మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు చెప్పారు. వీటన్నిటినిబట్టి ఒక్క నెల్లూరు విషయంలోమాత్రం వివక్షత చూపబడుతున్నదా అనే సందేహం కలుగుతున్నది. తాలూకా ఆస్పత్రితప్ప, జిల్లా ఆస్పత్రికి నోచుకొనని శ్రీకాకుళం విషయం, అనంతపురంవంటి ఆస్పత్రులు నిర్మాణమయ్యేప్పుడు కనుపించలేదా? అని ప్రశ్నించవలసి వస్తున్నది. ఆస్పత్రి అభివృద్ధికి దాతలను ప్రోత్సహించడం న్యాయంగానే వుంటుంది. కాని పునర్నిర్మాణమే దాతల విరాళాలమీద ఆధారపడితే అది ఈ యుగంలో జరిగేదిగాదు. నెల్లూరు క్షయాసుపత్రి ఈనాడు ఇంత అభివృద్ధికి వచ్చినదంటే, ముందు-ప్రణాళికమే అయినా ప్రభుత్వ ఆధ్వర్యాన ఒకరూపం ఏర్పడిందికాబట్టి, తర్వాత నిర్వాహకుల కృషి, ప్రోత్సాహాలవల్ల, కలిగినవారి ఔదార్యంవల్ల నేటి అభివృద్ధిసాధ్యమైంది. అవిధంగానే ఈ జిల్లా ఆస్పత్రి నిర్మాణాన్నిగూడా ప్రభుత్వం పూర్తిజేస్తే, అభివృద్ధి దానంతటదే జరుగుతుంది. అందువల్ల ఆంధ్రలో ఏ జిల్లా ఆస్పత్రికి పెట్టని షరతులు, నిర్బంధాలు నెల్లూరువిషయంలో విధించవద్దని ఆంధ్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కోరుతున్నాము.

నెల్లూరుజిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం 180 పడకలున్నవి. కాని రోగులసంఖ్యమాత్రం ఎంత తక్కువైనా ఎప్పుడూ అంతకు రెట్టింపుగానే వుంటుంది. మంచాలమీదనే, గాక, మంచాల్రకింద; ఒక పడకకు యిద్దరు చొప్పునగూడా రోగులు క్రిక్కిరిగా వుంటున్నారు. చోటులేక చేర్చుకోబడనివారి సంఖ్య చేర్చుకున్నవారికి మించి వుండవచ్చు. అంటే ప్రస్తుతం 300 మందికి పైగా చేర్చుకోబడుతున్నా, కొరతగా వున్నదన్నమాట. అలాంటప్పుడు క్రొత్తగా కట్టబోయేదిగూడా 200 పడకలకే పుర్తేశిస్తే, యింకా కొన్ని దశాబ్దాలపాటు నెల్లూరుజిల్లా తగినంత వైద్యవసతికి దూరంగా వుండవలసి వుంటుందన్నమాట. తర్వాత అభివృద్ధివిషయం ఎట్లున్నా కనీసం 300 పడకలుగల ఆస్పత్రిగానైనా క్రొత్తది నిర్మాణం కావడం అవసరమని విజ్ఞప్తిచేస్తున్నాము. క్రొత్తహాస్పిటల్ భవననిర్మాణంలో శ్రద్ధ వహించిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారే ఈ విషయంలోగూడా చొరవతీసుకోగలరని; వ్యక్తుల విరాళాలమీద ఆస్పత్రి నిర్మాణాన్ని ఆధారపడకుండా, ప్రభుత్వం చేత తగినవిధులు కేటాయింపజేసి మూడవ ప్రణాళికాంతంలోగానే యిది పూర్తి అయ్యేటట్లు కృషిచేయగలరని ఆశిస్తాము.

ఒక శతాబ్దంగా మూలబడి, స్వతంత్రానంతరం బారతదేశంతోగూడా విస్మరింపబడిన నెల్లూరు పెద్దాస్పత్రికి మోక్షం కల్గించిన దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

దగదర్తి-రాచర్లపాడుకాల్వకు శ్రీ గోపాలరెడ్డిచే శంకుస్థాపన

చెరువుకాల్వల త్రవ్వకానికి 3 లక్షలు భరించలేమని రైతులు: చెల్లించక తప్పదని మంత్రి శ్రీ ఏ. సి.

కోవూరు తాలూకాలోని పది నాజ్ తెల్లా గ్రామాలకు చెందిన 11 చెరువులకు నీరు సరఫరాచేసి, 3165 ఎకరాల భూమిని మాగాణి గావించగల రూ. 5,40,213 లదగదర్తి-రాచర్లపాడు కాల్వకు కేంద్రశేడియో సమాచార శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 1 తేది శంకుస్థాపన గావించారు. రాష్ట్ర ఇరిగేషను విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ.సి.సుబ్బారెడ్డిగారు ఈసందర్భంలో రాచర్లపాడులో జరిగిన సభకు అధ్యక్షతవహించారు.

కాల్వ కృషికులలో ఒకరు, యువన్యాయవాది అయిన శ్రీ పి. వెంకటరత్నం మంత్రులకు స్వాగతపత్రాన్ని, ఒక నివేదికనుగూడా సమర్పించారు. ఈ కాల్వ కార్యరూపం పొందినదంటే ఆ కృషి, ఆ కీర్తి శ్రీ గోపాలరెడ్డిగారిదని చెప్పారు. ఈ స్కీము దగదర్తి, తడకలూరు, దవులపుత్తేడు, ఊడగుంటపాలెం, వేలమూరు, కవులగుంట, రాచర్లపాడు, శత్రుకాగొల్లు, నార్తుఅమలూరు, నార్తుమోపూరు గ్రామాలకు పుద్దేశింపబడిందని; హెచ్చు సిటిశర్వేగాక, దీని క్రిందకువచ్చే పాత మాగాణికి ఎకరాకు రూ 100 లు, క్రొత్తమాగాణికి ఎకరానికి రూ 200 లు అభివృద్ధిపన్ను చెల్లించే షరతుతో ఈ స్కీము మంజూరు చేయబడిందని; ప్రధానమైనకాల్వ కరిమెర్ల డ్రాప్‌నుండి రాచర్లపాడు తిప్పపాదం వరకు త్రవ్వబడుతుందని; దాని వల్ల పైవడిబడిలో నాలుగు గ్రామాలు- దగదర్తి, తడకలూరు, దవులపుత్తేడు, ఊడగుంటపాలెం - మాత్రం లాభపడతాయని; రాచర్లపాడు తిప్పవద్ద నిర్మింపబడే డైవర్షన్ డ్యాంనుండి తక్కిన గ్రామాలవారు తామే స్వంతంగా కాల్వలు త్రవ్వుకోవలసి వుంటుందని; పిటిశిలక్షలఖర్చుకాగలదని; అభివృద్ధిపన్ను పది గ్రామాలవారు చెల్లిస్తుండగా, ప్రభుత్వఖర్చుతో పైనాలుగు గ్రామ చెరువులకు నీరు సరఫరాచేస్తూ, తమకు మాత్రం తమ ఖర్చుతో త్రవ్వుకోమనడం తమపట్ల వివక్షత చూపడమే కాగలదని; కాల్వలు త్రవ్వుకోవలసిన ఆరు గ్రామాలవారు నిరుపేదలని, అభివృద్ధిపన్ను చెల్లించుటకుగూడా తమ భూములు తాకట్టుపెట్టి చెల్లించవలసివున్నదని; అందువల్ల ఈ పీడర్ కాల్వలనుగూడా ప్రధాన స్కీముతో చేర్చి వాటిని ప్రభుత్వ వ్యయంతోనే త్రవ్వించవలసిందని ఒక నివేదిక ద్వారా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి విజ్ఞప్తి చేసారు.

శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు మాట్లాడుతూ, 3 లక్షల రూపాయలు రైతులుభరించలేరని, 5 లక్షలు ఖర్చుపెట్టే ప్రభుత్వానికి మరొక 3 లక్షలు పెద్దభారంగాదని, కావున ఆ మొత్తాన్నిగూడా ప్రభుత్వంచేత భరింపజేయమని శ్రీ ఏ. సి. ని కోరారు. తనజిల్లాకు చేసుకుంటున్నాడని అంటారని జంకకుండా జిల్లా అభివృద్ధికి కృషిచేయవలసిందిగా శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ఏ.సి.నికోరారు. శ్రీనన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగూడా మాట్లాడారు.

మంత్రి శ్రీ ఏ. సి. మాట్లాడుతూ, రైతులు తాముచేసిన వాగ్దానంప్రకారం 3 లక్షలు చెల్లించవలసిందేనని, దానిని ప్రభుత్వం భరించలేదని స్పష్టంగాచెప్పారు. ఈ స్కీ లక్షల పనిని ఆ గ్రామస్థులే తీసుకొని, త్వరగా త్రవ్వుకోవడం వారికి, దేశానికిగూడా లాభదాయకమన్నారు. దీనిని రైతులేచేసుకుంటే స్కీ లక్షలలో 160 గానీ 200 క్యూసెక్కుల కాల్వను త్రవ్వుకోవచ్చు నన్నారు. ఇప్పటికి 50 వేల రూపాయల పనిమాత్రమే జరిగిందని, ఈ విధంగా అయితే కాల్వపని పూర్తిగావడానికి పదేళ్ల పడుతుందని, అదే ఎకరాకుకొంతభరించి, స్వంతంగా సత్వరంగా చేసుకోవడం మంచిదని సలహాయిచ్చారు. ఈ అత్యవసర పరిస్థితిలో 5 లక్షలు మంజూరుగావడమే గొప్ప అన్నారు. రైతులు 3 లక్షలు భరింపలేకుంటే, శ్రమదానం రూపంలో చెల్లించవలసిందని, రైతులందరూ పూనుకుంటే కాల్వలు త్రవ్వుకోవడం పెద్దపనిగాదని, రైతులు పూనుకుంటే తానూ పారచేసుకొని వస్తానని శ్రీ ఏ. సి. అన్నారు. వచ్చేవిడతలో ఉదయగిరి, నెల్లూరు, కడపజిల్లాలలో మైనర్ ఇరిగేషనకు 80 లక్షలు ఖర్చుపెట్టగలమన్నారు. ఒక్క సంవత్సరంలో పూర్తయి, పొలాలకు నీళ్ళు అందించే స్కీములను మాత్రం చేపడతామని, వచ్చే మూడేళ్లలో 15 కోట్ల ఖర్చుతో ఇలాంటి స్కీముల్ని తయారుచేస్తున్నామని శ్రీ ఏ. సి. వెల్లడించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ ప్రజావిజయానికి చిహ్నంగా ఈ కాల్వకు శంకుస్థాపనజేస్తున్నానన్నారు. 3 లక్షలు చెల్లించుటకు ప్రయత్నం చేయవలసిందని, లేకుంటే కాల్వ ఆలస్యమైపోగలదని; అంతగాకపోయినా కొంతయినా పనులుజేసి, సుబ్బారెడ్డిసహాయం అర్థిస్తే అప్పుడు ఫలితం వుండగలదని రైతులకు సలహాచెప్పారు. "మీరుజేసిన వాగ్దానం మీరే నెరవేర్చలేకపోతే, ప్రభుత్వం ఏమీ చేయలేదు" అని వారన్నారు. క్రొత్తగా ఇందులోచేర్చుమనికోరిన 3 గ్రామాల విషయము విచారించగలనని, కాల్వలో నీరుంటే తప్పకయిస్తారని, నీరులేనప్పుడు తిరువతిక్షవరంలాగా యెవ్వరికీ పుపయోగపడకుండాపోవడం మంచిదికాదని చెప్పారు. శ్రీ సుబ్బారెడ్డిగారే త్వరలో దీనిని ప్రణాంతకంచేయగలరని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి చెన్నూరు కాల్వవిషయం ఒక నివేదిక సమర్పించారు. శ్రీ వతుర్వేదుల రామచంద్రయ్యగూడా మాట్లాడారు. శ్రీ కొండ్రెడ్డి రమణారెడ్డిగారు మంత్రులకు ఒక సన్మానపత్రం సమర్పించారు.

ఈ ఎన్నిక వాగ్దానం నెరవేరుటలో శ్రీ రేబాల సుందరరామరెడ్డి, శ్రీ బుర్రా రంగారెడ్డిప్రభృతుల కృషి ప్రశంసనీయమైనది. 3 లక్షల చెల్లింపు విషయంలో ఏ. సి. పునన్నాసాన్ని విన్న రైతాంగం, నిరాశా నిస్పృహలలో పడిపోయింది. కాల్వ శంకుస్థాపన సంతోషాన్ని 3 లక్షల భారపు వార్త రైతులనుక్రుంగదీసింది. 3 లక్షల విషయంలో, శ్రీ రేబాల సుందరరామరెడ్డిగారు యిబ్బందిలాగా అన్నమాటలను శ్రీ ఏ. సి. గట్టిగా పట్టుకొన్నట్లున్నదిగాని; రైతులకు 3 లక్షలు చెల్లించేశక్తి వున్నదనేది, వారు చెల్లించగలరనేది కల పుష్టత్వం కాదని శ్రీ సుందరరామరెడ్డిగారన్నారు. శ్రీ ఏ. సి. తలుచుకుంటే మిష్టి 3 లక్షలు ఏమి నూరుకోట్లు ఖర్చు టు సు నిర్వహించే ప్రభుత్వానికి భారంకాదు. ఈ రైతాంగానికి ఏ. సి. ఆమాత్రం సహాయం చేయకపోరని మనం విశ్వసించవచ్చు. స్కీమును మంజూరు జేయించిన శ్రీ గోపాలరెడ్డిగారు ఈ సహాయంగూడా చేయకపోరు.

—మా. ప్ర.

రష్యాతాటస్థ్యం, మిగ్గులుమనకెంతవసరమో పాశ్చాత్యులఆయుధసాయం అంతఅవసరం

కొలంబో ప్రతిపాదనలను సంపూర్ణంగా చైనా త్వరలో ఆమోదించవచ్చును. సు కాం ఫ్రి యా సందేశం అదేగదా! కొలంబోసభ రాజ్యాలలో ఒకరు మన వైపు మొగ్గువేస్తే, ఒకరు చైనా వైపు వేస్తారు. నలుసుపిల్చిన రాజ్యం తటస్థం. మిగిలినవారు ఎటంబోతే. మొత్తాన మనకూ చైనాకూ సమ్మతమైనవారు కొందరున్నారు గనుక వారిద్వారా ఎదటివారికి సందేశాలందే వీలున్నది.

చైనా ఇంతకూ కొ. ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదిస్తే ఏమవుతుంది? చర్చలు జరుగుతవి. సరిహద్దున గీతలంగీస్తారు. కుడి-ఎడమగా వుంటాయాగీతలు.

ఏ గీతయినా టిబెట్ -ఖవలనేగాదా! టిబెట్ ప్రాముఖ్యాన్ని సుప్రసిద్ధ అంతర్జాతీయ రాజనీతివిశారదుడైన రాయ్ 1950 నవంబర్‌లో ఇట్లువర్ణించెను: "టిబెట్‌లో, నేపాళంలో, ఉత్తరాన, ఈశాన్యపు సరిహద్దున- జరిగిన సంఘటనలు వెంట వెంటనే జరిగిపోయినవి; దానివలన ఆయా స్థానాలలో శాంతిమండలం అనేభావం పోనేపోయింది. నేపాళంలో ఏమవుతుందో యింకా సరిగా తెలియదు. కాని, టిబెట్ సంగతిలో సందేహంలేదు. ఎర్రచైనాలో 'విముక్తి' పొందిన టిబెట్ కలిసిపోతుంది. ఆదెబ్బతో భారతదేశ ప్రాంగణానికి అతి సమీపంగా ఎర్రటిరాకడ రాగలదు."

1951లో ఆ ద్రష్ట మళ్ళీ ఇట్లు హెచ్చరించెను: "......ఇక వారి లక్ష్యం ఇండియా అని తేలింది. నవ్యశవ్య అని యీడు మావోతోబాటు జానూ నాయకుడై వర్ధిల్లగలనని ఊహించిన చపలచిత్తుడైన భారత ప్రధానమంత్రికి ఇది పెద్ద దెబ్బ కాగలదు. ఇండియామీద చైనా దూకడానికి కొంతసమయం పట్టవచ్చును. అప్పుడు నెహ్రూ విదేశాంగనీతి ఈ ప్రమాదాన్నుంచి దేశాన్ని రక్షించగల్గడం సంశయాస్పదం."

అక్షరాలా అంతేజరిగింది. చివరకు, నెహ్రూ తనతప్పును తానుగ్రహించి, బహిరంగంగా దానిని ప్రకటించి, తనపొరటిని సమయానికి సరిపడ సవరించుకోబట్టి సరిపోయింది.

నెహ్రూ విదేశాంగనీతిని ఆక్షేపించిన రాయ్ అభిప్రాయం బ్లాక్-నిరపేక్షంగా వున్నందువలన ఆ నీతిలో దోషంచేరిందని కాదు. నెహ్రూనీతిలోని రెండంశాలతో ఆయన పూర్తిగా యేకీభవించాడు: 1) యుద్ధం పనికిమాలినది పరిష్కరించదు. 2) తూర్పు పడమరల తగాదాలలో

ఇదీ లోకవృత్తం

★★ లోకసంచారి ★★

ఇండియా ఏవైపునా చేరదు. కాని, అంతటితో ఆగక రెండుబ్లాకుల విధానాలకు భిన్నమైనవిధానం ప్రపంచంలో ప్రత్యక్షంగావడానికి అవసరమైన వ్యవస్థహమిని నెహ్రూ తయారుచేసివుండవచ్చును. అది జరగలేదు. డాక్టర్ లోహియా ప్రధానమంత్రిమీద విరుచుకపడే కారణాలలో ఇదొకటి ముఖ్యమైనది. యుగోస్లావియా ముఖ్యుడైన టిటో, ప్రపంచప్రఖ్యాతిగన్న తత్వవేత్త బెర్‌ట్రాండ్‌రస్సెల్ పదేపదే నెహ్రూ సంకోచాన్ని విమర్శిస్తూ, ప్రపంచంలో ఒక తృతీయశక్తి (బ్లాక్‌గాడు) నిర్మాణంగావడానికి పాటుపడవలెనని ఆయనను కోరినారు. ఎవరెన్నిచెప్పినా ఆయనకు ఆపని చేయడానికి ధైర్యంచాలలేదు.

ఇప్పటికైనా చేయవలసినపనిఅదే.

చైనాతో మనకుయుద్ధంతప్పినా భయం తప్పదు. "మనది ప్రజాతంత్రదేశం. అది నియంతగలసిమ. మనకంటె దానిజనాభా సగానికిసగం ఎక్కువ. అది కమ్యూనిస్టు రాజ్యంగనక లక్షలాది మొండిమూకలను రణరంగానికి దింపివేయగలదు. మన సేన చైనాసేనకంటే గట్టిది కాని సంఖ్యలో అల్పమైనది. ఒక్క రణితజవాన్ ముగ్గురు చైనా సైనికులను హరించగలడు. ఐనప్పటికీ మన సైనికులసంఖ్యయొక్క పెరుగుదల అవసరం. చైనాకిది దూకుడుచర్య, మనకిది స్వాతంత్ర్యపరిరక్షణ. చైనా ఆయుధాల నష్టము మనకున్నదానికంటె మిన్నయైనది. బర్మాను, పాకిస్తాన్ను, నేపాళాన్ని మన సాన్నిహిత్యంనుండి దట్టిగా చైనా వేరుచేసింది. ఈ సమయంలో దొరికినవరకు రాబట్టామని పాకిస్తాన్ పొందివున్నది. రష్యా తటస్థంగా వుంటుంది. సరి క్రొత్త ఆయుధాలను మనకు అమెరికా సప్లయి చేస్తుంది." అని అక్టోబర్ 24న డాక్టర్ లంకా సుందరం తన 'కామర్స్ అండ్ ఇండస్ట్రీ'సంపాదకీయంలో వ్రాసిన దంతాఅక్షరాలా నిజంకావడమేగాకుండా, ఇప్పటికీ రమారమి అదేస్థితిలో మనమున్నాము.

అందువలన రాజీకుదిరినా, మనరక్షణ తయారీ సక్రమంగా సాగిపోవలసిందే.

ఇందుకుగాను రష్యాతాటస్థ్యం+మిగ్గులు మనకెంత అవసరమో, పాశ్చాత్యుల ఆయుధసాయం అంత అవసరం. రెండిని పొందడంలోనే మనకూ, లోకానికీ క్షేమమున్నది.

అమెరికన్లు, కెనడావారు, బ్రిటిష్‌వారు కలిసి వైమానికంగా మనకు సంరక్షణ యిస్తామంటే, కొందరు శంకిస్తున్నారు, దాని వలనవచ్చే పరాయిస్థావరాల, పరాయి సైనికుల యత్నాం సందర్భంలో రాగల చిక్కులను ప్రధానమంత్రికి తెలియజేశారు. విదేశరక్షణసాయం మనకు అత్యవసరం; అందులో సందేహంలేదు; కాని, మనకు తెలియనిచిక్కులు రాకుండా చూసుకోవలెను.

నెహ్రూఅన్నట్లు విదేశసాయానికి మనం రక్షణ్యమేగాని, వారితో మిలిటరీపొత్తుగాని తత్తుల్యమైన బాంధవ్యాన్నిగాని నెరపడం ప్రమాదకరం; మనస్వేచ్ఛ దానితో హరించుకపోతుంది. అసలు రాజాజీసూచించే మార్గాన్ని అనుసరించేదిలేదని గట్టిగా చెప్పినాడు. మనపాలసీ -ఆవిధంగా మళ్ళీ ఒకసారి స్పష్టంకావడం మంచిదే.

కాని నెహ్రూనీతిని సక్రమంగా పాలించడానికి నెహ్రూ ఒక్కడికే సాధ్యమా అన్నది ప్రశ్న.

నెహ్రూ కార్యక్రమాన్ని, నెహ్రూ ప్రభుత్వాన్ని, నెహ్రూ నీతిని నడిపించడానికి నెహ్రూకాక మరికొందరు దిగ్గంతులు దేశానికవసరం. వారినికనిపెట్టి సత్వరంగా దేశాన్ని వారికప్పగించి, స్వప్రచేత్తనం మాత్రం చేయడం నెహ్రూకు తగివున్నది.

సమ్మెల్నడిగితే నెహ్రూ దేశనాయకుడై, నెహ్రూప్రభుత్వాన్ని విజయవంతంగా మరొకరు నడవగల్గితే చేమగ్గాదవుతుంది. నెహ్రూ మనిషిగాడు-అశోక రాజకీయమైన పురోగామిశక్తి. ఇకమీద ఈదేశానికి నెహ్రూ మార్గము-ఇంకా దానికంటె ముందుగడక శరణ్యములు.

• • •

—కొరవ 12 వ పేజీలో



గూడూరు సభలో అఖిలభారత జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషీ. -వేదికమీద శ్రీ కె. యస్. రామచంద్రమూర్తి, శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి.

ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖ

భారీవిద్యుచ్ఛక్తి ఫ్యాక్టరీని గురించిన నిజం ఏమిటి?

హైదరాబాదు నగరానికి సమీపంలో నెలకొల్పదలచిన భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ భవిష్యత్తు అయోమయంగా కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీ నిర్మాణకృషిని నిలిపివేయడానికి కేంద్రం నిర్ణయించినదనీ, ఆఫ్యాక్టరీకోసం లోగడ దిగుమతి చేసుకున్న యంత్రపరికరాలను మరొకచోటుకు తరలిస్తారని రాష్ట్ర పరిశ్రమల మంత్రి ప్రకటనచేసినతర్వాత అప్రాజెక్టును స్వస్తిచెప్పరన్న మరొకవార్త వచ్చింది.

ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తిచేయనున్న విద్యుచ్ఛక్తిపరికరాలకు సంబంధించిన ముఖ్యమయిన సాంకేతికఅంశాలకు సంబంధించిన కొన్ని సందేహాలను ఆ ఫ్యాక్టరీస్థాపనకు తోడ్పడనున్న చెకొస్లవేకియా సంస్థతో సంప్రదించి తీర్చుకొనేవరకూ పని నిలుపు చేయబడిందనీ, ప్రాజెక్టును స్వస్తిజరుగదని ఆ వార్తవల్ల తెలుస్తున్నది.

తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు పార్లమెంటుసభ్యులు కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను కలుసుకోగా, ప్రాజెక్టును నిలిపివేయడం కేంద్రంవుద్దేశ్యంకాదనీ, దానివిషయంలో చేయవలసిన మార్పులనుగురించి చర్చించడానికి ఒక అధికార ప్రతినిధివర్గం చెకొస్లవేకియాకు వెళుతున్నదని ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది. చెకోస్లవేకియా సాంకేతికనిపుణులు యీ ఫ్యాక్టరీ తయారుచేయబోయే పెద్ద విద్యుచ్ఛక్తి జర్నరేటర్లు చేయలేకపోతే రష్యా సాంకేతికనిపుణుల సహాయం తీసుకోవడానికి సమాలోచనలు జరుగుతున్నాయని వేరొక వార్త.

జాతీయ అత్యవసరపరిస్థితి కారణంగానూ, ధనాభావంచేతనూ ఆ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం స్వస్తిచెప్పిందని హైదరాబాదునుంచి వెలువడిన తొలిప్రకటనా, కొన్ని సాంకేతిక విషయాలను చెకోస్లవేకియా సంస్థతో చర్చించి సందేహాలు నివృత్తి చేసుకునేవరకూ, లేక వాటికి సమాధానం తేలేవరకు పని నిలుపుచేయబడిందిగాని అసలు ఫ్యాక్టరీకే స్వస్తిచెప్పలేదని అనంతరం వెలువడిన ప్రకటనా సవ్యంగా జరగలేదు. ఈ తికమకకు కారకులెవరోగాని, అది ప్రజాభిమానాన్ని దూరంచేసుకోవడానికి తోడ్పడేదిమాత్రమే.

హైదరాబాదులో, ఆంధ్రప్రదేశ్‌లో ప్రబలిన అశాంతిగం, సందిగ్ధం ఎక్కువగా వున్నా ఇంతవరకు పరిస్థితిని స్పష్టంచేయడానికి ఢిల్లీపెద్దలు ప్రయత్నించుకోలేదు. అసలి

—కొరవ 11-వ పేజీలో

మన దృఢ నిశ్చయాన్ని మరియొక పర్యాయం ధృవపరచడానికి మంచి తరుణం ఇదే

దురాక్రమణదారులను ప్రతిఘటించడానికి మన దృఢ నిశ్చయాన్ని ఈనాడు మరియొక పర్యాయం ధృవపరచుదాం, మీ అప్రమత్తతను, దృఢ నిశ్చయాన్ని సడలనీయకండి — ఏమంటే ఇది విరా యుద్ధం. సత్వర చర్యకు ఇప్పుడే నడుం కట్టండి. దేశ సేవకు జాతీయ సేవా సంస్థలలో ఇచ్ఛికముగా చేరండి ● అనవసరపు ఖర్చులను తగ్గించి, దుబారామీద దండెత్తండి ● ఆహారం, దుస్తులూ అమూల్యమైనవి. వాటిని పాడుచేయకండి ● కాలమూ అమూల్యమైనదే. ఎన్ని గంటలు పని చేశాం అని లెక్కపెట్టకుండా ఏమి సాధించాం అనే ప్రశ్నించుకోండి ● మీ బాధ్యతలను మీరు నిర్వర్తించండి. అన్ని విషయాలలోనూ, ఎల్లవేళలా క్రమశిక్షణతో వర్తించండి.

అప్రమత్తతతో వుండండి—

దేశ రక్షణ సన్నాహములో పాల్గొనండి



DA 62/F5

ఇతర జిల్లాలు

తిరుపతి విశ్వవిద్యాలయం 6వ స్నాతకోత్సవం

డాక్టర్ గోపాలరెడ్డి, పట్టాభిరామారావుగార్లకు బిరుదులు: 1215 మంది విద్యార్థులకు డిగ్రీలు

, ఫిబ్రవరి 2 వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్నాతకోత్సవ సభ జరిగింది. పట్టభద్రులతోను, మా ద వచ్చిన ప్రజానీకంతోను అత్యంతం ఆకర్షణీయంగా తయారైంది. వెంకటేశ్వర యూనివర్సిటీ వారు నిర్వహించిన ఈ 6 వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు, విశ్వవిద్యాలయ ఛాన్సలరు అయిన శ్రీ శ్రీనగేష్ పట్టప్రదానం గావించారు. కేంద్ర రేడియో సమాచారశాఖామంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజా, ఆంధ్ర మాజీ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.


ఛాన్సలర్, వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రారు, సెనేటు సభ్యులు, మంత్రులు సభావేదిక మీదకు జారులుతీరి నడచి వెడుతూంటే సభస్యులందరు గౌరవపురస్సరంగా లేచి మౌనంగా నిల్చున్నారు. తర్వాత వాద్య గీతం వారి నడకతో సుశ్రుతిచల్పింది.

శ్రీ గోపాలరెడ్డిగారికి, శ్రీ పట్టాభిరామారావుగారికిడాక్టరేట్ బిరుదులుయిచ్చి విశ్వవిద్యాలయం వారిని సత్కరించింది. 820 మంది పట్టభద్రులు స్వయంగా హాజరై తమ డిగ్రీలను తీసుకొన్నారు. 395 మంది పట్టభద్రులు ఈ ఉత్సవానికి హాజరు కాలేదు.

—తరువాయి 12-వ పేజీలో

శ్రీ ఏ. సి. కి తులాభారం

ఆంధ్రప్రదేశ్ జల విద్యుచ్ఛాఖా మాత్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారికి రేపు మార్చిలో 56 సంవత్సరాలు నిండుతాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు శ్రీ సుబ్బారెడ్డిగారిని 2 రూపాయలనోట్లతో తులాభారం జరపడానికి నిర్ణయించామని ప్రకటించారు. రూపాయినోట్లవిలువ తక్కువైనా, మొత్తంమాత్రం గుంటూరు కంటే మించవచ్చు.



నెల్లూరుతాలూకా పొట్టేపాళెంలో విద్యుత్ ప్రసారానికి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 2 వ తేది ప్రారంభోత్సవం గావించారు. చిత్రంలో ఎడమ వైపు: మంత్రిని మాలాలంకృతులను చేస్తున్న పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. మల్లారెడ్డి, నిల్చొని వున్నవారు శాసనసభ్యులు శ్రీ ఎ. సి. కొండయ్య, సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి. కుడివైపు: స్విచ్ ఆన్ చేస్తున్న మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు.

భారత రిపబ్లిక్ దినోత్సవం

, జనవరి 26 తేది భారత రిపబ్లిక్ 14-వ వార్షికోత్సవాలకు సంబంధించిన మరికొన్ని వార్తలు ఈ వారం యిస్తున్నాము.

పొదలకూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పంచాయతీ సమితి ప్రెసిడెంటు అధ్వర్యాన జరిగింది. ప్రెసిడెంటు శ్రీ కాకాణి రమణారెడ్డి పతాకావిష్కరణ చేసారు. విద్యార్థులు, స్వచ్ఛంద సేవాదళ సభ్యులు పెద్దలు, పిన్నలు ఉత్సవంలో పాల్గొని 9 గం॥ ప్రధాని సందేశాన్ని విని ప్రతిజ్ఞాస్వీకారం చేసారు. సాయంత్రం 6 గం॥ జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ అధ్యక్షతన హైస్కూలులో బహిరంగసభ జరిగింది. శ్రీ రాజగోపాల్ తన అధ్యక్షోపన్యాసంలో, భారతదేశానికి తటస్థించిన ప్రమాదం, సన్నివేశంలోని తన పాదయాత్ర ప్రాముఖ్యాన్ని గూర్చి వివరించినారు. సమితి ప్రెసిడెంటు శ్రీ కాకాణి రమణారెడ్డి, పొదలకూరు మెడికల్ ఆఫీసరు డా॥ సి. లక్ష్మి నరసారెడ్డి, జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్‌మాష్టరు శ్రీ వి. రామయ్యగారలు కూడా ఉపన్యసించారు. సాంఘిక విద్యావిస్తరణాధికారి శ్రీ యం. రమణయ్య, వి. యల్. డబ్ల్యు. శ్రీ ఆర్. ఆర్. సింగ్ పర్యవేక్షణక్రింద సాంస్కృతిక వినోద కార్యక్రమాలు జరిగాయి. —ఓ. వి.

రామన్నపాళెం: కోవూరుతాలూకా రామన్నపాళెంలో శ్రీ శారదా ట్యుటోరియల్ స్కూలులయందు జరిగింది. పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి జండా నెగురవేసారు. బాలబాలికలకు మిఠాయి పప్పుబెల్లాలు పంచిపెట్టారు. శ్రీ రామచంద్రారెడ్డి, స్కూలు టీచరు శ్రీ చంద్రమౌళి, శ్రీ శాస్త్రి రిపబ్లిక్‌దిన ప్రత్యేకతనుగూర్చి వివరించిరి. —ఓ. వి.

కావులూరు: చిలమత్తూరు పంచాయతీలోచేరిన కావులూరుగ్రామంలో పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి అధ్వర్యాన ఉత్సవం జరిగింది. శ్రీ గోపాలరెడ్డి గ్రామీణ స్వచ్ఛందసేవాదళము, గ్రామీక బ్యాంకులకు ప్రారంభోత్సవము చేశారు. వి. ఎల్. డబ్ల్యు. అబ్దుల్ రహీమ్ స్వచ్ఛందసేవాదళము ప్రాముఖ్యతను వివరించారు. తరువాత బడిపిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. —ఓ. వి.

చిట్టమూరు: మాధ్యమిక పాఠశాల ఆవరణంలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. మార్కండేయులునాయుడు పతాకావిష్కరణ గావించారు. హెడ్మాష్టరు శ్రీ జి. రామమూర్తి, శ్రీ జి. మార్కండేయులు గారలు ఉపన్యసించారు. స్వచ్ఛంద సేవా దళములో 30 మంది చేరిరి. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.—ఎం. బాలయ్య.

చేజెర్ల: శ్రీ కె. వి. బ్రహ్మారెడ్డిగారు జండా ప్రతిష్ఠాపన చేశారు. గ్రామీణ స్వచ్ఛంద సేవా దళము, రక్షణకార్మిక బ్యాంకు నిర్మాణింపబడినవి. సాయంత్రం జరిగినసభలో ఆటలపోటీలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. ఎస్. ఇ. ఓ. వి. జితేంద్రనాథ్‌బాబు వందన సమర్పణం చేశారు. —ఓ. వి.

రేగుంటపాడు: సుమారు 300 మంది జాతీయగీతం పాడుతూ వీధిలో ఊరేగింపు జరిపారు. పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ వెల్లి బలరామరెడ్డి అధ్యక్షాన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీ కొల్లకుదురు దశరథరామరెడ్డి పతాకావిష్కరణ గావించారు. రవి శివారెడ్డి, నిడిమూసలి దశరథరామరెడ్డిగారలు ఉపన్యసించారు. పిల్లలకు తినుబండారములను పంచిపెట్టారు. —ఓ. వి.

దువ్వూరు: కోవూరు తాలూకా దువ్వూరులో శ్రీ పెళ్లూరు మస్తానారెడ్డిగారి అధ్వర్యాన సుమారు 300 మంది ఈ ఉత్సవం జరుపుకొన్నారు. విద్యార్థి శ్రీ దువ్వూరు ఐస్వినాయుడు, శ్రీ కొల్లి వెంకటరమణారెడ్డి, శ్రీ వి. వి. నరసింహం గారలు ఉపన్యసించారు. సభలోనివారు దేశరక్షణ ప్రతిజ్ఞను స్వీకరించారు. తర్వాత పిల్లలకు తినుబండారములు పంచిపెట్టారు. ఉపన్యాసానంతరం స్వచ్ఛంద సేవాదళమునకు శ్రీ సూరె శివరామరెడ్డిని దళపతిగా ఎన్నుకున్నారు. —ఓ. వి.

కొండపి: పంచాయతీసమితి ఆవరణంలో జరిగినది. బి. డి. ఓ. శ్రీ యం. నరసింహారావుగారు పతాకావిష్కరణ గావించారు. ఊరేగింపు జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ జి. వి. ఆర్. యస్. చౌదరిగారి అధ్యక్షతన సభ జరిగింది. కందుకూరు డిప్యూటీ కలెక్టరు శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్యగారు గ్రామీణ స్వచ్ఛంద సైన్యము, గ్రామీకరక్షణ బ్యాంకులకు ప్రారంభోత్సవం చేసారు. శ్రీ నరసింహారావు ప్రభృతులు ఉపన్యసించారు.—ఓ.వి.

అన్నారెడ్డిపాళెం: పంచాయతీ వైస్‌ప్రెసిడెంటు పచ్చిపసమితి మెంబరు తిమ్మారెడ్డి వెంకయ్యగారు జెండా నెగురవేసిరి. గ్రామసేవిక ఎమ్. మాణిక్యమ్మ, మెటర్నిటీ అసిస్టెంటు ఎ. మాణిక్యమ్మ, ఉపాధ్యాయ బృందము, బాలబాలికలు ప్రభాతభేరి, ఊరేగింపు జరిపారు. సాంఘిక సేవాసమాజం ప్రెసిడెంటు బాలబాలికలకు మిఠాయి, పప్పుబెల్లాలు పంచిపెట్టారు. —ఎమ్. రామానుజులు.

బుదమగుంట: ఉత్సవం వైభవంగా జరిగింది. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళము, గ్రామీక రక్షణబ్యాంకు స్థాపన జరిగింది. భారత రక్షణ ప్రతిజ్ఞను గైకొన్నారు. —సి. శివకోటారెడ్డి.

ఆత్మకూరు: పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ గంగవరపు తిరుపతినాయుడుగారు జిల్లాపరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాల ఎన్. సి. సి. విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనమును స్వీకరించారు. సభలో బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు, సాంఘిక విద్యాకర్త శ్రీ ఎన్. వెంకటరావు తదితరులు ఉపన్యసించారు. ఈ సందర్భంలో తూమాటి నారపరెడ్డి, కె. వి. అప్పలాచార్య చెరి ఒక ఉంగరము; గుడిపాడు యువజన సంఘము రూ. 116 లు. రక్షణనిధి నిమిత్తమై పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ కె. వి. సుబ్బయ్యనాయుడుగారికి సమర్పించారు. —ఓ. వి.

వెలిగండ్ల: కనిగిరి విద్యాశాఖాధి పర్సనల్ అసిస్టెంటు శ్రీ సి. నాగభూషణం అధ్వర్యాన హైస్కూలులో జరిగింది. ఎమ్. యల్. ఎ., సమితి అధ్యక్షులైన శ్రీ పులి వెంకటరెడ్డి ఉపన్యసించారు. హైస్కూలు హెడ్‌మాష్టరు శ్రీ టి. వి. సుబ్బారావు అతిథులను ఆహ్వానించి స్వాగతం చెప్పారు. పిల్లలకు పిప్పరమెంట్లు ఇచ్చారు.—ఆర్. మాలకొండయ్య.

కోట: ప్రధాని రేడియో ప్రసంగానంతరం, బి. డి. ఓ. శ్రీ డి. డి. ఆల్ఫ్రెడ్ పతాకావిష్కరణం జరిపారు. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉపన్యసించారు. దళపతి శ్రీ శంకర్ చదువగా వలంటీర్లు, ప్రజలు ప్రతిజ్ఞగైకొన్నారు.

ఏలం నోటీసు

మదనపల్లె డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 61 of 1959. E P. No. 792 of 1962.

కనికెట్టి సుబ్బరామయ్య ... — వాది.

ఆర్. కృష్ణారెడ్డి వగైరాలు ... — ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారు 19-3-63 తేది పగలు 11 గం॥ నుండి సాయంత్రం 5 గంటల వరకు యేలము వేయుదురు.

—: షెడ్యూలు :—

చిత్తూరు డి॥ పీలేరు సబ్ డి॥ వాయల్పాడు తాలూకా, చిక్కేపల్లె గ్రామం లోని ప్రతివాదుల అవిభక్త కుటుంబం తాలూకు యేలము నకు కోరే బడి దాఖలా స్థిరాస్థి వివరము:-

Lot.	Sl No.	[illegible]	స॥ నెం.	విస్తీర్ణం		Upset Price.
I	(3)	పర్మారుతరి	1574	0-89	పూరా	రూ. 450/- లు.
II	(4)	[illegible]	1512	0-54	,,	రూ. 300/- లు.
III	(7)	పర్మారుతరి	1517-1	0-13	,,	రూ. 300/- లు.
IV	(8)	స॥ నప్కి 2334 1-22 సెంట్లు ఇ. పి. 252/61 లోని పుత్తర్వు ప్రకారం యీ 0-12½ పోను మిగత వుంచి బాపలసిన యీ 1-09½ ట్లు సంపూర్ణం				రూ. 250/- లు.
V	(9)	స॥ నప్కి 2340 2-63 పూరా Subject to Mortgage at 22-2-57 in bound of Government of Andhrapradesh for Rs. 150/-				రూ. 600/- లు.
VI	(10)	స॥ నప్కి 2341 3-71 సెంట్లు ఇ. పి. 252/61 లోని పుత్తర్వు ప్రకారం 1-54 పోను నిల్వ యీ 2-17 ట్లు				రూ. 600/- లు.
VII	(11)	స॥ నప్కి S. 2346 3-11 సెంట్లు ఇ. పి. 252/61 లోని పుత్తర్వు ప్రకారం యీ 0-60 సెంట్లు పోను నిల్వ యీ 2-51 సెంట్లు సంపూర్ణం				రూ. 600/- లు.

పై ఆస్తులలోని నానావిధి సంపూర్ణములు వగైరాలు సహా.

The follwoing encumbarances are found as per E.C. No. 312/60 from 1-5-46 to 31-12-59.

A. Vol. 277 page 390 document No. 574 of 55 dated 2-1-55 Sale- deed executed by 1st defendant in favour of P. Venkatappa for Rs. 200. This extent has already been deducted and remaining above 0-13 cents extent sought for sale.

B Vol F/287 page 349 No. X dated 22-2-57 Mortgage deed executed by the 1st defendant in favour of Government for Rs 150

C. Vol. F/287 page 351 No. X dated 22-2-57 Security bond for the above said debt in favour of Government by the 1st debt B and C are one and same debt.

It is prayed that the S. No. 2340 A 2-60 cents may be sold subject to mortgage for Rs. 150 in favour of Government of Andhra Pradesh.

—ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి - అడ్వకేటు.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

E. P. 52 of 62. O S 4 of 59.


పసుపులేటి సిద్ధయ్యనాయుడు—పిటిషనరు.

కాట్రగడ్డ పున్నయ్య —రెస్పాండెంటు.

యీ డిక్రీబాకీకిగా రెస్పాండెంటు తా॥ నెల్లూరుజిల్లా, రాపూరు తా॥ తమ్మలతలపూరు గ్రామంలోని మెట్టభూమి సర్వే నెం. 185/1 రు యీ 4-75 ట్లు 25-2-63 తేదిన పై కోర్టువద్ద యేలం వేయబడును. ఆరంభంపాట రూ. 10,000/- లు.

— మేనకూరు ఆదిశేషారెడ్డి.

పిటిషనరు అడ్వకేటు.



* కావలిలో నటుడు గుమ్మడికి సన్మానం
* సూళ్లూరుపేట లైబ్రెరీ అథారిటీ ఎన్నికలో శ్రీహరికోటరోడ్డు రాజకీయాలు
* బుచ్చి సమితిలోని ఒక దళపతి

కావలి వార్తలు

'శేక్స్పియర్ యాక్టర్' శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు మిత్రమండలివారు కళాశాల ఆరుబయలు రంగస్థలంలో తమ సంస్థ ప్రథమవార్షికోత్సవ సందర్భంలో ఘనమైన సన్మానం జరిపారు. శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ కంచేటి రాధాకృష్ణయ్య స్వాగతం చెప్పారు. నెల్లూరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. గుప్త, కావలి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. భుజంగరాయశర్మ, శ్రీ ఎస్. ఆర్. కుమారస్వామి, శ్రీ పి. మల్లికార్జునరావు, ఎస్. వి. రాఘవయ్య గారలు గుమ్మడి నటనాకౌశల్యానికి జోహారు లర్పించారు. బాలికలు శ్రీ గుమ్మడి నుదుట తిలకందిద్ది, కర్పూర హారతులిచ్చి, పుష్ప వర్షం కురిపించారు. వారి కళారాధనను నీరాజనాలర్పిస్తూ మిత్రమండలి సన్మాన పత్రాన్ని శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు సమర్పించింది; కాశ్మీరుశాల్వతో సత్కరించింది. శ్రీ గుమ్మడి తన సత్కారానికి పులకరించి సమాధానమిచ్చారు.

పశువైద్యశాస్త్రి శ్రీ వైద్యుల చంద్రశేఖరం గారి విరహపాత్రాభినయంతోను; బేబీ భారతి భరతనాట్యంతోను; చిరంజీవి ఏ. హెచ్. సుందరరామరెడ్డి మిమిక్రీతోను; మిత్రమండలివారి 'మహామల్లియము' చారిత్రక నాటిక ప్రదర్శనంతోను కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

నాటి ఉదయం మిత్రమండలివారి వాసవి గ్రంథాలయానికి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రీ సి. వి. గుప్తగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి. వెంకటేశ్వర్లు సభ్యులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు దీపాల పిచ్చయ్యశాస్త్రి, వేమల సత్యనారాయణశాస్త్రి, దక్షా సత్యనారాయణ, వి. కోటేశ్వరరావు, జంగా శేషయ్య గారలు ఉపన్యసించారు. ఈ గ్రంథాలయం అభివృద్ధియై నిలబడగలదనే నమ్మకం తనకు

—తరువాత 10వ పేజీలో



నాయుడుపేట మంచినీటి సరఫరా స్కీముకు మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి శంకుస్థాపన గావించిన సందర్భంలో :— ఎడమనుండి కుడికి : శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి, పంచాయతీఅధ్యక్షుడు శ్రీ పి. శంకరయ్య, శాసనసభ్యుడు శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడు, నాయుడుపేట బి. డి. ఓ. దయాళాజా.

నాయుడుపేట పంచాయతీ

మంత్రి శ్రీ పి. సి. చే పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం: మంచినీటి పథకానికి శంకుస్థాపన

రూ 22,000 లతో రమ్యంగా నిర్మింపబడిన నాయుడుపేట పంచాయతీ నూతన భవనానికి ప్రవేశోత్సవము; రూ 60,000ల వ్యయంతో తలపెట్టబడిన మంచినీటి సరఫరాస్కీముకు శంకుస్థాపనోత్సవము, గత 30 తేదీ, మద్రాసు గవర్నమెంటు పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిచే జరుపబడినవి.

ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు శ్రీ సుబ్బారెడ్డిగారు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగార్లతో కలిసివచ్చారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. శంకరయ్య, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుపాధ్యక్షులు శ్రీ రావు వెంకటసుబ్బయ్య, శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యగారలు మంత్రి శ్రీ పి. సి. కి బ్రహ్మాండమైనపచ్చని పూలమాలలతో స్వాగతమిచ్చారు. మనోజ్ఞంగా అలంకరింపబడిన జీపుపై మంత్రిని ఊరేగింపుగానిలిపి, గొప్ప ఊరేగింపుతో పంచాయతీ కార్యాలయం తీసుకపోయారు. దారి పొడవునా పౌరులు ప్రేమాభిమానంతో పూలమాలలతో ముంచెత్తారు.

నూతన పంచాయతీభవన ప్రాంగణంలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి పతాకావిష్కరణం గావించారు. శ్రీ పి. సి. పంచాయతీ భవనానికి ప్రవే

—తరువాత 11వ పేజీలో

కలెక్టరుగిరిని గ్రామస్తుని గుమ్మంవద్దకు తీసుకపోయిన శ్రీ రాజగోపాల్

దర్శి సమితిలో పాదయాత్ర : ప్రజలలో నవ్యోత్సాహం

ధనవంతులకు, విద్యావంతులకు, పలుకుబడిగలిగిన పెద్దలకుతప్ప అందుబాటులోలేని కలెక్టరుపదవిని గ్రామీణుల గుమ్మంవద్దకు తీసుకపోయి నిలిపి ప్రజాస్వామ్య మూలసూత్రాన్ని సార్థకంచేసి చరితార్థులైనారు నెల్లూరుజిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్.

ఇప్పటికి ఏ జిల్లాఅధికారి తీసుకొనని బొరవను, సాంప్రదాయాన్ని శ్రీ రాజగోపాల్ సృష్టించారు. గత 17 తేదీనుండి ఎనిమిదిరోజులపాటు దర్శి పంచాయతీ సమితిలోని 24 గ్రామాలు సంచరించారు. ప్రతిగ్రామంలో పంటలపరిస్థితులను విచారించారు; పేదవారిగృహాలలోనికి వెళ్లి పలుకరించారు; వారి మంచిచెడ్డలను పరామర్శించారు; వారి అవసరాలను తెలిసికొన్నారు; వ్యవసాయాభివృద్ధిని వివరించారు; చైనా దురాక్రమణను గూర్చిచెప్పి ప్రజల కర్తవ్యాన్ని ప్రబోధించారు. శ్రీ రాజగోపాల్ గారి పాదయాత్ర వెనుకబడిన ఆ పల్లెసీమలలో నవచైతన్యాన్ని కల్గించింది; పల్లెవాసుల్ని ఆకర్షించివేసింది; ప్రభుత్వం తమకున్నహితమైనదనేభావం కల్గించింది. రాజగోపాల్ పాదయాత్ర ఒక నవ్యానుభూతి; స్వతంత్రభారత అధికారచరిత్రలో ఒక నవశకమని చెప్పవచ్చును.

శ్రీ రాజగోపాల్ ఎంత మహోదాత్త హృదయుడో, ఎంత విజ్ఞానఖనో అంత వినమ్రుడు. అందువల్లనే తాను కాలినడకన జేసిన పర్యటనను పాదయాత్రఅనే గంభీరమైన పదజాలంతో పిలువవద్దన్నారు. అది వినోబాజీవారి మహనీయులకే తగినదన్నారు. ప్రజల సమస్యలేవో, వారి నిజమైన కష్టసుఖాలేవో స్వయంగాచూచి తెలిసికొనేఅవకాశం తనకు ఈ పదయాత్రవల్ల లభించిందని; ఎలక్ట్రిక్ లైటులకంటే అధ్వాన్నమైన ఇండ్లలో ఈప్రాంత ప్రజలు నిర్భాగ్యజీవితాలను అనుభవిస్తున్నారని; త్రాగునీటివసతి, మైనర్ ఇరిగేషన్‌ప్రాజెక్టులు, రోడ్డురవాణాసౌకర్యాలు, విద్యుచ్ఛక్తి ఈప్రాంత తక్షణావసరాలని శ్రీ రాజగోపాల్ వెలిబుచ్చారు.

వారి పర్యటనవిశేషాలను రోజువారీగా కొంత వివరంగా యిస్తున్నాము. ఈ పర్యటనను జేకొండిన శ్రీ రాజగోపాల్‌ను, దీనికి విజయవంతంగా సారథ్యం వహించిన దర్శిసమితి అధ్యక్షుడు శ్రీ మహానందను అభినందిస్తున్నాము.

17వ తేదీ కార్యక్రమం

"నా విష్ణుం పృథ్వీపతిః" అని ఈప్రజాస్వామ్యకాలంలో ప్రజలే ప్రభువులంటూ నెల్లూరుజిల్లాకలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్‌గారు తమ పదయాత్ర సందర్భంలో అన్నారు. దర్శిసమితి ప్రాంతంలోని గ్రామాలలో పదయాత్రచేస్తూ శ్రీ రాజగోపాల్ గత 17వ తేదీ ఉ.8గం. వెంకటాచలంపల్లి గ్రామంచేరారు. వీరితో జిల్లా వ్యవసాయ శాఖాధికారి, ప్రజాసంబంధ శాఖాధికారి, జిల్లా, డివిజను అఫీసర్లు ఉన్నారు. వీరికి దర్శిసమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద, కందుకూరు రెవెన్యూ డివిజను ఆఫీసరు, జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ మల్లికార్జునం తదితర ప్రముఖులు మేళతాళములతో స్వాగతం చెప్పారు. శ్రీ రాజగోపాల్ రామాలయమునకు వెళ్ళి పూజలుగావించి, యాత్ర ప్రారంభించారు. దారిమధ్యలో ఆయన అనేకరకాల వ్యక్తులను కలుసుకొని, వారి కష్టనిష్ఠురాలనులోటుపాట్లనుసానుభూతితో వినిధైర్యం చెప్పారు. చందలూరు రోడ్డు జంక్షన్‌వద్ద పంచలాది చందలూరు గ్రామవాసులు శ్రీ కలెక్టర్ గారికి ఎదురొచ్చి స్వాగతం ఇచ్చారు. రోడ్డుకు దాపునే కొనేటి పూటు బావితో పరిసైరు సాగుచేసిన శ్రీ స్వయంపాకుల వెంకటనారాయణగారి



శ్రీ యం. వి. రాజగోపాల్

మాగాణి పంటలకైన ఖర్చుం వివరాలు తెలుసుకున్నారు. చందలూరుకొండ ఫారెస్టు పుల్లరి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీ మహానంద ద్వారా విన్నారాయన.

చందలూరు చేరేసరికి ఉ.10 అయింది. అక్కడఉన్న ఆయుర్వేద ఆసుపత్రికి వెళ్ళి రోగులను పరామర్శించినారు. చేనేత సహకారసంఘమునుచూచి సభ్యులతోను కార్యనిర్వాహక వర్గీయులతోను సంఘంయొక్క ఆర్థికస్థితిగతులను విచారించారు. తదుపరి శ్రీకోదండరామస్వామి గుడికివెళ్ళి అర్చనలుజేసి, క్రిస్టియన్‌పాలెం వెళ్ళారు. ఏడు సంవత్సరాల నూతెనాగమ్మ అను బాలిక అక్కడ తనకి పూలమాలవేయగా దగ్గరకు తీసుకొని అదంత ఆపావకి వేసారు. అక్కడివారి స్థితిగతులను, గ్రామపారిశుద్ధ్యము, వసిహాటులు తదితరములగురించి చర్చించారు.

అక్కడనుండి జనిరెడ్డిపల్లె వెళ్ళారు. ఆ గ్రామంలో కొట్టికోజులక్రితం ఇండ్లు కాలిపోయి కష్టపడుతున్నవారిని పరామర్శించి వెంటనే తలా రూ. 30 లు శాంక్షను చేశారు. కాలినుదురుపుతో బాధపడుతున్న సానికొమ్మ చినసుబ్బయ్యకు ధైర్యం చెప్పి వైద్యసహాయం ఇస్తామని అన్నారు. అక్కడవున్న స్కూలుకుగూడా వెళ్ళారు.

తర్వాత తిరిగి చందలూరు చేరారు. త్రోవలో అంధురాలు, అనాథయైన వృద్ధురాలైన యర్రగుంట్ల పెదగురవమ్మను విచారించి జాలివేసి రూ. 2 దానం ఇవ్వటమేగాక, ఆమెకు వృద్ధాప్య పింఛను సౌకర్యం కల్గించగలనని వాగ్దానం చేసారు. దారిలోనే హయ్యర్ ఎలిమెంటరీ స్కూలునుగూడా సందర్శించారు.

విశ్రాంతి అనంతరం 4 గం. బయలుదేరి వివిధ సంస్థలను దర్శించారు. తాలూకా కాంగ్రెసు, కమ్యూనిస్టు సమితివారు సమితి పరిపాలనను విమర్శించుతూ అర్జీనివ్వగా కలెక్టరుగారు "పరిపాలనలో పలానిచోట, పలానివ్యక్తి తప్పు చేసిన పక్షాలు వివరించితే విచారించెదననియు, అలాకాక రాజకీయపార్టీల విచక్షణతో విమర్శలుచెస్తే తాను జోక్యంకల్గించుకోలేనని అన్నారు.

మహిళామండలికిపోతూ మధ్యలో, శ్రీమతి యర్రగుంట్ల అచ్చమ్మ, గాలెమ్మలు ఇచ్చిన మునలితనపు పెన్షను అర్జీలు తీసుకొన్నారు. మహిళామండలి సభ్యులు హారతితో కలెక్టరుకు స్వాగతమిచ్చి తాము చేస్తున్న కుట్లుపని, సందులు, అల్లికపనులు చూపి సంగీతము పాడిరి. కుసుమకుమారి అను చిన్న బాలిక మహిళామండలి తరఫున సంగీత పాఠశాల కావాలని కలెక్టరును కోరింది.

సాయంత్రం పార్కులో బహిరంగ సభ జరిగింది. శ్రీ మహానంద కలెక్టరుగారి పదయాత్రా ప్రాముఖ్యత [illegible] వివరిస్తూ చరిత్రలో ఈ పద్ధతి అ[illegible] మైనదని కొనియాడారు. కలెక్టర[illegible] ఉద్యోగులుగూడా ప్రజలేనని, [illegible] మనేది ప్రజల్నుండి ఉద్యోగుల్ని వి[illegible] రాదని చెబుతూ, ప్రజలు అధికారులు పరస్పర సహకారంతోచేస్తే ఏపనైనా దిగ్విజయం మవుతుందని అన్నారు. చైనా దురా

—తరువాత 10వ పేజీలో

ధర తగ్గింపు

ఎముకల పిండి బస్తాకు రూ. 5 లు తగ్గించబడింది.

రైతుల సౌకర్యార్థం ఎముకలపిండి బస్తాను రూ. 36 ల నుండి రూ. 31 లకు తగ్గించాము. ఈ అవకాశాన్ని రైతులు పూర్తిగా వుపయోగించుకోగలరని ఆశిస్తాము.

—— మావద్ద ——

అమెరికన్ అమ్మోనియం ఫాస్ఫేటు, ప్యారీ కంపెనీవారి సూపర్ ఫాస్ఫేటు, బోనుసూపరు, నాగలిమార్కు ప్యాడీమిక్చర్లు మావద్ద దొరకును.

☞ వీటిని కొడవలూరులో మా మిల్లువద్దగాని — నెల్లూరులో మా ఆఫీసువద్దగాని పొందవచ్చును.

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

ఫ్యాక్టరీ : కొడవలూరు :: ఆఫీసు : నెల్లూరు.

24 : ఫోను : 67.

నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

కాంగ్రెస్‌వాది శివారెడ్డిపై కమ్యూనిస్టుల దౌర్జన్యం

చేతివ్రేళ్లు నరికివేయగలమని బెదరింపు

ఇది ఒకవ్యక్తికి చెందినదిగాదు : కమ్యూనిస్టేతరు లందరి భద్రతకు సంబంధించిన తీవ్ర సమస్య

కపి, నిరాడంబర నిజాయితీపరుడైన కాంగ్రెస్ సేవకుడు, శ్రీ శివారెడ్డిపై (శివారెడ్డి శేషురెడ్డి) 5 తేది రాత్రి 7-30 గంటలప్పుడు అతని స్వగ్రామమైన బేగుంటపాడులో స్థానిక కమ్యూనిస్టులు దౌర్జన్యం జరిపారు.

శివారెడ్డి ఆనాటి సాయంకాలం నెల్లూరు నుండి బస్సులో బేగుంటపాడుకు పోయి బస్సు దిగిదిగడంతోనే గునుపాటి రామచంద్రారెడ్డి, అతని సోదరుడు గోపాలరెడ్డి, చీకిరెడ్డి ఆదిశేషారెడ్డి, స్వర్ణశామ్యూల్ అను నలుగురు అక్కడ కనిపెట్టుకొనివుండి, శివారెడ్డిని ఒకరు చేతులు, ఒకరు గొంతు పట్టుకొని, కర్రతో చెప్పులతో కొట్టారని, శివారెడ్డి క్రింద పడిపోయాకగ, అతని అరుపులు విని చుట్టుప్రక్కలవారు పరుగెత్తి రక్షించారని తెలుస్తున్నది.

ఆ నలుగురిలో ఒకరిచేతిలో కత్తి వుండినదని; తమ పార్టీ విషయం పత్రికలకు వ్రాస్తున్నాడని, పార్టీ విషయం బయటకు తెలియజేస్తున్నాడని, సి. ఐ. డి. లకు సమాచారం యిస్తున్నాడని; చేతివ్రేళ్లు నరికివేస్తామని వారు శివారెడ్డిని బెదరించారట కూడా.

శివారెడ్డి, మరి వది వదిహేనుమంది [illegible] లు అప్పటికప్పుడు నెల్లూ[illegible] ఈ దురాగతాన్ని నూర్పు జిల్లా [illegible] అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డికి, [illegible]ల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి, కానసనమ్మకుడు శ్రీరెడ్డి దశరథరామరెడ్డికి, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ప్రభృతులందరికీ నివేదించారు. మరుసటిదయం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో [illegible]యిచ్చి, నెల్లూరులో ఎస్. పి. ని కూడా కలిసినట్లు తెలుస్తున్నారు. కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీనివాసులు 6 తేది బేగుంటపాడుకు పోయి శివారెడ్డిపై దౌర్జన్యం జరిపిన నలుగురు కమ్యూనిస్టులను అరెస్టుచేసి, కోవూరుకు తీసుకొనివచ్చి, తర్వాత జామీనుమీద విడుదలచేసినట్లు తెలుస్తున్నది.

శివారెడ్డిమీద జరిగిన ఈ అత్యాచారం వ్యక్తిగతమైనదిగాదు; రాజకీయమైనది. అది అప్పటికప్పుడు అనుకోని జరిగిన దౌర్జన్యం కూడాగాదు; ముందు పెద్దప్రణాళికతో జరిగింది. ఆరోజంతా వారు శివారెడ్డి కొరకు వేచివుండినారని, ఆ విషయం శివారెడ్డిగాని, అతనికి సంబంధించినవారుగాని తెలుసుకో లేకపోయారని తెలుస్తున్నది. శివారెడ్డి సాధారణంగా ఒంటరిగా, ఏవేళప్పుడైనా బేగుంటపాడుకు నడచిపోవడం అలవాటు. ఆరోజు అతను నడచిపోయివుంటే ఎంత విపత్తు సంభవించివుండేదో వూహించవచ్చు. బస్సు అక్కడ వుండగానే, బస్సులోని ప్రయాణీకులు చూస్తుండగానే, ఇంత దౌర్జన్యం జరిగించిందంటే అది ఎంత సాహసమైనకార్యమో, ఎంతకుట్రతో కూడినదో వూహించుకోవచ్చు. ఈ సంఘటనే ఆ గ్రామంలోని కమ్యూనిస్టేతరులను భయ కంపితులను చేసింది. ఆ రైతులు బ్రంతో ఆందోళనను వ్యక్తంజేశారు.

బేగుంటపాడు కోవూరు తాలూకాలో ఒక స్థావిస్థుగాడు. కమ్యూనిస్టు వ్యతిరేకులు నిర్భయంగా, స్వేచ్ఛగా జీవించుటకు అవకాశం లేనివూరు. అలాంటి గ్రామంలో కాంగ్రెస్‌వాదియైన శివారెడ్డి వారికి పెద్ద కంటకంగా తయారయ్యాడు. కమ్యూనిస్టులను విమర్శించడం, కమ్యూనిస్టు కార్యకలాపాలను బహిర్గతపరచడం, రహస్య సమావేశాల గుట్టును వెల్లడించడం, తమకు వ్యతిరేకులైన రైతులకు అండగా నిలువడం కమ్యూనిస్టులకు సహించరాని సమస్యలై పోయాయి. శివారెడ్డి తదితర రైతులు రక్షణనిధికి విరాళాలు వసూలుచేస్తుంటే, కమ్యూనిస్టులు దానిని వ్యతిరేకించారు; దేశరక్షణకు సహాయపడవద్దని నినాదాలువ్రాస్తే కమ్యూనిస్టులు వాటిని తుడిచివేశారు. ఈ మధ్య గ్రామంలో ఈ విధంగా జరుగుతున్నది. తమకు వ్యతిరేకియైన శివారెడ్డిని దౌర్జన్యంతో భీతావహునిచేస్తే, ఆగ్రామంలో తమకు అడ్డుండదని కమ్యూనిస్టులవుద్దేశ్యం. దాని పర్యవసానమే ఈ దౌర్జన్యం.

ఇది కేవలం దౌర్జన్యంగా, కొట్లాటగా పరిగణించదగిన విషయంగాదు. అంతకంటే తీవ్రంగా, రాజకీయంగా ఆలోచించదగిన అంశమని మా అభిప్రాయం. తమ వ్యతిరేకులను భీతావహులను గావించి, తమ దేశ వ్యతిరేక జాతి విద్రోహ మార్గాన్ని నిష్కంటకం చేసుకొనుటకు కమ్యూనిస్టులు ప్రారంభించిన దౌర్జన్యకాండే ఈ బేగుంటపాడుసంఘటన. ఇది శివారెడ్డి మీద జరిగిన దౌర్జన్యంగాదు; ప్రతి కాంగ్రెస్ వాదిమీద, ప్రతి దేశభక్తునిమీద, ప్రతి కమ్యూనిస్టేతరునిమీద జరిగిన దౌర్జన్యం. ఇది శివారెడ్డి అవమానపడవలసిన విషయంగాదు; అందరికి తలవంపులైన విషయం. దీనిని వ్యక్తి విషయంగా, లేక ఒక చిన్న దౌర్జన్యంగా పరిగణిస్తే, బేగుంటపాడులో కమ్యూనిస్టేతరుల బ్రతుకులు దుర్భరం గావడమే గాదు; అన్ని గ్రామాలలోగూడా కమ్యూనిస్టులు కాని వారికి రక్షణలేకుండా పోతుంది. బేగుంటపాడు సంఘటనను ఈ దృష్టితో పరిశీలించి దౌర్జన్యవాదులపై కఠినమైనచర్య జరగడం అవసరం. జిల్లా కాంగ్రెసు సంఘము, కాంగ్రెస్ నాయకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించ వలసిందిగా కోరుతున్నాము.

ఎస్. పి. శ్రీ కృష్ణమూర్తి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీనివాసులు ప్రభృతులు ఈ విషయంలో చురుకుగా, శ్రద్ధగా వ్యవహరిస్తుండడం ప్రశంసనీయం.

శ్రీ రాఘవయ్య ప్రకటన

శివారెడ్డిపై జరిగిన దౌర్జన్యానికి సంబంధించి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ క్రింది ప్రకటన పంపారు—

"కాంగ్రెసు కష్టి ఎర్రగొర్రెలలో ఇటీవలి ఎన్నికలలో దూరిసంబద్ధమైన దేశభక్తుడు, నిరపరాధి, కవియైన శివారెడ్డి ఎర్రదెబ్బకు గురియైనాడు. ఎర్రజెండా ప్రభావం చైనా యుద్ధంవల్ల తగ్గేందుకు బదులు ఈవిధంగా నెల్లూరుకు సమీపంలోనే విజృంభించడం అందరికి సిగ్గుచేటు. దేశద్రోహులైన కిరాతకులచే దెబ్బదెబ్బలకు బలియైన దేశభక్తులలో అతను ఒకడువాడు. ఇంక ఎందరికి ఈకీర్తి దక్కవలసియున్నదో!"

ఎంతదురదృష్టవంతుడండీ, ఇందుగంటి!

దేశ స్వాతంత్ర్యంకోసం దారిద్ర్యాన్ని వరించిన దేశభక్తుడు శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంగారి కుమారుడు కృష్ణమూర్తి కర్నూలులో ఎం.బి., బి.ఎస్. చదువుతూ, స్నేహితుని రక్షించబోయి కానాకెసి కెనాల్ ప్రవాహంలో చిక్కుకొని మరణం పాలయ్యాడు.

కృష్ణమూర్తిని చూచుకొని ఎన్నోకలలు కంటుండినాడు శ్రీ సుబ్రహ్మణ్యం. అలాంటి ఆశాకుసుమాన్ని గూడా మాయంచేశాడు దేముడు. ఎంత దురదృష్టవంతుడండి, ఇందుగంటి.

పుత్రవియోగ శోకంలోవున్న శ్రీ సుబ్రహ్మణ్యం కుటుంబానికి మా సానుభూతి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఈరోజు, రేపు నెల్లూరులోవుండి, 10 తేది వుదయం కారులో హైదరాబాదు పోతారట.

వ్యవసాయమంత్రి

వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామరెడ్డికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఈరోజు ఉదయం అల్పాహార విందుచేసి, స్వాగత ప్రసంగంలో నెల్లూరు జిల్లాకు యిచ్చిన 810 బావులు ఇతరజిల్లాలతో పోల్చితే తక్కువని, కాబట్టి ఎక్కువ యివ్వవలసిందిగా కోరారు. వన్నె వేమయ్య, పాదిరేటి వెంకటస్వామిరెడ్డి, కోవిరామయ్య చౌదరిగారలుపొదెట్టియివ్వండమనుసువేదించారు. మంత్రిగారు బావులు ఏప్రిల్‌లో నైనా ఎక్కువగా యివ్వగలమని, ఫారెస్టు యిబ్బందులు ఏప్రిల్‌లో నెల్లూరులో దర్శించి, పరిష్కరించ కుంటామని చెప్పారు.

ఈపెన్ను నిధికి జిల్లాపరిషత్తు శ్రీ బలరామరెడ్డిద్వారా 50 వేలు సమర్పించింది.

శ్రీ బలరామరెడ్డిగారు 8 తేది మధ్యాహ్నంనుండి కాళహస్తికిపోయారు.

మంత్రి చెన్నారెడ్డి

2 తేది తిరుపతినుండి గూడూరుకు వచ్చిన ప్రణాళికామంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు, జిల్లాపరిషత్తు డిప్యూటీ సెక్రటరీ స్థానంలో అకౌంట్సు ఆఫీసరును నియమిస్తున్నామని చెప్పారు. ఎస్. ఇ. టి.,బి. ఎల్. డబ్ల్యు ఉద్యోగాల రద్దును విరమించామనిగూడా వెల్లడించారు. సమితి మేనేజరు ఉద్యోగాలు రద్దుపరుస్తారట.

శ్రీమతి కనకమ్మగారు

అనారోగ్యంతోవున్న దేశభక్తురాలు శ్రీమతి పొణకా కనకమ్మగారిని మంత్రి శ్రీ ఏ. సి. గారు 8 తేది, గవర్నరు శ్రీ గిరిగారు 6 తేది చూచి, కుశలప్రశ్నలతో పరామర్శించారు.

ఎల్లంటి రైటింగు - చావు

7 తేది వుదయం రైతు నారసింహారెడ్డి, మారం వెంకురెడ్డి వర్గాలమధ్య రైటింగుజరిగి, అందులో తీవ్రంగా గాయపడిన బిజ్జా వెంకురెడ్డిని (35) నెల్లూరుకు తీసుకవస్తుండగా దారిలో చనిపోయాడని, ఇతను నారసింహారెడ్డి వర్గీయుడని, గాయపడిన మారం వెంకురెడ్డి వర్గంవారు 4 గురుపెద్దాసుపత్రిలో చికిత్స పొందుచున్నారని తెలుస్తున్నది.



శ్రీ పేనూరు లక్ష్మణగుప్త నెల్లూరు చేర్మెన్‌గా ఎన్నికైన సందర్భంలో వారితో కొందరు కౌన్సిలర్లు. ఎడమనుండి కుడికి వరుసగా: డాక్టరు సలాం, వేలూరు సుబ్బరాయుడు, గుండాల వెంకటసుబ్బారెడ్డి, పుట్టా బలరామరెడ్డి, హైదర్, లక్ష్మణగుప్త, సుంకు వంగన్న, పి. బి. సుబ్బారెడ్డి, ఆర్. జీవదానం, రాజాబాషా, వి. గురునాథం.

పెండ్లిండ్లు

*** చిత్రగుప్తుడు ***

మల్లిక్‌గిరి-లక్ష్మి

కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరిగారి కుమారుడు చిరంజీవి మల్లిక్‌గిరి బి. ఏ. కు, స్వర్గీయ వి స్వామి రాజగోపాలరావుగారి కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మికి 7 తేది వుదయం నెల్లూరులో వధువుయింట వివాహం వైభవోపేతంగా జరిగింది.

రాజ్యపాలకుల కార్యాలకు ఆహూతులు సామాన్యులుగా వుంటారా? ఆడంబరాలు తక్కువగా వుంటాయా? ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పి. బలరామరెడ్డి; మద్రాసులోని అమెరికా దౌత్య ప్రతినిధి శ్రీ సైమన్సు; ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. నాయుడు ... యింకా యింకా ఆ అంతస్తు పెద్దలు వందల సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు.

శ్రీ గిరిగారు ఇదివరలో తనకుమార్తెను నెల్లూరులో యిచ్చారు. ఇప్పుడు కోడలిని నెల్లూరునుండి తీసుకున్నారు. ఈ విధంగా నెల్లూరుతో వారి బంధుత్వం పెరిగింది.

అనంతలక్ష్మి – నారాయణశాస్త్రి

హస్తవాసి, అమృతహృదయము, సేవాభావము, నిష్కాపట్యము, దైవభక్తిగల వుత్తముడు డాక్టరు శ్రీ కొండూరు రామకృష్ణమూర్తిగారు తన కుమార్తె సౌభాగ్యవతి అనంతలక్ష్మిని; డాక్టరు అల్లాడి మహాదేవయ్యగారి సోదరుడు స్వర్గీయుడు శ్రీ రామబ్రహ్మంగారి కుమారుడు, మద్రాసు బెస్ట్ అండ్ కంపెనీ వర్క్సుమేనేజరు శ్రీ నారాయణశాస్త్రి బి.ఇ., ఎం. టెక్ కు యిచ్చి, 6 తేది వుదయం, పాండురంగ అన్నదాన సమాజంలో కళ్యాణమహోత్సవం జరిపారు.

వైద్యంతో, బంధుత్వంతోనేగాక, సహృదయంతో సంపాదించుకున్న వందలాది అభిమానులుగూడా ఈ వివాహానికి హాజరై తమ శుభాకాంక్షలందచేసి, వారి ప్రేమపూర్వకమైన మర్యాదలను పొందారు.

గవర్నరు శ్రీ గిరిగారుగూడా ఈ వివాహానికి హాజరై వధూవరులనాశీర్వదించడం విశేషం.

అనసూయ–లక్ష్మీనారాయణరావు

రిజైర్డ్ కో-ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ దువ్వూరు నారాయణయ్యగారి కుమారుడు, కోవూరు వేర్‌హౌస్ మేనేజరు చిరంజీవి లక్ష్మీనారాయణరావు బి. కాం., బి. యల్.కు, కావలి శ్రీ గ్రిద్దలూరు వెంకటరత్నంగారి కుమార్తె సౌభాగ్యవతి అనసూయ బి. ఏ. కు, 3 తేది కావలిలో శ్రీ కావిలి రంగనాయకులుగారి గృహంలో వివాహం జరిగింది.

సుగుణమణి – రవీంద్ర

కాంగ్రెస్ కౌన్సిలరు, ఖద్దరువ్యాపారి, వుత్సాహి శ్రీ పొంతం శెట్టి చిన్నయ్యశెట్టిగారి కుమార్తె సౌభాగ్యవతి సుగుణమణికి, చిత్తూరుజిల్లా వాయల్పాడువాసి శ్రీ యం. ఎస్. రామలింగంశెట్టికుమారుడు శ్రీ ఎం. ఆర్. రవీంద్ర కిచ్చి 3 తేది పాండురంగ అన్నదానసమాజంలో పెండ్లి జరిపారు. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మున్నగు పెద్దలంతా హాజరైనారు.

కలరా: 9 చావులు

నెల్లూరు టవునులో 31 నుండి 7 తేది వరకు సిగ్గురకు తగిలి ఒకరు:

జిల్లాలో 2 తేదితో అంతమైన వారంలో 30 మందికిసోకి 8 మంది మరణించారు.

కోర్టు తీర్పులు

5-10-62 తేది జరిగిన కురిచేడువాసి కొండపేట లక్ష్మీకాంతరావుహత్యకు సంబంధించి, వస్తు నాజరయ్య వగైరా 5మందిపై మోపబడిన నేరాన్ని అడిషనల్ జిల్లాజడ్జి విచారించి, నేరం రుజువుకానందున అభియోగులను, ముద్దాయిలను నిర్దోషులుగా విడుదలచేస్తూ 1 తేది తీర్పు చెప్పారు. ముద్దాయిలకు శ్రీ శ్రీనివాసులు, శ్రీ యం. గౌస్‌గారలు; ప్రాసిక్యూషనుకు అ.ప. ప్రా. శ్రీ కొండా రామచంద్రారెడ్డి గారు వాదించారు.

కొత్తపాళెం బస్ (ఎ. పి. ఎఱ 2140) చెకింగ్ మస్తాన రమణయ్య చౌదరిగుంట్ల, రూ 253 లు అపహరించారని మరియున్ను, శౌరి వగైరా బదుమందిమీద మోపబడిన నేరాన్ని త్రోసివేస్తూ అడిషనల్ జిల్లాజడ్జి 2 తేది తీర్పుచెప్పారు. డిఫెన్సుకు శ్రీ ఎం. సుందరరామి; ప్రాసిక్యూషనుకు శ్రీ రామచంద్రారెడ్డి వాదించారు.

జి. సి. కొండయ్య

అఖిలభారత యువజనకాంగ్రెసు రక్షణ సలహాసంఘంలో సభ్యుడుగా మన కావలి వాస్తవ్యుడు శ్రీ జి. సి. కొండయ్యగారిని నియమించారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య. ఇలాంటి సేవాకార్యా లెన్నింటిలోనైనా వోరవతో పనిచేసే ఆసక్తి, శక్తి అర్హత వున్నవ్యక్తి శ్రీ కొండయ్య. శ్రీ కొండయ్యను ప్రోత్సహించిన శ్రీ సంజీవయ్యకు మా అభినందనలు.

నెల్లూరు బజారు

పాత మొలగొలకులు	రూ.	360-00
క్రొత్తవి	,,	300-00
జి. బి.		310-00
కేసర్లు		270-00

గవర్నరు శ్రీ గిరి

నెల్లూర్లోనిర్విరామకార్యక్రమం

తన కుమారుని వివాహసందర్భంలో నెల్లూరుకు విచ్చేసిన కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి జనుకోలాంటాటు పూపిరి సలుపని కార్యక్రమాల్లో పాల్గొని, ఆకరోజు రాష్ట్రంలోనే అత్యుత్సాహమైన హాస్టలును సందర్శించుటకు వాకాడుకు బయలుదేరి పోయారు.

శ్రీ గిరిగారు సకుటుంబ సపరివారంగా 4 తేది సాయంకాలం నెల్లూరు విచ్చేశారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు గిరిగారి కుటుంబానికి ఈ జనుకోలాలు 'హోస్టు'గా వుండినారు. అంటే అందమైన సుపీకాల వైన శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారిసౌధం పెండ్లి కొడుకువారికి విడిది అయినదన్నమాట.

వైష్ణవ భోజనం

4 తేది రాత్రి శ్రీ వెంకటేశ్వర వైనాన్స్ కార్పొరేషన్‌వారి విందుతో గిరిగారి కార్య క్రమం ప్రారంభమైంది. విందుకు విచ్చే సిన అధికార, అనధికార ఆహూతులైన పెద్దలకు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి - మోపూరు రామరెడ్డి - బండిపాటి రామ చంద్రారెడ్డిత్రయం స్వాగతమిచ్చింది. చిత్రాన్నము, చక్కెరపొంగలితోసహా దాదాపు ఇరవై ముప్పై పదార్థాలతో (ఒక్కటీ వదలకగిందిలేదు) గూడిన 'వైష్ణవ భోజనం' ఒకే పద్ధతిలో గొప్పగా జరిగింది. విందుఅనంతరం శ్రీ గిరిగారిని పూలమాలలతో సత్కరించారు.

గవర్నరుపదవే పటాటోపంతో కూడిన దైతే, అంతకంటే ఆడంబరంగా వుండి నది ఈ విందు.

సిద్ధిపురం కాలనీ

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి సేవా జీవితానికి సార్థకచిహ్నమైన సిద్ధిపురం గాంధీ జనసంఘాన్ని శ్రీ గిరిగారు 5 తేది పుదయం సందర్శించారు. ఒకనాడు పూరి గుడిసెలతో, దీనంలేని ముఖాలతో వుండిన ఈ కాలనీ; ఈనాడు రాతి ఇండ్లతో, నవ్వు ముఖాలతో కళకళ లాడుతున్నది. శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి అధ్యక్షతనసభ జరిగింది. సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ సిద్ధికి కాలనీ అభివృద్ధిని నివే దించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ఆ నివేదికను మరికొంత వివరించారు.

ఈ సందర్భంలో గిరిగారు మాట్లా డుతూ కాలనీలోని గృహాలలో, కాలనీ వాసుల ముఖాలలో సంతృప్తి కనబడు తున్నదన్నారు. జిల్లాలోని ప్రతికాలనీ ఈ విధంగానే అభివృద్ధి చెందాలన్నారు. తల్లి కడుపులో బిడ్డ పడినదిమొదలు, పెరిగి పెద్దయి, శ్మశానికి పోయేవరకు అతని బాధ్యతలు ప్రభుత్వమే వహించాలని, ప్రభు త్వలక్ష్యం అదేనని వారన్నారు.

శ్రీ గిరిగారు శ్రీ అల్లూరు సీతారామ రాజుగారి రూపవహాన్ని కాలనీలో ఆవిష్క రించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మీ నరసారెడ్డి ప్రభృతులు గిరిగారి కార్యక్ర మంలో పాల్గొన్నారు.



కలిగిరి రిజర్వాయరు

బుచ్చికి తిరిగివస్తూ శ్రీ గిరిగారు కలిగిరి రిజర్వాయరును చూచారు. నిండు చెరు వుతో, సముద్రపు అలలతో, చల్లని పిల్ల తెమ్మెరలు వీస్తు ఆహ్లాదాన్ని కల్గిస్తున్నది ఆ రిజర్వాయరు. ఇచ్చట ఒక విశ్రాంతి భవనం నిర్మించి, ఒక యాత్రాస్థలంగా దీని అభివృద్ధి చేయవలసివున్నదని, ఈ విషయంలో తాను ఆంధ్ర ముఖ్యమంత్రికి వ్రాయగలనని శ్రీ గిరిగారు చెప్పారు.

బుచ్చి సన్మానం

బుచ్చి బస్టాండు సమీపంలోని బెజవాడ వారి తోట భవనంవద్ద, పంచాయతీ అధ్య క్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చారు. ఆ ఎండలో గూడాశీతల వాతావరణాన్ని విరజిమ్ముతున్న బెల్ల నీడన గవర్నరు శ్రీ గిరిగారికి 'రిఫ్రెష్‌మెంట్సు' ఇవ్వబడినవి. తీపిప ప్పులవడ, నేయి జిడజిడమనే పొంగలి వగైరాలు అల్పాహారాలు!

తర్వాత క్రొత్త కాశీపాళెంలో మంచి నీటి కుళాయిలకు శ్రీ గిరి ప్రారంభోత్స వం జరిపారు. రాత్రి పగలు, నిద్ర విరా మం మాని దీనిని నిర్మించింది పంచాయతీ. ఆ సమీపంలోనే శ్రీ తిక్కవరపు రామ రెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. అధ్య క్షుడు శ్రీ గోపాలకృష్ణారెడ్డి గిరిగారిసేవా త్యాగమయ జీవితాన్ని శ్లాఘిస్తూ సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ లేబూరు సుబ్బ రామరెడ్డిగారుకూడా గిరిగారికి ఒక మాల వేసి గౌరవించారు.

పంచాయతీ రాజ్యంవల్ల పాలనా జవ్వలు నగానికి నగం తగ్గడం; అవినీతి జరగకుండడం; ప్రజల కష్టసుఖాలు, సమ స్యలు ప్రత్యక్షంగా తెలియడం ఈ లాభా లున్నవని; ఎప్పుడు పంచాయతీలు సన్మా ర్గంలో స్థాపింపబడతాయో అప్పుడే నిజ మైన స్వరాజ్యం వచ్చినట్లని, లేకుంటే లేదని శ్రీ గిరిగారన్నారు.

మాళవీయ మండలి

నెల్లూరు శ్రీ మదనమోహన మాళవీయ సాహిత్యమండలి ఆధ్వర్యాన 5 తేది సాయంకాలం పురమందిరంలో, ట్రెయి నింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరి గిన మాళవీయ జయంతి సభలో శ్రీ గిరి గారు పాల్గొన్నారు. మండలి అధ్యక్షులు, వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి గవర్నరుకు స్వాగతంచెప్పి, సన్మానపత్రం సమర్పించారు. మండలి సహాయ కార్యదర్శి శ్రీ పి. వి. రామచంద్ర రావు మండలి కార్యకలాపాలను నివే దించారు. కార్యదర్శి శ్రీ సి. పద్మనాభ రావు దేశనాయకులనుండి వచ్చిన సందే శాలను చదివారు.

శ్రీ గిరిగారు మండలి ప్రచురించిన మాళవీయ ప్రత్యేకసంచికను ఆవిష్క రించి, మాళవ్యాతో తన సన్నిహిత సంబంధాన్ని వివరించారు. వారిసేవతో సంచికను ప్రచురించినందుకు మండలిని అభినందించారు. శ్రీ మాళవ్యా కాంగ్రెస్ ప్రముఖులలో ప్రముఖులని, గొప్ప హిందు వని, బెనారస్ విశ్వవిద్యాలయ సంస్థాపకు లని జోహార్లర్పించారు. క్రమశిక్షణతో, దేశభక్తితో మెలగి స్వాతంత్ర్య పరిరక్ష కులు కావాలని విద్యార్థుల నుద్బోధించారు.

కాలేజి డే

5 తేది వి. ఆర్. కాలేజి డే మహో త్సవంలో గిరిగారు పాల్గొన్నారు. సభకు ముందు అల్పాహారవిందు జరిగింది. విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ ఆనం సహోదా నందరెడ్డి నివేదిక చదివారు. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి గవర్నరుకు స్వాగతం చెప్పారు.

శ్రీ గిరిగారు పుపన్యసిస్తూ విద్యార్థులు తనమంచి ఏవిధంగా సందేశాన్ని వినగోరు తన్నారో, తాను వారినుండి అవిధంగా తెలుసుకోగోరుతున్నానన్నారు. క్రమశిక్ష ణతో, సత్ప్రవర్తనతో, మహోదాత్తమైన ఆశయాలతో దేశాన్ని రక్షించే కర్మవీరు లుగా తయారుకావలసిందని విద్యార్థులను ప్రబోధించారు. మన తటస్థవిధానాన్ని సమ ర్థిస్తూ, చైనా దురాక్రమణను ప్రస్తావించి, ఏదో మంత్రించినట్లు కుల మత భాషా వర్గ వైషమ్యాలను మరచిపోయి దేశమంతా ఒకటై పిచ్చికలలుగన్న చైనా వాడికి దక్కని సమాధానం చెప్పిందన్నారు. ఎన్. సి. సి. లో చేరి దేశరక్షణకు తోడ్ప డమని విద్యార్థులను కోరారు.

విద్యార్థులు-లెక్చరర్లమధ్య జరిగిన క్రికెట్ పోటీ మూలంగా చేకూరిన రూ 267-50 లను డ్రాఫ్టురూపంలో రక్షణ నిధికి శ్రీ పి. రాఘవరెడ్డి గిరిగారికి అంద జేసారు. ఆటలపోటీలలో గెలుపొందిన వారికి శ్రీ గిరి బహుమతి ప్రదానం గావించారు.

సంస్థల సందర్శనం

6 తేది పుదయం గిరిగారు శ్రీ చెంగన్న గారి అర్పనేటి, శ్రీ రాఘవయ్యగారి యూవాది హాస్టలు, శ్రీ పట్టయ్యగారి హరి జనబాలుర హాస్టలు, శ్రీ అప్పల అంజనే యులుగారి కుష్ఠ ప్రేమసంఘం సందర్శిం చారు. ఉడ్‌హౌస్ కాలనీలో ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీకి ప్రారంభోత్సవం జరిపారు.

న్యాయవాదసంఘం

6 తేది మధ్యాహ్నం శ్రీ గిరి నెల్లూరు న్యాయవాదసంఘ సమావేశంలో పుపన్య సించారు. శ్రీ కూములూరు శివరామయ్య పంతులుగారు శ్రీ గిరిగారికి స్వాగతం చెప్పారు. ప్రాథమికహక్కుల పరిరక్షణలో న్యాయవాదులు ప్రముఖపాత్ర వహించా లని శ్రీ గిరి కోరారు.

పౌర సన్మానము

6 తేది సాయంకాలం శ్రీ గిరిగారికి నెల్లూరు మునిసిపాలిటీ పౌరసన్మానం జరి పింది. చేర్మెన్ శ్రీ పేమూరు లక్ష్మణరెడ్డి వారికి సన్మానపత్రం సమర్పించారు. ఇరి గేషన్, విద్యుచ్ఛక్తిశాఖామాత్యులు శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారుగూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ గిరిగారు పుపన్యసిస్తూ, పురపాలక సంఘాలు శాసనసభలకంటే ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేయగలిగి వుంటున్నారు. ప్రతి కొన్నింటు తనవార్డు లోని యువతీయువకులకు పారిశుద్ధ్యము, ఆరోగ్యం విషయంలో శిక్షితులను గావిం చాలన్నారు. ప్రతియింటిలో ఒక పాత్రను పెట్టి, అందులో రోజూ తోడినన్ని బియ్యం వేయవలసిందిగా యింటి యజమానిని కోరి, తమ్మూలంగా చేకూరే బియ్యంతో వారానికొకసారి పేదలకు అన్నదానం జరపాలని కౌన్సిలర్లకు సూచించారు. పంచాయతీరాజ్ నిర్మాణం పైనుండి క్రిందికి గాక, క్రిందినుండి పైకి జరగాలని శ్రీ గిరి గారు వెలిబుచ్చారు. ప్రజలు నిజాయతీ, సత్ప్రవర్తన, త్యాగబుద్ధి కలిగినపుడే పంచాయతీరాజ్యం సత్ఫలితాల నిస్తుందని, అలా కానినాడు అది హత్యలకు, అరాజ కాలకు దారితీస్తుందనివారన్నారు. పంచా యతీ సంస్థల ఆదాయానికి కొన్నివన్నులు వారికి కేటాయించాలని సూచించారు. రోం నగరం ఒక్కరోజు నిర్మాణంకాలేదని, అట్లనే పంచాయతీ రాజ్యంగూడా ఒక్క రోజులో సాధ్యపడేదికాదని వారన్నారు.

శ్రీ గిరిగారి గౌరవార్థం మునిసిపల్ కౌన్సిల్ తేనీటివిందుగూడా చేసింది.

పౌరుల సత్కారం

6 తేది సాయంకాలం మండల ప్రము ఖులతో చేరిన ఆహ్వానసంఘం గిరిగారికిని టౌంహాలభవనంలో "టీ"తో గౌరవించింది. శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు గిరిగారిని గూర్చి ప్రశంసావాక్యాలుమృదుమధురంగా పలికి, వారికి స్వాగతమిచ్చారు.

శ్రీ గిరిగారు సత్కారానికి కృతజ్ఞత వెల్లడిస్తూ; ఆందోళనకర్తగా, పాలకు డుగా, రాయబారిగా, గవర్నరుగా తన అనుభవాలను వివరించారు. లోకసభకు తన పోటీద్వారా ద్వితీయ నియోజకవర్గా లను రద్దుగలిగావనే సంతృప్తిని వెల్లడిం చారు. తాను నామకార్థపు గవర్నరుగా వి నాడూ వుండలేదని, రాష్ట్రపాలనలో పూర్తి భాగస్వామిగానే వుంటున్నానని చెప్తూ, గవర్నరుపదవులు అవసరమని, కీర్తినంతా తానుకోరకుండా మంచినంతా మంత్రులకిస్తూ, చెడును తాను స్వీకరించ గలిగినప్పుడు గవర్నరుపదవి విజయవంత మవుతుందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధం గాకుండా గవర్నరు రాష్ట్రపాలనలో పరి పూర్ణ భాగస్వామి కావచ్చునన్నారు. కేర ళలో మంత్రివర్గం తనను అనుభవ పరు డైన సహచరునిగా గౌరవిస్తున్నదన్నారు.

పాత్రికేయులతో

తర్వాత తన బసలో శ్రీ గిరి పత్రికల వారిని కలసుకొని గంటన్నరకుపైగా 'చైనా మొదలు పెరూ వరకు' అన్ని విష యాలపైనా తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చారు.

సుమారు 50 లక్షల జనసంఖ్యనైనా ఋతరపోల్చకు తరలించనిదే కేరళ సమ స్యలు తీరవన్నారు. దేశరక్షణ కృషినుండి కమ్యూనిస్టులు వేరుబడి, ప్రజలకు దూర మైనారన్నారు. దేశం భాషారాష్ట్రాలుగాగాక కొన్ని జోనులుగావుంటేనే ఐక్యత సాధ్యం కాదన్నారు.

శ్రీ గిరిగారు సంస్కృత కళాశాలను గూడాసందర్శించారు. 7 తేది ట్రెయినింగ్ కాలేజి విద్యార్థులసభలో పుపన్యసించారు.

కలెక్టరు విందు

కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ శ్రీ గిరిగారి గౌరవార్థం, తన బంగళాలో, 8 తేది పుదయం అల్పాహారవిందు గావిం చారు.

• • •

70 సంవత్సరాల వయస్సువున్నా, శ్రీ గిరిగారిలో పరవళ్ళుత్రొక్కుతున్న పుత్సా హము చూచినప్పుడు యువకులకు సిగ్గు కలుగుతుంది. —— —మా. వి.

ENQUIRIES SOLICITED

Damodar Factory Envelopes, Files & Stationary of Superior Variety and other Stationery.

Machinery Paints & Chemicals Ltd., (M. P. C. Brand)

Chanda Paints (P. C. C. Brand)

District Agents:

S. V. TRADERS,

17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office,

NELLORE.

భార్గవానివేదిక

(మొదటి పేజీకొరవ)

కాని ఆయనగారు ఢిల్లీ వెళ్ళారు. సంజీ వయ్యను కలుసుకున్నతర్వాత మనసు మార్చుకుంటారేమో చూడవలసి వుంది. సంజీవయ్యగారికి కావలసింది 'కాకాని-మండలి' ద్వయాన్ని గద్దెయెక్కించడమే కాబట్టి తదనుగుణ్యంగా భార్గవ నివేదిక వుంటుందేమో చూడవలసివుంటుంది. ఏది జరిగినా, అప్రజాస్వామికధోరణిలో ఖాళీలు పూర్తి చేయడం జరక్కపోవచ్చు ననిపి స్తుంది. ప్రజాస్వామికరీతిన లక్ష్యసాధన జరగకపోతే, అడ్‌హాక్‌కమిటీ నియామ కమే జరిగితీరాలని సంజీవయ్యగారు భీష్మిం చుకు కూర్చుంటారేమో!

అన్నిరకాల

మైకారిజిస్టరలు

జమీన్ రైతు ప్రెస్

నెల్లూరు

హెచ్చరిక!

ఇందువల్ల యావన్మందికి తెలియ జేయడమేమనగా:- యం. జి. బ్రదర్సు - నెల్లూరు బ్రాంచిలో ఉద్యోగులుగా వుంటూవుండిన శ్రీ ఎ. కొండారెడ్డి, వి. వి. కృష్ణయ్య, కె. రంగప్పగారలు ప్రస్తుతము సస్పెండుచేయబడి, వారిమీద విచా రణ జరుగుచున్నది. కాబట్టి ఎవరు గాని యం. జి. బ్రదర్సు కుగాను వారితో లావాదేవీలు జరుపడము గాని, వారివద్ద డబ్బు ఇవ్వడంగాని కూడదని కోరుచున్నాము. అలా జరిపినచో కంపెనీ ఎంతమాత్రము జవాబుదారీకాదు. ఎవరు డబ్బు చెల్లించినానెల్లూరునందున్నకంపెనీ రిజిస్టర్డుఆఫీసులోనే చెల్లించవలెను.

—యం. జి. బ్రదర్స్,

ఎమ్మిగనూరు (హెడ్డాఫీసు)

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. No. 377 of 1962

S. O. No. 720 of 1954

దొడ్డంరెడ్డి మునెలారెడ్డి —వాది.

(1) పోలారపు నారయ్య వగైరాలు —ప్రతివాదులు.

పై నెంబర్లు గల క్రింది షెడ్యూలు దా ఖలా స్థిరాస్థిని పై కోర్టులో 11-3-1963 తేదిన పగలు 10 గంటల నుండి ఏహి రంగముగా యాలము వేయబడును.

అస్థివివరం:- కావలి తా॥ కావలి సబ్ రిజిస్ట్రారులో చేరిన చామదల గ్రామము లోని వైలా చిన్నయ్య తా॥ (4-వ ప్రతి వాది) అస్థివివరం:- (1) నెం. 4 రు పట్టా దాఖలా కోరుమెట్ట సర్వే నెం 366 రు స్వంత చెర్వు పారుదలమాగాణి యం 16-45 ట్లలో యం 0-89 ట్లుకు శిస్తు రూ. 2-14-4 లు హద్దులు:- [తూ] పంతగాని చింపిరయ్య భూమి [ద] పూడా మాలకొండయ్యభూమి [ప] బంగంపల్లి అంకయ్యభూమి [ఉ] రేప రాల బలరామయ్యభూమి (ఈభూమి ప్రస్తు తం సాగుబడిలేదు) సహా పాట రు. 250/- (2) ఊరిలో గ్రామంలో నె 36 రు పట్టా దా ఖలా సర్వే నెం. 344 రు కోరుమెట్ట స్వంత చెరువు పారుదలమాగాణి యం 6-60 ట్లలో యం 0-26 ట్లు శిస్తు రూ. 1-14-8 లకు హద్దులు:- [తూ] పేరం చిన్నారెడ్డి భూమి [ద] పందిటి కోటయ్యభూమి [ప] పందిటి వెంకట్రామయ్యభూమి కొంతవరకు, వాగు కొంతవరకు [ఉ] యామాల వెంకయ్య భూమి. సర్కారుపాట రూ. 200/- లు.

—టి. వి. రంగారావు - అడ్వకేటు.

అన్నిరకాల
మైకారిజిస్టరకు
బణ
జమీన్ రైతు ప్రెస్
నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు.



నరసాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 715 of 1962

పెనుగొండ అప్పారావుగారు, సాకిన - తమ్మాయిపాలెం లేవయ్యచెర్వు - నరసాపురం తాలూకా —వాది.
యిర్ల గంగులు S/o అప్పన్న, బాపిపేట, పాలకొల్లు - నర్సాపురం తాలూకా —2-వ ప్రతివాది.

ఈ నెంబరులో 2-వ ప్రతివాదికి దావా సమనులు అమలు జరుగనందున పబ్లిక్ ద్వారా అమలు జరుగుటకుగాను 20-2-63 తేదికి వాయిదావేసినది. కాబట్టి పదరు 2-వ ప్రతివాదికిగల అ తే వ ఉలు వాయిదారోజు పగలు 11 గంటకు హైకోర్టు వారియెదుట స్వయంగాగాని, వకీలుద్వారా గాని హాజరై తెలియపర్చుకోవలెను.

—మామిళ్లపల్లి శేషనారాయణాచార్యులు, వాదివకీలు, నరసాపురం.

కావలి డి॥ ము॥ కోర్టులో

O.S. 125 of 58 E.P. 135 of 62

నెల్లూరు వెంకటసుబ్బయ్య — వాది.
గంటి తిరుపయ్య —ప్రతివాది.

ఈ క్రింద వివరించిన ప్రతివాది ఆస్తి 18-2-63 తేదిన యీ కోర్టువద్ద యీలం జరుగును. కోవూరు తా॥ పెనుబల్లి గ్రామములో : [తూ] పేకు చిన్నగిసాహెబుస్థలం [ప] పరిటూలి వెంకటసుబ్బయ్య స్థలం [ఉ] రాజవీధి [ద] షేకు హుసేనుసాహెబు, సాకలి లక్ష్మయ్య గోడలు. యిందులోని 9 అం. పొడవునా, వాకిస్థలం 8 అం. వెడల్పు యింటి యావత్తు సామానులు క్రయం రూ. 300/- లు.

— వి. వి. సుబ్రహ్మణ్యం —అడ్వకేటు

బోడవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 48 of 60. E. P. 798 of 62

పూజలూరి అప్పలస్వామి —వాది.
కాశెట్టి మృత్యుంజయ లింగంప్రసాదా—ప్రతివాదు.

వి శా ఖ ప ట్నం డి॥ శృంగవరపుకోట పేట డి॥ ధర్మవరంగ్రామములో యున్నటు వంటిన్ని [పూ-ప] దక్షాలు కలిగినటువంటిన్ని రెండు గదులు, రెండు పంచపాళీలు కలిగి వెటువంటిన్ని [తూ-ప] 4 గ॥లు [ఉ-ద] 30 గ॥లు పెంకుల కొట్టాలుగల పెంకుటి యిల్లు, నివేశనములు హైకోర్టువారియెదుట రూ. 2000/-లు మదింపుతో 4-3-63 తేదిన పగలు 10 గం॥ మొదలు 5 గం॥ వరకు బహిరంగముగా వేలం వేయబడును. వివరములు- వాదివకీలుగారి ఆఫీసులో తెలుసుకోవలయును.

—యం. వి. శర్మ, వాదివకీలు.

★ రక్షణనిధి ★

రాపూరు తాలూకా

రాపూరుతాసిల్దారు శ్రీ పి. వి. సుబ్బయ్య నాయుడు పద్దెరా అధికార్ల కృషితో తాలూకాలో సేకరింపబడిన దేశరక్షణనిధి విరాళాల వివరం:-

రాపూరు:- మిర్యాల లక్ష్మయ్య రూ. 116; మెంటా వెంకటరత్నం 100; మహమ్మద్ గౌసబేగ్ 56; మహమ్మద్ సాహెబ్ సాహెబు, కొల్లు రమణయ్య చెరి 50; మెంటా సిద్దయ్య 40; రా బా కా అఫీసు ఉద్యోగులు 30; జి. బాలాజీసింగ్, కొల్లు వెంకటరత్నం, మెంటా నరసయ్య, దొర్నాదుల కృష్ణయ్య తలా 26; గిరి వెంకయ్య, కొల్లు వెంకటస్వామి, అమరా ఎరుకలయ్య, సైదు మహబూబ్ సాహెబు, భూపాలం వెంకటసుబ్బయ్య, మిర్యాల వెంకటసుబ్బయ్య, పోలు శేషయ్య, రాపూరు సుందరరామయ్య తలా 25.

సైదాపురపల్లె:- బత్తిన వెంకటరెడ్డి రూ. 100; బత్తిననారపరెడ్డి, సింహావెంకటరెడ్డి చెరి 50; బత్తిన రమణారెడ్డి, బస్తిపాటి శంకరయ్య చెరి 40; వందోలు వెంకురెడ్డి, ఎస్. పెంచలురెడ్డి చెరి 30; చిలకా వెంకటసుబ్బారెడ్డి, బత్తిన సుబ్బారెడ్డి, పోలు సుందరరామిరెడ్డి, చిలకా చిన పెంచలురెడ్డి తలా 25.

పవాటుపేట:- నమయం కృష్ణయ్య రూ. 150.

రామిరెడ్డిపల్లె:- మస్తైం మునుస్వామి, మస్తైం పెంచలయ్య చెరి రూ. 58.

తుమ్మలతలుపూరు:- శ్రీమతి పి. శ్రీదేవమ్మ రూ. 1116; బాలదుర్గా మైకా ఉద్యోగులు, పనివారు 525; పెళ్లేటి వెంకట కృష్ణారెడ్డి 500; ఎజా. దశరథరామరెడ్డి, వేలూరు తిరువేంకటేశ్వర య్య నాయుడు, గ్రిద్దలూరు వెంకటరమణయ్య తలా 116; పెమ్మసాని వెంకటాద్రినాయుడు 58; దుగ్గిశెట్టి చెంచురామయ్య ఎం. పెరుమాళ్ నాడార్ చెరి 40; సి. గోవిందు 25.

పెరుమాళ్లపాడు:- పెరుమాళ్ళపాడు గ్రామరైతులు రూ. 600.

అనంతమడుగు:- అమ్మినేని సుబ్బానాయుడు రూ 116; కొండూరు పెంచలురాజా 100; కొండూరు శంకరరాజా 80.

గంగాదేవిపల్లె గ్రామరైతులు రూ 750.

గులించెర్ల:- బద్దెవోలు సుబ్బారెడ్డి, నర్రా బలరామరెడ్డి చెరి రూ 80; మనవర్తి కృష్ణయ్య 69; నలమారు నారాయణరెడ్డి 60; నర్రా రామిరెడ్డి 45; కామలూరి పెదరామిరెడ్డి, కామలూరి వెంకట సుబ్బయ్య, నర్రా వేములరెడ్డి తలా 40; బద్దెవోలు అచ్చిరెడ్డి 30; నర్రా వెంకటరెడ్డి, చిట్టిబోయిన పెంచలయ్య, పోలంరెడ్డి నారాయణరెడ్డి, పోలంరెడ్డి వేములరెడ్డి తలా 25.

కృష్ణారెడ్డిపల్లె గ్రామరైతులు రూ300.

తోకాం గ్రామరైతులు రూ 250.

మునగపాడు గ్రామరైతులు రూ 160.

మునగాల వెంకటాపురం గ్రామరైతులు రూ 150.

డాగలం:- కాలవరామిరెడ్డి, ముప్పూరెడ్డి సుబ్బారెడ్డి, నందిమండలం రామకృష్ణరాజా తలా రూ 100; కమలపూడి వెంకటసుబ్బారెడ్డి 62; వేమూ రోశయ్య శెట్టి, కందాటి వీరరాఘవరెడ్డి చెరి 50; కమలపూడి వీరరాఘవరెడ్డి 37; గోపవరం సుబ్బారెడ్డి, బద్దెవోలు సుబ్బరామిరెడ్డి, మెంటబోయిన బసవయ్య, కందాటి వెంకట సుబ్బారెడ్డి, బద్దెవోలు రమణారెడ్డి, కావేటి లక్ష్మీనరసయ్య, బద్దెవోలు శేషారెడ్డి, బయనబోయిన చెంచయ్య, షేక్ మీరా సాహెబు, ఆవుల సుబ్బయ్య, కావటి బలరామయ్య తలా 25.

డాగలం రాజుపాలెం:- ముప్పాల బక్కరాజా రూ 116; నందిమండలం అప్పలరాజా 100; కె. బాలరాజుగారి సుబ్బరాజా 27; బంకంపురి పెదసుబ్బయ్య, దాసరిరాజా సుబ్బరాజా, వేమనబోయిన వీరయ్య తలా 25; పుట్టా నాగిరెడ్డి 20.

కొమ్మిపాడు:- తోట ధర్మారెడ్డి రూ. 117; కాకులూరి చినసిద్దారెడ్డి 116; గూనా గంగిరెడ్డి 80; - పరదలంది ధర్మారెడ్డి, పాదిలి రామయ్య చెరి 58; కృష్ణం వెంకటసుబ్బయ్య, ఎస్. రాఘవరెడ్డి, మర్రి సిద్దారెడ్డి తలా 25.

కోమటిగుంట రాజుపాలెం:- అద్దేపల్లి గరటరాజా రూ. 116; కొండూరు రామరాజా, కొండూరు సుబ్బరాజా చెరి 100; కొండూరు రామాక్షిరాజా 58; అద్దేపల్లి చినవెంకటరాజా, అద్దేపల్లి సుబ్బరాజా, కొండూరు వెంకటరాజా, కొండూరు నరసరాజా, దాసరిరాజా వెంకటరాజా, కొండూరు బురగరాజా తలా 50; పూరి వెంగమ్మ, రుద్రరాజా వెంకటరాజా, కొండూరు వెంకటరాజా, కొండూరు పెదకాపు వెంకటరాజా, కొండూరు వెంకటసుబ్బరాజా తలా 25.

గండూరుపల్లి:- చెముడ్తి వెంకటసుబ్బరాజా, విడ్లి అంకయ్య, మసూబోలు పెంచలయ్య తలా రూ. 50; పాడి కృష్ణయ్య 30; చెముడ్తి చినవరసయ్య, చెముడ్తి వెంకటరాజా, బద్దేపాటి సిద్దయ్య తలా 25.

రామదేవిపల్లి:- కొప్పర వెంగమ్మ రూ. 50.

సిద్దవరం:- కలపాటి వెంకటనరసారెడ్డి రూ. 116; యేటూరు పుల్లారెడ్డి 66; గాదంశెట్టి చెంచయ్య 50; మూరంరెడ్డి బక్కిరెడ్డి, కోటంరెడ్డి రంగారెడ్డి చెరి 40; కోట్లంరెడ్డి సుబ్బారెడ్డి 25.

పిప్పూరు:- ఇండ్లూరు పెంచలురెడ్డి రు. 116; మాలెపాటి ఓబులరెడ్డి 100; గజేశం మల్లారెడ్డి, మాలెపాటి గంగిరెడ్డి, శెక్కల మల్లారెడ్డి, గంగారపు కోటిరెడ్డి, శేతు నాగిరెడ్డి తలా 25.

బొజ్జనపల్లి:- రైతులు రూ. 116.

పాదలకూరు:- అకులూరు రామయ్య 116; గుర్రం బంగారురెడ్డి, దామిశెట్టి రోశమ్మ చెరి 50.

ఊటుకూరుగ్రామ రైతులు రూ. 500.

లింగసముద్రంగ్రామ రైతులు రూ. 400

తోకలపూడిగ్రామ రైతులు రూ. 116

పాలిచెర్లపాడు గ్రామ రైతులు రూ. 29-30 న. పై.

పెనుబర్తి:- ఎమ్. వెంకయ్యనాయుడు రూ. 100.

పెనుబర్తి గోపనమ్ముద్రం:- వి. వి. సుబ్బయ్యచౌదరి రూ. 100.

చింతలాత్మకూరు:- సోంపల్లి నారాయణస్వామినాయుడు, కూచి శ్రీనివాసులు నాయుడు చెరి రూ. 116, కొప్రకూటి యానాదయ్య, సోంపల్లి వెంకటయ్య తలా 75; మూలె పెంచలురెడ్డి, తిప్పసాని బిచ్చిరెడ్డి, కొరటూరి వెంకమనాయుడు, సోంపల్లి చినరామయ్య తలా 50; సోంపల్లి పెదరామయ్య, సోంపల్లి రామయ్య చెరి రూ. 20 లు.

చీపినాపి:- పిమ్మిన లక్ష్మీనరసయ్య, మదమంచి రోశయ్య, మదమంచి సుబ్బరాయుడు, పొలినేని శేషయ్యనాయుడు, పొలినేని సుబ్బరాయుడు తలా రూ 58; పెనల నరసయ్య 50; బమ్మిన లక్ష్మీనరసమ్మ, బమ్మిన చెంచుసుబ్బయ్య, చెరి 40; మంగు పెంచలయ్య, కట్ట వెంకటసుబ్బయ్య చెరి 30; విక్కసాని సుబ్బయ్య, నంబుల కొండయ్య, మదమంచి చిన్నయ్య, సింగమనేని నరసయ్య, పిమ్మిన రామయ్య, మదమంచి వెంకటయ్య తలా 25.

తిరుమలపాడు:- శెక్కల రామానాయుడు, కొల్లపనేని వీరాస్వామినాయుడు, చెరి రూ 116; ఉప్పలపాటి రామయ్య 58; కొల్లపనేని రంగయ్య, పాతపంటల అప్పలయ్య, నిమ్మకాయల అయ్యన్న, గుడిపూడి వెంకటసుబ్బయ్య తలా 50; నంబుల రామయ్య 40, నంబుల రామయ్య 30; గాలి వెంకటపతి, పడుగల్లు రోశయ్య చెరి 25.

వల్లకొండ:- కె. లక్ష్మీనారాయణ చౌదరి రూ. 116; కొత్తపల్లి నరసయ్య 100; కొల్లూరు నరసయ్య, మునగా రంగయ్య చెరి 58; కొల్లూరు వేమయ్య, కొల్లూరు చెంగయ్య, శంకర పుల్లయ్య, కొల్లూరు పెంచలయ్య, నూలి పెదగంగిరెడ్డి తలా 50; ఎండ్లూరు మాదర్లయ్య 40, కొల్లూరు పెంచలయ్య 30; పాతపంటల సుబ్బయ్య, నంబుల శేషయ్య, నూలి చినగంగిరెడ్డి, బొడిపాటి చిన్నయ్య, ఎండ్లూరి రామయ్య, మద్దూరి పెంచలయ్య, మద్దూరి రామయ్య తలా 25.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీగానక)

జ: ఎవరో, ఆ నిర్మాతలు-దర్శకులే తేల్చలేకపోయారు.

టి. వెంకటసుబ్బయ్య, కోవూరు

ప్ర: వానంతికి ఫోటో పంపమన్నివాస్తే, రక్షణనిధికి యింతకుముందు చెల్లించినప్పటికీ, మళ్ళీ రూ 5 చెల్లించి రశీదు పంపితే తప్పకుండా ఫోటో పంపుతానన్నది. ఫోటోకు,రక్షణనిధికి సంబంధమేమిటి?

జ: బొంబాయిబారలను వానంతి అనుకరించింది, అందులోతప్పేమీలేదు. ఆమె దేశభక్తిని చాటుతూ, మీ దేశభక్తికి పరీక్ష!

కె. పి. రావు, నెల్లూరు.

ప్ర: ఇటీవల ఎ.ఎం. రాజా తెలుగుచిత్రాల్లో పాడకుండుటకు కారణం? వారు పాడటంలేదా? నిర్మాతలు తీసుకోడంలేదా?

జ: ఈ రంగంలో ఒక్కొక్కళ్ళ ప్రభుత్వం కొన్నేళ్ళుమాత్రమే. రాజా రోజులు పోయి, యిప్పుడు శ్రీనివాస్‌యుగం జరుగుతోంది.

కె. వేణుగోపాలరెడ్డి, నెల్లూరు.

ప్ర: కె. వి. రెడ్డిగారు, విజయా నాగిరెడ్డిగారు బంధువులా?

జ: వీరో వీరకాయపేరు చుట్టరికం.

పోలూరు భక్తకుమార్, కావలి.

ప్ర: గుమ్మడి వెంకటేశ్వరరావుగారు తమిళ చిత్రాలలో నటించారా? ఆయన వయస్సులో నాగేశ్వరరావుకంటే పెద్దవాడా?

జ: తమిళచిత్రాల్లో నటించలేదు. నాగేశ్వరరావుకన్న చిన్నవారే.

టి. ఎ. రమణారెడ్డి, పేడూరు.

ప్ర: 'చిట్టితమ్ముడు'లో హీరోయిన్ ఎవరు?

జ: రాజసులోచన.

షేక్ చాంద్‌బాషా, నెల్లూరు.

ప్ర: ఘంటసాల విదేశపర్యటనకు పోతారని చదివాను. మరి మన నాగేశ్వరరావు, రామారావుగారల పర్యటన యెప్పుడో?

జ: ఘంటసాల తన గానామృతాన్ని విదేశాల్లో చిలికించడానికి ప్రభుత్వం ప్రోత్సాహమిచ్చింది.

సి. శంకరరావు, నెల్లూరు.

ప్ర: రామారావు, రాజనాల- వీరిదువురిలో బలవంతుడెవరండి?

జ: ఇద్దరూ పెట్లో బలాబలాలు చూపుకున్నారుగాని, నైట చూపుకోలేదుగా! ఎట్లాతెలుస్తుంది?

కె. ప్రభాకరరెడ్డి, బోడవరం.

ప్ర: మీరు 4-1-63 తేది జమీన్‌రైతులో 'నాగేశ్వరరావు స్థానంలో రామారావు' అని వ్రాశారు. బాగానేవుంది. కాని జగపతి, వి.ఎ.పి. ల వారు నాగేశ్వరరావుకోసం హైదరాబాద్ వెళ్లారని వ్రాశారు. మిగతాసంస్థలు నాగేశ్వరరావుస్థానంలో రామారావును నిర్ణయించుకోగా, పైసంస్థలు అట్లుగాక ఎక్కువ వ్యయప్రయాసలతో నాగేశ్వరరావునే నిర్ణయించుటకు కారణము?

జ: నిర్మాణవ్యవహారాల్లో లగుపుటిగుపులు, సులువులు అనేకం వుంటాయి. ఎవరెవరి ఓపికనుబట్టి వారువారు నడుపాయాలు చూచుకుంటారు.

ఎస్. కె. ఎస్. ఖయ్యూం, పొదిలి.

ప్ర: 'చిట్టితమ్ముడు' చిత్రంలో విలన్ ఎవరు?

జ: కె. వి. యస్. శర్మ.

పి. రమణయ్య, నెల్లూరు

ప్ర: మనకు ఆంధ్రప్రదేశ్ అవతరించి 6, 7 సంవత్సరాలైనా తమిళనాడులోనే తెలుగు చిత్రములు తీయుటకు కారణం?

జ: హైదరాబాద్‌లోని సారథీ స్టూడియో యిప్పుడిప్పుడే పుంజుకుంటోంది నాగేశ్వరరావు ధర్మమా అని. అక్కడి నిర్మాతలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తే, ఆంధ్ర రాజధానికూడా మద్రాసువలె కాకపోదు.

ప్రభాకరశర్మ, చిప్పలేరులాడు.

ప్ర: బి. సరోజ తెలుగు చిత్రాలలో సొంతంగా మాట్లాడగలదా?

జ: స్వతంగా మాట్లాడుతుంది.

ఎ. శాయినాథ్, నెల్లూరు.

ప్ర: మద్రాసులో ఉన్న మీకు, నెల్లూరులో ఉన్న జమీన్‌రైతుకు సంబంధం ఎట్లా కుదిరింది!

జ: ఇద్దరికీ ఆప్తులైన ఒక దర్శకునిద్వారా

కె. లక్ష్మీమోహన్, ఆత్మకూరు,

ప్ర: 'పెద్దమనుషులు' చిత్రంలో నటించిన బాలకృష్ణ ప్రస్తుతం ఏంచేస్తున్నారు.

జ: ప్లీడరు ప్రాక్టీస్ పెట్టారు.

జయలక్ష్మి, ఇందుకూరుపేట.

ప్ర: నేను మద్రాసువస్తే మిమ్మల్ని కలుసుకో వచ్చునా?

జ: నా అడ్రసు తెలుసుగా రండి.

యస్. కాంతారావు, వెంకటగిరి.

ప్ర: మీకెన్ని ప్రశ్నలు పంపవచ్చు?

జ: మీరు చాలా పంపారు. వాటికన్నిటికి యింతకుముందు సమాధానాలిచ్చాను. ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రశ్ననే పంపాలి.

సవరణ

21-12-62 తేది - 'జమీన్‌రైతు' లో 'బి. వరలక్ష్మి - గుమ్మడి వధూవరులు' శీర్షిక క్రింద 'అనుపమావారి తొలిచిత్రం' అని పొరపాటున అచ్చయింది. ఆచిత్రం అనుపమవారిదికాదు. 'అనురూప'వారిదిగా తెలుసుకొనగోరుచున్నాము. —సి. వి

పంచాంగం

ముహూర్తములు

ఫిబ్రవరి 9, 11, 13, 14, 15 తేదీలు ముహూర్తదినములు.

ఫిబ్రవరి తిథులు

9 శని	కృష్ణపాడ్యమి	రా. 8-29 గం.వ
10 ఆది	విదియ	రా. 9-39 గం.వ
11 సోమ	తదియ	రా. 11-09 గం.వ
12 మంగళ	చవితి	రా. 12-56 గం.వ
13 బుధ	పంచమి	రా. 2-49 గం.వ
14 గురు	షష్టి	తె. 4-46 గం.వ
15 శుక్ర	సప్తమి పూర్తి.	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ప్రశ్నోత్తరావళి

కె. రామచంద్రారెడ్డి, అన్నవరం.

ప్ర: అక్కినేని నాగేశ్వరరావు నటించిన ఏ చిత్రాలు అంతర్జాతీయ ఖ్యాతిచెందినవి?

జ: 'నమ్మినబంటు' స్పెయినులో జరిగిన అంతర్జాతీయ ఫిలిం మహోత్సవాలకు వెళ్ళింది.

ఎం. వి. సుబ్రహ్మణ్యం.

ప్ర: రాజశ్రీ ప్రస్తుతం ఏ చిత్రాల్లో నటిస్తున్నదో తెలుపుతూ, అడ్రసుకూడా తెలియచేయగోర్తాను.

జ: అడ్రసు 15. విజయరాఘవచారి రోడ్, మద్రాసు-17. ఆ అడ్రసుకేరాసి వివరాలు కనుక్కోండి.

కోట సుబ్బారావు, కందుకూరు.

ప్ర: పాఠకుల ప్రశ్నలకు మీరు జవాబు లివ్వటంలో ముఖ్యోద్దేశమేమిటి?

> **ప్రశ్నలను**
> "శారద", 69 లేక్ వ్యూరోడ్, మాంబళం, మద్రాసు-33 కు పంపాలి.
>
> **ప్రశ్నలు**
> చిత్రపరిశ్రమకు సంబంధించి విజ్ఞానదాయకమైనవి, విషయ జిజ్ఞాసతో కూడినవిగా వుండాలి.

జ: మీ సందేహాలను తీర్చటం, మీరు ధిలిపిగా అడిగేవాటికి కొంటెగా సమాధానమిచ్చి, మిమ్మానందింప చేయటం.

జి. మాధవరావు, గంగవరం.

ప్ర: 'ఇరుగు పొరుగు' చిత్రం సైటిల్ మ్యూజిక్ 'కం సెప్టెంబర్' అను ఇంగ్లీషు చిత్రంలోనిదని నేను ...

జ: ఈ వాస్తవానికి మీరు వాదించటం దేనికి? ఆ ఒక్క చిత్రమేకాదు...

యల్. విజయలక్ష్మి, నెల్లూరు

ప్ర: సినిమాకు సంబంధించిన ఈ ప్రత్యేక శీర్షికను నిర్వహిస్తున్న మీకు 'జమీన్ రైతు' వారు ఏమన్నా జీతం యిస్తున్నారా?

జ: ఈ రోజుల్లో ప్రతిఫలంలేని పని చేసే దెవరు?

కె. రామచంద్రారెడ్డి, పెద్దపవని

ప్ర: జమున, నాగేశ్వరరావు కలసి ఏ చిత్రములోనైనా నటిస్తున్నారా?

జ: 'పూజాఫలం' బాబూమూవీస్‌వారి 'మూగమనసులు' చిత్రాలలో యిద్దరూ ఉన్నారు. కాని యిద్దరికీ కంబైన్డ్‌షాట్స్ ఏమైనా ఉన్నవా? లేవా అనేది యింకా తెలీదు. ఇక మీసుదీర్ఘమైన మిగతా ప్రశ్నకు జవాబు యింతకుముందు 'జమీన్ రైతు' సంచికల్లో వ్రాశాను. అన్నపూర్ణావారి చిత్రం హైదరాబాదులో నిర్మించబడుతుంది. ఇంతవరకు నాగేశ్వర రావు మద్రాసులోనే ఉంటూ షూటింగుకు హైదరాబాద్ వెళ్ళి వస్తున్నారు.

పి. గౌస్‌ఖాజా, గూడూరు.

ప్ర: నాగేశ్వరరావు, దేవిక నటించిన చిత్రాన్ని యింతవరకూ చూడలేదు. కారణం?

జ: 'శాంతినివాసం' చూడలేదూ!

షా గులాం మహమ్మద్,

ప్ర: 'జగదేకవీరుని కథ'లో దేవకన్యలకు ఉపయోగించిన మాటలు సంస్కృతమా?

జ: అవును.

మహమ్మద్ అబ్దుల్ జమీర్.

ప్ర: 'మీరొకసారి మా మిత్రునికి జవాబిస్తూ' శనివారం లోపలవచ్చే ప్రశ్నలన్నిటికీ జవాబు లివ్వగలనని వ్రాసితిరి. కాని నేను, నా మిత్రుడు కలసి 4 ప్రశ్నలు పంపి చాలాకాలమైంది. ఇంతవరకూ జవాబులు రాలేదే?

జ: నేను జనవరినెలలో 20 రోజులు మద్రాసులోలేను. మీ ప్రశ్నలను యిప్పుడే చూచాను. ఆనాలుగు ప్రశ్నలలో మూడింటికి సమాధానాలనవసరమనిపించింది. ఇక బాబూమూవీస్ విషయం ఈ సంచికలోనే చూడండి.

టి. గిరిధర్, యల్లాయపాళెం.

ప్ర: 'చెలియా కనరావా' అనేపాటపాడింది. నాగేశ్వరరావని విన్నాను. నిజమేనా?

జ: నిజమే.

పి. సూర్యనారాయణ, ఏసిన్‌బాషా

ప్ర: మీరిచ్చే జవాబులు అన్యాయం. నేనొకనాడు శోభనబాబు నటించిన మొదటిచిత్రం అడిగితే జవాబివ్వలేదు. అలాంటి ఇతర ప్రశ్నలకు జవాబులిచ్చారే?

జ: ఇందులో అన్యాయంలేదు. ఇక్కడికి వచ్చే ప్రశ్నలసంఖ్య పెరిగిపోతూంది. ఒక్కొక్క పాఠకునికి ఒక్కో ప్రశ్నకు మాత్రమే జవాబివ్వటం జరుగుతోంది తెలుసా! శోభనబాబు మొదటి చిత్రం 'షావుకారు'.

యం. సుధాచౌదరి, జమ్మవరం

ప్ర: జనవరి 4 'జమీన్‌రైతు'లో మీరిచ్చిన ఒక జవాబునుబట్టి వాణిశ్రీ వయస్సు 18 సంవత్సరాలకు మించివున్నదని తెలిసింది. మరి రాజశ్రీ వయస్సు 18 సంవత్సరాలేకదా! కాబట్టి నటీమణుల్లో రాజశ్రీ చిన్నదేగా?

జ. అసలు ఆడవాని వయస్సు అడుగకూడదు. పైగా-సినిమా తారల వయస్సునుగురించి ఇంత చర్చ అనవసరం. పనికిరాదు.

ఎస్. బాబయ్య, తలుపూరు.

ప్ర: జమున, హరనాథ్‌ని పరిణయమాడాలని చాలా ప్రయత్నించిందట. అది ఏమైంది?

జ: హరనాథ్‌కు పెళ్ళైయింది. జమునను గురించి నీవు అలాంటి దురభిప్రాయాలు పెట్టుకోకు. అవన్నీ పుకార్లు.

కె. హనుమయ్య, ఆదోని.

ప్ర: 'ఆత్మబంధువు' చిత్రంలో రిటైర్డ్ సైనికోద్యోగి యింట్లో పనిమనిషిగా వున్న శారదను, వద్మనాభం ప్రేమించి వివాహానికి ముందు, యింట్లోనుంచి, పనిమనిషిని పాంట్, షర్టు డ్రస్సులో స్కూటర్‌మీద తీసుకువెళ్తాడు. ఆ పాత్రకు ఆ సన్నివేశంలో అటువంటి దుస్తులు వేయటం అవసరంలేదేమో!

జ: అది పాత్రోచితమైన వేషంకాదు. దర్శకుడు ఆ చిత్రంలో అలాంటి అనేక తప్పటడుగులువేశారు.

ఎం.వి.సుబ్బారావు, కందుకూరు

ప్ర: మన పెద్దపెద్ద తారలు, యిక్కడనుంచి హిందీ చిత్రరంగంలో ప్రవేశించుటకు కారణం?

జ: 'ఇంటిగెలిచి రచ్చగెలువు' అన్నారుగా పెద్దలు! ఇక ఇక్కడ పెద్దవారైనారు కాబట్టి,నెమ్మదిగా నిచ్చెనెక్కుదామనే!

టి. హరనాథ్‌బాబు

ప్ర: నూతననటుడు రామకృష్ణకు వివాహమైనదా? ఇప్పుడతను ఏయేచిత్రాల్లో నటిస్తున్నాడు?

జ: వివరాలు సేకరిస్తున్నారు, ఎక్కడైనా అమ్మాయిని చూచిపెట్టారా?

షేక్ మహమ్మద్ ఖాసిం, కోట.

ప్ర: 'కృష్ణార్జునయుద్ధము'లో 'గుండమ్మ' కథలో హీరో హీరో యిన్లెవరు?

—కొరవ 8 వ పేజీలో

కృష్ణార్జున యుద్ధము : కొన్నిలోపాలు

గత సంచికల్లో శ్రీయుతులు గిడుతూరు గోపాలరావు, 'రసిక'గారలు వ్రాసిన 'శ్రీ కృష్ణార్జున యుద్ధము' విమర్శలను చదివాను. ఆ చిత్రాన్నిగురించి యిద్దరూ వ్రాసిన విషయాలు బాగానేవున్నాయి. అయితే-ఇద్దరూ ఆ చిత్రంలోని మంచిని ఎత్తిచూపించారు. ఆ చిత్రంలో లోపాల కన్నా, మెరుగులే ఎక్కువగా వున్నమాట కూడా వాస్తవమే. అయితే, నిర్మాతయైన శ్రీ కె. వి. రెడ్డిగారి చిత్రంలో లోపాలను కూడా ఎత్తిచూపించటమే నేనిక్కడ చేయదలచుకున్నాను.

'శ్రీకృష్ణార్జునయుద్ధము'చిత్రాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి సుభద్రా పరిణయం. రెండోది గయోపాఖ్యానం. అయితే సుభద్రా పరిణయానికి గయోపాఖ్యానానికి మధ్య చాలా 'హైంలాప్స్' ఉంది. (అసలు 'గయోపాఖ్యానం' భారతగాథ అవునా కాదా అనే మీమాంస ఉంది. కీ. శే. చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు 'గయోపాఖ్యానం' కథను కల్పించి వ్రాశారని అంటారు. ఈ విషయాన్ని పౌరాణిక విమర్శకులకే వదిలేద్దాము.) ఈ 'హైంలాప్స్' కోసం సుభద్రాపరిణయం కాగానే శాంతసమాహనం వృత్తాంతం పెట్టి 'ఇంటర్వెల్' యిచ్చి వెన్నకుడు చాకచక్యంగా తప్పించుకున్నాడు.

చిత్రం ప్రారంభంలో గగనవీధిలో గయుడు కనిపించటం ముందు రాబోయే ఘట్టాలకు సూచనప్రాయంమాత్రమే. ఆ తర్వాత నారదుడు పారిజాతపుష్ప మహాత్మ్యాన్ని చెప్పటం...సత్యభామ అలుకగది ప్రవేశం, శ్రీ కృష్ణుడు సత్యభామ

"శారద"

కాలుదెబ్బతినటం చిత్రానికి అవసరం. పారిజాతాపహరణంకూడా చూపిస్తారేమోనని మొదట అనుమానం వచ్చింది కాని, దర్శకుడు ప్రేక్షకులకు అంతగా విసుగెత్తించదలచుకున్నట్లులేదు. ఈ ఘట్టాలు లేనంతమాత్రాన చిత్రం నడిచి తగ్గటుండేకాని, కథాగమనానికి అడ్డేమీ లేదు. అసలు కథకూ పారిజాతపుష్పం కథకు సంబంధమూలేదు.

తర్వాత కృష్ణార్జునులు యుద్ధానికి తలపడ్డారనితెలిసి కర్ణదుర్యోధనులు సహాయం అందచేస్తామని రావటం హాస్యాస్పదంగా వుంది. ఆ రెండు పాత్రలనూ దర్శకుడు ఎందుకు ప్రవేశపెట్టారో అర్థంకాదు. ఆ పాత్రలు లేనందువల్ల కథాగమనానికి కలిగే నష్టమేమీలేదు. పైగా-ఆ పాత్రలను ప్రవేశపెట్టి, ఆ పాత్రల స్వభావాలకే దర్శకుడు విఘాతం కలిగించారు. కర్ణుడు ధ్యేయం తనతో దీటైన అర్జునుని యుద్ధంలో ఓడించటమే. దుర్యోధనుడు రారాజు. పాండవులంటే యిద్దరికీ ద్వేషం వదేదికాదు. అలాంటి వారిద్దరూ పాండవుల దగ్గరకు రావటం బాగాలేదు. పోనీ పాండవులకు సహాయంచేద్దామనేవద్వారాలంటేఅదీకాదు అక్కడేదో నాటకమాడి, కృష్ణుడుద్దగరకు వెళ్లారు. ఇది మరీ హాస్యాస్పదంగా వుంది. ఈ సంఘటనతో రారాజు దుర్యోధనుడు, సూర్యపుత్రుడు కర్ణునిపాత్రలే దెబ్బతిన్నాయి. అయితే రచయిత ఈ పాత్రలను సృష్టించేటప్పుడు ప్రస్తుత దేశకాల పరిస్థితుల్లో రష్యా, అమెరికాలను దృష్టిలోవుంచుకున్నారేమోననిపించింది. ఈ వ్యాల్పలోపాలను తప్పిస్తే, 'శ్రీకృష్ణార్జున యుద్ధము' కె. వి. రెడ్డి చాకచక్యంగా నిర్మించిన చిత్రం.

— —

నేడే!

మీరు జీవిత భీమా పట్టా తీసుకుందుకు

నాలుగు

కారణాలు -

1. మీరు
2. మీ భార్య
3. మీ పిల్లలు
4. మీ దేశం

అది అత్యావశ్యం. మీకు జీవిత భీమా పట్టా నేడే అవసరం

* మీకు—మీరు బ్రహ్మచారులైతే
* మీకు—మీ భార్యా బిడ్డలకు, మీరు వివాహితులైతే
* మీ దేశానికి—తన రక్షణ కృషికి జీవిత భీమాద్వారా మీ పొదుపులు అవసరం

అనుమానాలకు, ఆలోచనలకు, ఆలస్యానికి, పొసలకు సమయం మించిపోయింది. **నేడే** ఎల్.ఐ.సి. ఏజెంటును కలుసుకోండి. మీ అవసరాలకు తగిన పట్టాను అతడు ఏర్పరుస్తాడు. ఇప్పుడే సంప్రదించండి. ఉజ్వల శ్రేయం—మీకు, మీ కుటుంబానికి, మీ దేశానికి.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

ASP/LIC 95 T6

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

నెల్లూరు జిల్లా
అఫిషియల్ రిశీవరు కోర్టులో
Kanigiri D.M.C. I.P. 1 of 61.

కొండూరి వెంకట్రామయ్య - తండ్రి గురు స్వామిశాస్త్రి - చిరకొమంచ - కనిగిరి తాలూకా —యిన్‌సాల్వెంటు.

పై నెంబరు లో ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఈ ఆఫీసులో దాఖలు చేసియుండు క్రెడిటర్లుబాకీ రుజువుపత్రము లను యే క్రెడిటరుఅయినా ఆక్షేపించే యెడల సదరు క్రెడిటర్లు యీ ఆఫీసులో 18-2-1963 తేది పగలు 2 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

— బి. విశ్వనాథం,
అఫిషియల్ రిశీవరు, నెల్లూరు.

మదనపల్లె డి॥ ము॥ కోర్టులో
O. S. No. 198 of 1961.
E. P. No. 758 of 1962.

యం. చిదంబరయ్యశెట్టి —వాది.
రాజా ముద్దు చిక్కరాయల్ పై. బి. వారు వగయిరాలు —ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీబాకీగాను షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తా॥ స్థిరాస్తిని పై కోర్టువారు 12-3-63 తేది పగలు 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు యేలము వేయబడును.


షెడ్యూలు:-

చిత్తూరు డి॥ పుంగనూరు సబ్ డి॥ కసబా పుంగనూరు తేరువీదిలో [తూ-ప] 150 అడుగులు [ఉ-ద] 142 అడుగులు పుత్తరంతట్టు [తూ-ప] 80 అడుగులు, గార మిద్దె 60 అంకణములు, పై మేడ 12 అంకణములు. నెం. 54/8 రు గల యింటికి చెక్కుబందీ:- [తూ] వాక్సినేటర్ అబ్దుల్లా సాహెబ్ షంషుద్దీన్, మదనపల్లె - ఖాదర్ సాహెబ్ మకానులు [ఉ] మాధవరాజా నగరి [ద] చిక్కతి వెంకటసుబ్బయ్య శెట్టి, డి. లక్ష్మయ్యశెట్టి, యం. కృష్ణాశెట్టి, యం. చిదంబరయ్యశెట్టి వగైరాల మకానులు [ప] యం. పరసయ్యశెట్టి, యం. చిదంబరయ్యశెట్టి, దేవమణి శంకరప్ప వగైరాలు మకానులు. యీ మధ్య సర్కారు పాట రూ. 10,000/- లు.

అందుకు E. C. నెం. 870/62 From 1-6-48 to 15-6-61 వరకు దాఖలు చేయనైనది.

ఇ. సి. దాఖలా ఏదావ తగాదాలులేవు. గాన Free of Encumbrance తో యేలము వేయబోవును.

— ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి-వకీలు.



శ్రీ కలెక్టరు పాదయాత్ర

(5-వ పేజీ తరువాయి)

క్రమణ భారతదేశ పురోగతిని ఏవిధంగా భగ్నపరిచిందో వారు విశదపరచారు. సభలో శ్రీ రామయుగ శివరంగయ్య తల్లిం చెంచుఓబులు చెరి రూ 5; యమ్. జయమ్మ ఒక ఉంగరము; బొటుకు నాగరత్నం ఒక ముక్కుపుడక రక్షణానిధికై కలెక్టరుకు సమర్పించారు.

కలెక్టరుగారు చందలూరు, క్రిస్టియన్ పాలెం, బసిరెడ్డిపల్లె స్కూళ్ల బీద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంచిపెట్టారు. ఆ రాత్రి "చైనాదురాక్రమణ" అను నాటకం గ్రామ సేవకుడు శ్రీ సంజీవరావు పార్టీచే ప్రదర్శింపబడింది. ముండ్లమూరు మిత్రబృందము శ్రీకృష్ణ కర్ణ సంవాదము, పద్యోత్థన మయసభ సీను ప్రదర్శించారు.

18 వ తేది కార్యక్రమం

ఉదయమే కలెక్టరు తన బృందంతో గుడిపాడు బయలుదేరారు. త్రోవలో మల్లవ్పచెరువుపాలి, బట్టువారిపల్లె చేరు కొండగానే ప్రజలు సంతోషంతో ఎదురొచ్చి స్వాగతంయిచ్చారు. పులిం పెద వెంకటయ్య ఇంటికిపోయి వారి స్థితిగతులను స్వయంగా తిలకించారు. హరిజనవాడ వెళ్ళి వారి మంచినీటి యిబ్బందులనుగూర్చి తెలుసుకొన్నారు. హరిజనులు త్రాగుటకు మంచినీటిబావి, ఇండ్లస్థలము రావాలని కలెక్టరుగారిని కోరారు.

అక్కడినుండి తుమ్మెదపాడు చేరారు. సమితిమెంబరు అంకమ్మ తదితరులు స్వాగతమిచ్చారు. శ్రీ నలతమ్మ నరసింహారెడ్డిగారి ఇంటివద్ద అంతా నేలపైకూర్చుని ఎన్నో విషయాలగురించి గ్రామపెద్దలతో చర్చించారు. ఎలిమెంటరీస్కూలు సందర్శించారు. గ్రామమహిళల కోరికననుసరించి వారితో కలసి ఫోటో తీయించుకున్నారు.

తరువాత 10 గం. గంగదేవిపల్లెగ్రామం చేరారు. చందలూరు, బట్టువారిపల్లె, తుమ్మెదలపాడు గ్రామప్రజ సుమారు 200 మంది కలెక్టరుబృందంతో ఈ గ్రామానికివచ్చారు. గ్రామము వెలుపలవున్న వీర్రబ్రహ్మంగారి మఠందర్శించి, రామాలయం దగ్గరకు వెళ్ళారు. గంగదేవిపల్లెప్రజలు త్రాగునీటికి పడే యిబ్బందులు కళ్లారాచూచి అక్కడి "మురికమయమైన" బావినిగూడా తిలకించారు.

12 గంటలకు పెదగుడిపాడు చేరి విశ్రాంతి అనంతరం 4 గంటలకు సమితి ద్రవ్యంతో నిర్మించిన గ్రామరోడ్డుకు వేద మంత్ర పఠన ఘోషమధ్యంగా ప్రారంభోత్సవం జరిపారు. క్రిస్టియన్‌పాలెంవెళ్ళి వారి చర్చి, బావులు తిలకించారు. ఆ పాళెంపెద్ద గుడిమెళ్ల వెంకటయ్య కలెక్టరుగారికి పూలమాలవేసి స్వాగతం ఇచ్చారు. అక్కడనుండి స్కూలును, గ్రామ విష్ణు ఆలయమునకువెళ్ళి సందర్శించారు. పల్లెపు వెంకటమ్మకు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చువిషయం ఆలోచించమని తహశీల్దారు గారికి ఆదేశం యిచ్చారు. త్రోవలో శ్రీ గోపాలుని శేషయ్య, కొండ్ర చౌదయ్య గారల కంపోస్టు ఎరువు గుంటలను, పొరుగున్న ఆముదాలతోటను చూచారు. గ్రామ భజనమండలి, లైబ్రరీ, యూత్ క్లబ్‌లను దర్శించి వారికి గ్రామ స్వయంసేవాదళ ఆశయాలనుగూర్చి వివరించారు.

సాయంత్రం 6 గం. బహిరంగసభలో ఉపన్యసించారు. నెల్లూరు జిల్లా అంతా తిరగటము సాధ్యంకాకపోయినా, కొన్ని గ్రామాలనైనా సందర్శించి, ప్రజల స్థితిగతులు తెలుసుకోవటం తమ ఆశయమని కలెక్టరుఅన్నారు. చైనాయుద్ధపమాదాన్ని గురించి చెబుతూ, ప్రతిగ్రామం స్వయంశక్తి సంపాదించాలని ఉద్బోధించారు.

19 వ తేది కార్యక్రమం

కలెక్టరు పాదయాత్రదళము 8 గం. చినగుడిపాడు బయలుదేరింది. అక్కడి ప్రజల స్వాగతానంతరం, ఎలిమెంటరీ స్కూలు భవనానికి శంకుస్థాపన గావించారు. వీటగుంట పెదనాగభూషణం యింటివద్దనున్న పాడుపడిన బావిని, తరువాత స్కూలును సందర్శించారు. మొదలి శ్రీరామశర్మగారి పందిలోకూర్చొని అక్కడ చేరిన ప్రజలతో వివిధవిషయాలపై చర్చించారు.

10-30 కి దావకొండచేరారు. ప్రజలు, ఎన్. సి. సి. విద్యార్థులు ఆఖండస్వాగతం ఇచ్చారు. రైల్వే ఆవరణలో ఉన్న మహాత్మాగాంధి ప్రతిమకు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలవేసారు. సాయంకాలం సిపాప్రాంతంలో ఇటీవలవరకూ చైనా దురాక్రమణదారులనెదుర్కొను యుద్ధంలో ఆఫీసరుగా పనిచేసి సెలవుపైవచ్చిన శ్రీ మూని బాసుగారింటికివెళ్ళి, వారి భార్యాపిల్లలను చూచి, వారితో ఫోటో తీయించుకొన్నారు. అక్కడ మిలిటరీలో పనిచేస్తున్న ఐరి దేవదానం, బి. రమణమ్మభర్త వర్ల పోయిన వీరయ్య, షేకు ఖాశీం, కొండా అంకయ్యగారల ఇండ్లు సందర్శించారు. మహమ్మదీయులు, హిందువుల స్మశాన భూములనుచూసి, ఆక్రమణలను తొలగింపు ఏర్పాటుచేసిరి. పంచాయతి ఆఫీసుకుపోయి పద్ధులను పరిచయం చేసుకొన్నారు. మాతా శిశురక్షణ కేంద్రము, పెద్ద మఠిదులు, ఆరుబక్కస్కూలు దర్శించారు. మహిళామండలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బంది కల్గించుచున్న రైల్వే పెన్సింగ వెంటవెళ్ళి పరిశీలించారు.

సాయంత్రం బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సభకు 10, 15 మైళ్ళనుండి వేలకొలది ప్రజలువచ్చి హాజరైనారు. పదివేలు చేరిన ఈ సభలో పేలిముద్రవేయు అమాయక పల్లెటూరి ప్రెసిడెంట్లుకూడా తమ ప్రాంతీయ విషయాలను వచ్చీరాని భాషలో మనవిచేసుకొన్నారు. పాదయాత్రామహత్యం ఇలాటివారినిగూడా ఆకర్షించినది.

సిపాయీరుదు మూని బాసు; ఉద్రేకపూరితంగా, చైనా భారతయుద్ధ విశేషాలను గూర్చి ఉపన్యసించారు. సభలో మిస్. కళావతి సైనికులకొరకై పేలిల్ క్లాత్ బహూకరించింది.

కలెక్టరు వెనుకబడిన ఈ ప్రాంతాల పరిస్థితి తనకు బాధను కలిగిస్తున్నదని, అందరంకలసి కృషిచేసి సాధ్యమైనంత అభివృద్ధిని సాధిద్దామని అన్నారు.

★★ పల్లెలు ★★

(5-వ పేజీ తరువాయి)

కలిగితే చదువవలసిన్న 2, 3 వేల గ్రంథాలను బహూకరించగలనని శ్రీ వేదుల వాగ్దానంచేసారు.

• • •

26 తేది రిపబ్లిక్‌దినోత్సవము కావలి కళాశాల, జిల్లాపరిషత్తుహైస్కూలు, సమితి కార్యాలయం, తాలూకాఫీసులలో జరిగింది. 30 తేది హైస్కూలులో మృతవీరుల సంస్మరణకూడా జరిగింది.

సూళ్లూరుపేట వార్తలు

సూళ్లూరుపేటతాలూకా, పంచాయితీల నుండి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ప్రతినిధియెన్నిక 2 తేది జరిగింది. 21 మంది అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో 5 మంది నాయుడుపేట సమితికిచెందిన ప్రెసిడెంట్లు. ఇందులో శ్రీహరికోట రోడ్డున మన్న ప్రాధాన్యం వహించడం గమనార్హం. ఈ సభ్యత్వానికి నలుగురుఅభ్యర్థులు పోటీచేసారు. శ్రీ వేనాటి అరుణాచలంరెడ్డి (వాటంబేడు), శ్రీ సుబ్బులునాయుడు (తొగరాముడి), శ్రీ సుబ్బరాఘవరెడ్డి (తుంబూరు), శ్రీ మానవాలురెడ్డి (రామాపురం) గారలు పోటీచేసిన అభ్యర్థులు. ఇందులో తుంబూరు అభ్యర్థునికి నాయుడుపేటసమితివారు 5 మంది ఓటుచేసారు; రామాపురం ప్రెసిడెంటుకు 3 గ్గురు ఇచ్చారు; శ్రీహరికోట పాతరోడ్డువాదుల అభ్యర్థి శ్రీ అరుణాచలంరెడ్డికి 9, క్రొత్తమార్గవాదులఅభ్యర్థి శ్రీ సుబ్బులు నాయుడుగారికి 2 ఓట్లు వచ్చినవి. వీరి సమితి అధికారఅభ్యర్థి శ్రీ అరుణాచలం రెడ్డిగారే లైబ్రరీఅథారిటీ సభ్యుడుగా ఎన్నికైనారు.

• • •

1 తేది మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు మద్రాసునుండి నెల్లూరు పోతూ ఇచ్చట రహదారి బంగళాలో ముక్కాలు గంటసేపు ఆగారు. సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి, మీజారు ప్రెసిడెంటు శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డిగారలు వారిని కలుసుకొనిరి. వారి సంభాషణలలో శ్రీహరికోట రోడ్డు ప్రస్తావన వచ్చిందని; తొగరాముడి ప్రాంతంనుండి రోడ్డు అవసరమైతే ఆ గ్రామములవారు తమకు ప్రత్యేకంగా రోడ్డు వేయించమని కోరడం న్యాయంగా వుంటుందిగాని, శ్రీహరికోటరోడ్డుకు అడ్డు తగులడం బాగలేదని సలహా చెప్పినట్లు తెలుస్తున్నది.

• • •

సూళ్లూరుపేట టవునులో ఒక్కరికి కలరా తగిలి, హాస్పిటల్లో చేర్చబడి, కోలుకుంటున్నాడు. ఆరోగ్యశాఖ కలరాసూదులు వేస్తున్నారు.

• • •

రిపబ్లిక్‌దినోత్సవం సమితి కార్యాలయంలో జరిగింది. అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి జండా ప్రతిష్ఠాపన గావించారు.

ఒక దళపతినిగూర్చి....

బుచ్చిరెడ్డిపాళెం సమితిలోని ఒక గ్రామంనుండి నియమితుడైన దళాధిపతి కమ్యూనిస్టు అభిమాని అని, సమితివారు ఆతనినెట్లా నిర్ణయించారో ఆశ్చర్యంగా వున్నదని, మాజీకమ్యూనిస్టు, నిరాడంబర ప్రజాసేవకుడైన ఒకవ్యక్తి మాతో వెలిబుచ్చారు. ఇది యదార్థమా? విచారించండి.

బస్సువాడ బస్సు

సుప్రసిద్ధము, పవిత్రమైన ఈ తీర్థ క్షేత్రానికి సోమశిల బస్సు రాత్రిపోయి ప్రొద్దునవస్తుంది. రోడ్డుకలిగి (అద్వాన్నమైనదేననుకోండి!), వలుబుబడిగలిగిన, భూస్వాములు, ధనస్వాములనుగలిగిన కాగొల్లుపాడు, పెనుబల్లి గ్రామాలకు ఈ బస్సు, అందులో ఆ రెండుసింగిల్సు మాత్రమే ఆధారం. కాని ఆ రెండుసింగిల్సు గూడా సక్రమంగా వుండుటలేదు. ఆబస్సు అసలు పోతుందో పోదో, పోతే ఎన్నిగంటలకుపోతుందో ఎవ్వరికీ తెలియదు. ప్రయాణీకులు, స్త్రీలు, పిల్లలు బస్‌స్టాండులో అర్ధరాత్రివరకు పడిగాపులుకాచి వెనుదిరిగి పోవలసివస్తున్నది. ఇది అపాకర్యమేగాదు, బాధాకరమైన విషయంగూడా. పాపం! బస్సువాళ్ళకూ బాధలులేకపోలేదు. అంత పెద్దబస్సు ఆ వెధవరోడ్డులో పోవలసి రావడంవల్ల వచ్చేది రిపేర్లకు సరిపోతున్నట్లున్నది. ఏమైనా ఈ రోడ్డు బాగుపడడం, బస్‌సౌకర్యం నమ్మకంగావుండడం అవసరం. ఇలోగా బస్ పోయేది లేనిది, పోతే ఎన్నిగంటలకుపోయేది బస్‌స్టాండులో ప్రయాణీకులకుతెలిపే సౌకర్యం ఏదైనా వుంటే బాగుంటుంది. —ఒక బాధితుడు.

మేనకూరు పెద్దోలు

డాక్టరు శ్రీ మాలకొండయ్యగారు చెన్నపురిమండి కి మార్చబడిన సందర్భంలో, మిడిల్ స్కూలు హెడ్మాస్టరు శ్రీ యు. దలపతి అధ్యక్షతన గ్రామప్రజలు వీడ్కోలు సన్మానం జరిపారు. ఉపాధ్యాయులు విందుతో వారిని గౌరవించారు. శ్రీ జి. వీరాస్వామయ్య వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

—వి. పరంధామయ్య

పంటలకు పత్తే చీడలు-తెగుళ్ళను
అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల-తెగుళ్లమందులను వాడండి
డి. డి. టి. బి. హెచ్. సి., ఎండ్రిన్, ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్ మలాథియాన్, థియోయాన్, రాగి మిశ్రమములు, గంధకములకు సంబంధించినవి ఔషధ ప్రయోగాలకు ఈ క్రిందివారితో సంప్రదించండి.
ది మైసూర్ ఇన్‌సెక్టి సైడ్స్ కంపెనీ,
31-ఏ, నార్తుబీచ్‌రోడ్ – మద్రాసు-1.

ఆకలి యిందగించుటలో ...
జమ్మివారి లివర్‌క్యూర్
పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖ

(3 వ పేజీ తరువాయి)

కార వార్తలు, పత్రికల ఊహాగానాలు, కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో మాట్లాడి వచ్చామన్నవారి ప్రకటన బాతవ్వ, ఆ ఫ్యాక్టరీ భవిష్యత్తు గురించిగాని, అసలు ఫ్యాక్టరీ నడిపితే దానిని హైదరాబాదు లోనే నిర్మిస్తారా లేక ఇంకోచోటుకు తరలిస్తారా అన్న విషయంగురించి అధికార పూర్వకమయిన ప్రకటనచేయడానికి కేంద్రము శ్రద్ధవహించలేదు.

ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టు యథాతథంగా ఉంటుందా, లేక వ్యక్తిచెప్పబడుతుందా లేక ప్రాజెక్టు ప్రణాళికలో ముఖ్యమయిన మార్పులు జరిగిన తర్వాత కొనసాగించబడుతుందా అన్న విషయాలు జటిల్లవేడియా వెడుతున్న అధికార ప్రతినిధివర్గం జరిపే సంభాషణల పర్యవసానంమీద ఆధారపడి వుంటుంది.

ఆంధ్రప్రదేశంలో నెలకొల్ప తలపెట్టిన ప్రభుత్వరంగం భారీపరిశ్రమ నిర్మాణపు పని తాత్కాలికంగానైనా నిలిచిపోయిందనీ, దాని భవిష్యత్తు అనిశ్చయంగా ఉన్న దన్న ఆందోళన ఈ రాష్ట్రంలో తప్పదు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమం సాగేటట్లు నిశ్చయమయితే అది యిక్కడ నుండి తరలించే ప్రమాదం లేకుండా నిరోధించడానికి ఏం చేయాలన్నదే ప్రశ్న. ప్రధానమంత్రి యీ విషయంలో జోక్యం కలిగించుకునేటట్లు మనం చేయ గలగడం ఒక్కటే తరుణోపాయంగా కనిపిస్తున్నది.

రక్షణ కార్యకలాపాలు యథావిధిగా సాగాలి

కొలంబో సమావేశ ప్రతిపాదనలను భారత దేశం ఆమోదించడం, చైనా "పూర్తిగా" ఆమోదించక పోవడం వల్ల దేశంలో అత్యవసర పరిస్థితి కొంతకాలం పాటు లేదా కొన్నేళ్లపాటు కొనసాగక తప్పదని ఇప్పుడు స్పష్టపడింది. భారత దేశం చైనాతో సంభాషణలకు సిద్ధపడటానికి ముందు చైనా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించాలని భారత దేశం ముందు షరతు విధించినదని మనకు తెలుసు.

చైనా తిరిగి దాడులు ప్రారంభించే ప్రమాదమున్నదనీ, అందుకు మనం సంసిద్ధంగాఉండాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విస్పష్టమయిన హెచ్చరిక చేశారు. అందు మన రక్షణ సన్నాహాలు ఎక్కువ శక్తివంతంగా నిర్వహించాలి. దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ రక్షణకృషి చురుకుగా కొనసాగడానికి అవసరమయిన చర్యలన్నీ తీసుకోవాలి. సంఘర్షణ ప్రాంతానికి మన రాష్ట్రం దూరంగా ఉన్నంతమాత్రాన మనం ఏమరుపాటుతో ఉండరాదు.

* * *

క్రిందటి వార్తాలేఖ విడుదల తర్వాత అంధ్రలోని- తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం జిల్లాలు రక్షణనిధి విరాళాల సేకరణలో బాగా ముందంజ వేసిన శుభవార్త వచ్చింది. తూర్పుగోదావరి జిల్లా ఇప్పుడు అగ్రస్థానాన్ని అలంకరించింది. పశ్చిమగోదావరి ద్వితీయస్థానం సంపాదించింది. మొత్తం వసూళ్లు ఇప్పుడు మూడుకోట్ల రూపాయలు మించాయి. నిధి సేకరణ లక్ష్యాన్ని-రు. 3½ కోట్లు-వచ్చే కొంది రోజులలో సాధించగలం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జిల్లాలలో పర్యటించి రక్షణనిధి విరాళాల సేకరణకు విశేష ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు.

విరాళాల సేకరణ కేమి, రక్షణకృషి ఇతర అంశాల విషయంలోనేమి ప్రతిపక్షాలు ఏమీచేస్తున్నాయన్న ప్రశ్న తిరిగిఉదయిస్తున్నది. ఈ కార్యకలాపాలను విజయవంతం చేయడం అధికారపక్షం బాధ్యతమాత్రమే అయినట్లూ, విమర్శించడం, తప్పులు పట్టడం ప్రతిపక్షాల పనిఅయినట్లూ కనిపిస్తున్నది. కాంగ్రెస్‌పార్టీ ఇతరపక్షాల సహాయ సహకారాలు కోరకపోవడం ఇందుకు కారణమా? లేక దేశాన్ని రక్షించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదిమాత్రమే అని ప్రతిపక్షాలు భావిస్తున్నాయా?

దేశరక్షణ బాధ్యత ఏపక్ష పక్షానిదీ, లేక ఒకవర్గ ప్రజలదీగాదు. ఏ ఇతర ప్రజాస్వామిక దేశంలోనైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, జాతీయ భద్రతకు ప్రమాదం వాటిల్లినపుడు, అన్ని పార్టీలవారు కలిసి ప్రజలలో ధైర్యసాహసాలు పెంపొందించడానికి సమిష్టిగా కృషిచేస్తారు. ఈనాడు మనదేశంలో అత్యవసర పరిస్థితి దేశవ్యాప్తంగా ఏర్పడినా, అట్టి వాంఛనీయ ఫలితాలు సిద్ధించలేదు. ప్రభుత్వపక్ష విధానాలను వ్యవహారాన్నంతనూ ప్రతిపక్షాలు అంగీకరించకపోయినా, రక్షణకృషి విషయంలో ప్రతిపక్షాల సహాయ సహకారాలను కోరవలసిన బాధ్యత కాంగ్రెసు పక్షానిది, అట్టి సహకారం ఇవ్వడం ప్రతిపక్షాలది అనే విషయం విస్మరించరాదు.

వాలంటీర్ దళాల పని సమన్వయపరచాలి

గ్రామ వలంటీరు దళానికి జనవరి 26 తేదిన రాష్ట్రం అంతటా ప్రారంభోత్సవం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ వలంటీరు దళంలో చేరినవారికి తమ విధిబాధ్యతలు అర్థం అయ్యేట్లు చేయడానికి, వారి నిమిత్తం సముచితమైన కార్యక్రమాలు రూపొందించడానికీ పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలసభ్యులూ, ప్రభుత్వోద్యోగులూ తగిన జాగ్రత్త తీసుకున్నారనుకొంటాం. అప్పుడీ కార్యక్రమం ఏర్పాటులో పెట్టబడిన శ్రమకు, డబ్బుకు ఫలితాలు ఉంటాయి.

వివిధ గ్రామాలలోనూ లేక కొన్ని గ్రామాలకు కలిపి దళపతులకు అంటే వలంటీరుదళ నాయకులకు శిక్షణఇవ్వడం యీ కార్యక్రమంలోని తొలి అంశం. ఈ నాయకులు విద్యావంతులూ, అనుభవజ్ఞులూ అయి, క్రమశిక్షణతో తాము వ్యవహరించడమేగాక వారి క్రింద గల సిబ్బందికి క్రమశిక్షణ అలవరచగలిగిన వారుగా ఉండాలి. ఈ దళపతులు ఇతర సభ్యులకు కవాతు, మార్చింగులోనూ, ఇచ్చిన ఆదేశాలను నిర్వహించడంలోనూ శిక్షణ నివ్వవలసి వున్నది. శిక్షణానంతరం, వ్యవసాయ పనులలో రైతులకు తోడ్పాటు, చిన్నతరహా నీటివసరుల బాగు చేత, సాంఘిక, వయోజన విద్యాభివృద్ధి, గ్రామ పారిశుధ్యం, తదితర కార్యకలాపాలలో సమితులలో విస్తరణాధికారవర్గంతో పాటు వారు కృషిచేయాలి.

ఆ బాధ్యతలన్నింటిలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా పంటరాబడి హెచ్చింపు, గ్రామ పరిశ్రమల సంస్థాపన, నిర్వహణలు, వయోజన సామూహిక విద్యల అభివృద్ధి ఎంతో ముఖ్యమయినవి. శీతల మయిన యీశాన్య సరిహద్దు ప్రాంతం, లడక్‌లలో ఉన్న మన జవాన్లకు ముఖ్యంగా కావలసిన దుస్తులు తయారుచేయడానికీ, ఉన్ని స్వెట్టర్లు, సాక్సులు అల్లడానికీ, చెడిపోకుండా దీర్ఘకాలం నిలవవుండే ఆహార వస్తువుల మొదలయినవాటి తయారీకి గ్రామ స్త్రీలను సమీకరించడంకూడా ముఖ్యమే.

వలంటీరు దళ సభ్యులకు ఆ విధులు అప్పగించిన తర్వాత, సమితుల స్థాయిలో వివిధ గ్రామాలలో వలంటీరు దళాలు నిర్వహించే కృషిని, జిల్లా స్థాయిలో వివిధ సమితులలో జరిగేకృషినీ సమన్వయ పరచాలి. ఇందుకు పంచాయతీరాజ్య సంస్థలకు వ్యవస్థీకరణ విషయంలో విశేషమయిన బాధకత్వం, నేర్పరితనం అవసరం. అంతేకాదు, దేశరక్షణకృషి అనే ఉమ్మడి బాధ్యతను నిర్వహించడానికి ఆ సంస్థలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. ఈ కార్యక్రమం ఎంతవరకూ జయప్రదంగా మన రాష్ట్రంలో నిర్వహించబడుతున్నదీ ప్రజలకు తెలియచెప్పడంకూడా చాలా అవసరమే.

వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాజేంద్ర నగర్‌లో నెలకొల్ప తలపెట్టిన వ్యవసాయ విశ్వవిద్యాలయాన్నికూడ చతుర్థ ప్రణాళికవరకూ నిలిపివేయాలన్న నిర్ణయం యీ రాష్ట్రానికి ఆశాభంగం కలిగించింది. ఐతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన బిల్లును చట్టం చేయడానికి నిర్ణయించడం హర్షదాయకం. కేంద్రంనుంచి కోటి ఇరవైయ్యారు లక్షల రూపాయలు గ్రాంటుతో నిమిత్తంలేకుండా ఆ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని మనం నెలకొల్పగలిగితే ఎంతోమంచిది. లేక కొంతమొత్తాన్నయినా రాష్ట్ర ప్రభుత్వం స్వంత నిధుల నుంచి యివ్వగలిగితే, మిగిలిన లోటును ప్రజల విరాళాల ద్వారా భర్తీచేయడానికి ప్రజలను ప్రోత్సహించవచ్చును.

వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పరిశ్రమ. అయితే రాష్ట్రంలో వ్యవసాయ విద్య రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం నిర్వహించే పాత్ర వహించగలిగేటంతగా విస్తరించలేదు. మన రాష్ట్రంలో శాస్త్రీయ వ్యవసాయానికి ఎంతో అవకాశం ఉన్నది. అట్టి వ్యవసాయ విద్య మనరైతులకూ, వారి బిడ్డలకూ ఎంతో ప్రయోజనం కలిగించగలదు. ఈ విషయాలను రైతాంగానికి తెలియచెప్పితే స్తోమతగల భూస్వాములు విరాళాలు ఇవ్వడానికి తప్పకుండా ముందుకు వస్తారు. పశ్చిమదేశాలలో అట్టి అనేక వ్యక్తిక సంస్థలు, వాటివల్ల ప్రయోజనాలు పొందేవారి ధనసహాయంతో నిర్మించబడ్డాయి. మన ప్రజలలోకూడ అట్టి సహాయకభావాన్ని పెంపొందించాలి.

ఆ విధంగా ప్రజల సహాయం లభించిన పక్షంలో కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకుని, ఏండ్లతరబడి వేచి వుండవలసిన అవసరం లేకుండా, వెంటనే అందుకు అవసరమైన గ్రాంట్లు మంజూరు చేయడానికి అవకాశం రావచ్చు. ఇంతకంటె తక్కువ ముఖ్యమైన ప్రాజెక్టులకూ, ఇతర వాటికీ కోట్లకుకోట్లు ఖర్చుపెడుతున్నప్పుడు ఈ విశ్వవిద్యాలయానికి అవసరమయిన రెండుకోట్లు మించని మొత్తం కేంద్రానికి లెక్కలోనిదికాదు.

నాయుడుపేట పంచాయతీ

(5-వ పేజీ తరువాయి)

త్సవం జరిపారు. కోటసమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏ. సి., నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ పి. శంకరయ్యగారల రూపపటాలను పంచాయతీభవనంలో ఆవిష్కరించారు. పిమ్మట శ్రీ పి. సి. స్వర్ణముఖి నదీతీరంలో ఆంజనేయస్వామి దిన సేవించి, మంచినీటి సరఫరా స్కీముకు శంకుస్థాపన జరిపారు.

తర్వాత శ్రీ వసుపులేటి సిద్ధయ్య నాయుడుగారి అధ్యక్షతన సభజరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శంకరయ్య మంత్రికి స్వాగతపత్రం సమర్పిస్తూ గంధ పేరుంత వస్తులవంటి దోమలబాధవల్ల కలిగే రోగాలనుండి నాయుడుపేట పౌరులకు రక్షణ కల్పించుటకు మురుగునీటి వసతి కాన్ని తక్షణం అమలుజరుప వలసిందనీ, ఆస్పత్రిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని లేడీడాక్టరును నియమించి, ప్రసూతి కేంద్రము స్థాపించాలనీ, బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ, మంత్రులలో సహా అందరికీ ఆరోగ్యాన్ని కల్గిస్తున్న రెవల్ వ్యాసింగువద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మించుటకు కృషిచేయవలసిందని విజ్ఞప్తి చేసారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, ఆనం సంజీవరెడ్డిగారలు అభివృద్ధి కార్యాల విషయంలో అత్యంతానక్తిని, శ్రద్ధను ప్రదర్శిస్తున్న పంచాయతీ అధ్యక్షులు శ్రీ శంకరయ్యను అభినందించారు. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సోమశిల రానిదే నెల్లూరు జిల్లాకు ముక్తిలేదని, దానికి మంత్రి కృషి చేయాలని కోరారు. శాసనసభ్యుడు శ్రీ మేర్లపాక మునుస్వామి, బి. డి. ఓ. శ్రీ దరియాఖాన్ గారలుగూడా ఉపన్యసించారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ అభివృద్ధిపథకాల నిర్వహణలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ. శంకరయ్య కృషి ప్రశంసనీయమని, పి టి లో జిల్లాలోని పంచాయతీలన్నిటిలో నాయుడుపేట అగ్రస్థానం వహించడం ముదావహమని శ్లాఘించారు. నెల్లూరు థర్మల్ స్టేషనులో 30 మెగావాట్ల జనరేటర్‌సెట్ నిర్మాణం పని పూర్తిఅయ్యేవరకు జిల్లాలో క్రొత్తగా వ్యవసాయానికితప్ప, మరిదేనికి విద్యుచ్ఛక్తి సరఫరా లభించదన్నారు.

మంత్రి నాయుడుపేటకు రాగానే వారికి పన్నీరు పూలమాలతో స్వాగతమిచ్చిన చెంచేటి భారతి (6 సం.) తన రెండు బంగారు చెవిరింగులను రక్షణనిధికి సమర్పించింది. టీచరు శ్రీ గరిక వెంకయ్య, కోఆపరేటివ్ బ్యాంకు ఇన్‌స్పెక్టరు శ్రీ యం. కస్తూరిరెడ్డి చెరి ఒక ఉంగరాన్ని, శ్రీ మండా సుబ్బయ్య తన చేతిగడియారాన్ని దేశరక్షణకు మంత్రిగారిద్వారా బహూకరించారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఆరోజు రాత్రి ప్రజల నివేదికలను ఒక్కొక్కదానిని తీసుకుంటూ, వెంటనే అధికార్లతో చర్చిస్తూ, సూటిగా జవాబిస్తూ, వచ్చినవారిని ఎంతో సంతృప్తిపరచారు. రాత్రి సినిమాహాలు యజమానులు శ్రీ మల్లెమాల వెంకట రామనరెడ్డి, జి. వెంకురెడ్డిగారలు శ్రీ ఏ.సి. గారిపార్థం బాలీవక్తన వింపచేసారు.

—మా.గూ.వి.

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

O. P. No. 2 of 1963

నల్లమిల్లి వెంకటరెడ్డి వగైరాలు మైనర్లు అయినందున గార్డియను తండ్రి సూర్యారెడ్డి వగైరాలు —పిటీషనర్లు.

సత్తి గొల్లారెడ్డి —రెస్పాండెంట్లు.

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తా॥ రామవరం గ్రామకాపురస్తురాలు లేట్ సత్తి మంగాయమ్మగారి తా॥ Life Insurance Corporation Of India లో నె 12901692 కు గల జీవితభీమా సొమ్ములు రూ. 3042-00లు సదరు మంగాయమ్మకు వారసులు అయిన పిటీషనర్లు వసూలు పొందుటకు వారసత్వపు సర్టిఫికేటు యివ్వవలసినదిగా పిటీషనర్లు పైకోర్టువారికి పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. ఇందు విషయమై ఆక్షేపణలుగలవారు పై కోర్టువారియందు 28-2-63 తేదిన హాజరయి మనవి చేసుకోవలయును.

—డి. ప్రభాకరమూర్తి. పి॥ వకీలు.

కావలి సబ్ కోర్టులో

O. S. No. 56 of 1962.

తుమ్మల పెదనాగమ్మ —వాదులు.

బాగం రామరెడ్డివగైరాలు—ప్రతివాదులు

(4) అన్నవరపు కొండమ్మ (5) మార్తల పోలమ్మ (6) కాకినూరు నాగమ్మఅను వారలకు:- యీనెంబరున వాదులు సి వగైరాలమీద దావా చేసినందుకు పై కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం 2-3-1963 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక ఆ రోజు పగలు 10 గంటలకు మీరు గం ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—వసుమర్తి సత్యనారాయణ, వాదుల అడ్వొకేటు.

యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 336 of 1955.

E. P. No. 445 of 1962.

కుసుమంచి అయ్యన్న ఆనే అయ్యవారు —వాది.

పడమట గంగరాజు వగైరాలు —ప్రతివాదులు.

పై నెంబరులో యీ దిగువ షెడ్యూలు స్థిరాస్తులు 25-2-63 తేదిన యాలము వేయబడును.

— షెడ్యూలు —

యెలమంచిలి సబ్ డి॥ సర్వసిద్ధిగ్రామం తాలూకు రాజవీధికి ఉత్తరశ్రేణిని గల యిల్లు–నివేశనం వివరము:-

1-వప్రతి:- తూర్పుశ్రేణినిగల [తూ-ప] గ. 16 లు [ఉ-ద] గ. 64 లు కొల్తలు గల దాని హద్దులు:- [తూ] పడమట చిన బాపన్నగారి కాళీనివేశనం [ద] వీధి [ప] చిన్నవీధి [ఉ] సర్వే నె 66 రు తీరాయితీ. యీమధ్యగల దాబా పెంకుటిల్లులో ప్రతివాదులకు హక్కు గల 9/20 వంతు నమిష్టి. కోర్టువిలువ రూ. 4000/- లు.

2-వ ప్రతి:- పడమట శ్రేణినిగల [తూ-ప] గ. 32 లు [ఉ-ద] గ. 21 లు కొల్తలుగల దానికి హద్దులు:- [తూ] చిన్నవీధి [ద] పాన్నముకొట్టు–ఖాళీస్థలం [ప] గొన్నాబత్తుల సంజీవి. గ. వి. మెట్లు [ఉ] పడమట చినబాపన్నగారి ఖాళీస్థలం. యీ మధ్యగల పశువులదొడ్డిలో ప్రతివాది తాలూకు 9/20 వంతు సమిష్టి. కోర్టువిలువ రూ. 1000/- లు.

3-వ ప్రతి:- ఉత్తర శ్రేణిని [తూ-ప] గ. 16 లు [ఉ-ద] గ. 46 లు కొల్తలు గల దానివివరం:- [తూ] ప్రతివాదులు తాలూకున్నూ - పడమట కృష్ణమూర్తిగారి తాలూకున్నూ దొడ్డిపెరడు [ద] ప్రతివాదుల తాలూకు యిల్లు–ఖాళీస్థలం–నూతి సైతంగా [ప] చిన్నవీధి [ఉ] గొన్నాబత్తుల సంజీవి గ. వి. భూమి. యీ మధ్య గల గడ్డివేట్ల స్థలంలో ప్రతివాదుల తాలూకు సమిష్టి 9/20 వంతు కోర్టువిలువ రూ. 1000/- లు.

4-వప్రతి:-పశ్చిమశ్రేణినిగల [తూ-ప] గ. 13 లు [ఉ-ద] గ. 6¾ లు: [తూ] చిన్నవీధి [ద] పడమట కృష్ణమూర్తిగారి ధాన్యంకొట్లు–నివేశనం [ప] సాక సత్యనారాయణగారి నివేశనం [ఉ] ప్రతివాదుల తాలూకు పశువులదొడ్డి. యీ మధ్యగల ధాన్యంకొట్లు–పెంకుటిల్లులో ప్రతివాదుల తాలూకు 9/20 వంతు సమిష్టి కోర్టువిలువ రూ. 1000/- లు.

యీఆస్తులు అన్నీ 4-11-1955 తేది పడమట భోగరాజు అనే అమ్మాజమ్మగారి పేర ప్రతివాదులు రూ. 2000/- లకు వ్రాసిన రిజిష్టరు అయివేజు తనఖా పత్రం నామకా గాని లోబడి యున్నవి. మరే బాధ్యత లేదు. కూవ్వన, ద్వారబంధములతో సహా తము యాలము కాగలదు.

—పి. వి. సుబ్బారావు, వాది అడ్వొకేటు.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ. పి. నె 2/1959.

ర్వంగి వెంగయ్య (తండ్రి) గురవయ్య - బొకలకొండ - ఉదయగిరి తాలూకా —యిన్‌సాల్వెంటు.

పై నెంబరు యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు యీ ఆఫీసులో దాఖలుచేసియుండు క్రెడిటర్లకూ డివిడెండు చెల్లింపును గురించి యే క్రెడిటర్లైనా ఆక్షేపించేదియుంటే సదరు క్రెడిటర్లు ఈ ఆఫీసులో 18-2-63 తేదిన పగలు 2 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును

—బి. విశ్వనాథం, అఫిషియల్‌రిసీవరు, నెల్లూరు.

ఒక సుబ్బారెడ్డి పట్టుదల, ఇంకొక సుబ్బారెడ్డి దాతృత్వంతో పెద్దాస్పత్రి భవనాలకు పునాది

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది వివరించారు. తిరుపతి వ్యవసాయ కళాశాలకు రూపాయి పేరు పెట్టే షరతుతో 2 లక్షలు విరాళమిచ్చే విషయం మంత్రివర్గం ముందుకురాగా, ఎవరో బయటవారికి స్వల్పమొత్తానికి పేరుపొందే అవకాశమిచ్చేబదులు, స్వరాష్ట్రీయునికే ఆ అవకాశాన్ని కల్పించే పుద్దేశ్యంతో తాను ఆ విషయాన్ని మంత్రివర్గంలో వాయిదా వేయించి, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డితో ఆ విషయం ప్రస్తావించాననీ; తిరుపతిలో యిచ్చేవారు చాలామంది వున్నారని, తాను నెల్లూరు ఆస్పత్రికైతే యివ్వగలనని శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి చెప్పారని శ్రీ పి. సి. అన్నారు.

వాగ్దానం తప్పేవారుగాదు

శ్రీ పి. సి. తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, దొడ్ల సుబ్బారెడ్డి నెల్లూరు ఆస్పత్రికి వాగ్దానంచేసినా ముఖ్యమంత్రికి మన వాగ్దానాలమీద సందేహమనీ; పాలిటెక్నిక్‌కు చేసిన 2 లక్షల వాగ్దానాన్ని చెల్లించలేదని, ఇదికూడా అంతేనని వారు సందేహించారని చెప్పారు. పాలిటెక్నిక్ విషయం వేరేననీ, దానికి మొదట 2 లక్షలు యిస్తామన్నది నిజమేననీ, డబ్బు ఎప్పుడు కట్టవలెనో తెలుపవలసిందిగా పెద్దలైనారు నీలరాఘవరెడ్డిగారు వ్రాస్తే అప్పటిమంత్రి (అప్పుడు విద్యామంత్రి పట్టాభిరామారావుగారు) జవాబే చెప్పలేదని, అప్పటిమంత్రికి నెల్లూరులో పాలిటెక్నిక్ నెలకొల్పేది ఇష్టంలేదని, అందువల్ల జవాబివ్వలేదని, ఆ కోపంతో దాతలు తమ వాగ్దానాలు చెల్లించలేదని; ఇప్పుడైనా సద్వినియోగ మయ్యేట్టుంటే యిచ్చుటకు వారు సిద్ధంగావున్నారని అన్నారు. శ్రీ గోపాలరెడ్డిగారు వున్నారు కాబట్టి, మనకు పాలిటెక్నిక్ ఢిల్లీనుండి వచ్చిందిగాని, అప్పటి మంత్రివర్గం యిచ్చిందికాదని శ్రీ పి. సి. అన్నారు.

వాగ్దానం చెల్లించని దాతలలో యింకొకరి మరొకకారణంగూడా వున్నదని, జానకీ అన్నతికి తనతల్లిపేరు పెట్టే షరతుతో ఆ హాస్పిటల్లో ఒకవార్డు కట్టించునట్లు వాగ్దానంచేశారని (శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారని శ్రీ పి. సి. భావం), తాము (మునిసిపాలిటీ) ఆ హాస్పిటలును ప్రభుత్వానికి ఆ షరతుతోనే స్వాధీనంచేశామని, కాని ప్రభుత్వం అది నెరవేర్చలేదని, దానితో వార్డు నిర్మాణం ఆపివేశారని, నిర్మాణం పూర్తిచేసి ప్రభుత్వం కోరింది తప్పు అని చెప్పివుంటే బాగుండేదని; ప్రభుత్వం ఆ షరతును అమలు పరచకుండటంలో ఏదో పొరపాటు వుంటుందని, తాను ఆ రికార్డులంతా తెప్పించిచూచి, ఏదో చేస్తామని శ్రీ పి. సి. అన్నారు.

400 పడకలు చేసుకోవాలి

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు 3 లక్షలిచ్చినా, శ్రీ తిక్కవరపు రామరెడ్డి, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారలుగూడా చీఫ్ మిద శ్రద్ధపెట్టి, టి. బి. హాస్పిటల్ వరకే దీనిని అభివృద్ధి చేయాలని; దీనిని 400 పడకల ఆస్పత్రిగానైనా చేసుకోవాలని, వారిరువురు అనుకుంటే యిది పెద్దపనిగాదని; సొసైటీస్ విషయంలో యింకా ఎక్కువ అంక్షలు రావోతున్నవని; అవి వచ్చేలోగా యిటువంటి దాన ధర్మాలుచేయుటం మంచిదనిశ్రీపి.సి.ధనవంతులకునచ్చచెప్పారు. శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి మరొక లక్షగూడా యిస్తారని ఆశిస్తున్నానన్నారు. తాను మరొక యిరువురు దాతలనుగూడా కోరా

నని, కాని వారు ఈ సభలో ప్రకటించవద్దని చెప్పారని; మొఖాలుచూస్తే ప్రకటిస్తాననికాబోలు వారు ఈ సభకు రాలేదని; ఈరోజు గాకపోయినా రేపు పత్రికలలోనైనా వారు తమ విరాళాలను ప్రకటించాలని శ్రీ పి. సి. కోరారు.

బలరామరెడ్డి

వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామరెడ్డి మాట్లాడుతూ, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ఔదార్యాన్ని నెల్లూరుజిల్లా ప్రజలు మరచిపోగూడదన్నారు. ధనవంతులు తమ ధనానికి ధర్మకర్తలు మాత్రమే నన్న గాంధీజీ సూక్తిని సంపూర్ణంగా రుజువు చేసినవ్యక్తి శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారన్నారు. ఇది వైద్యకళాశాలయ్యే అవకాశమున్న దేమోననికూడా అన్నారు.

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తన సహజమైన ధోరణిలో సూటిగా, పోటుగా, ఘాటుగా ఉపన్యాసం సాగించారు. ముందే వాగ్దానం చెల్లించిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారిచ్చింది నిజమైన లక్షలని, చేసిన వాగ్దానాలు తప్పకోడానికి కారణాలు వెతకకూడదని, పేరు పెట్టటం జరుగకపోవడం వాగ్దానం తప్పడానికి కారణం కారాదని అన్నారు. శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానంటూ, వారు యింకా లక్షలు సంపాదించాలని, ఎక్కువగా దానాలు చేయాలని కోరారు.

ధనికులంటే ద్వేషం

"నాకు ధనికులంటే అంత అభిమానంలేదు. వారంటే నాకు ఒక రకమైన ద్వేషం, ఈర్ష్య, అసూయ. వారిలో హృదయం తక్కువగా వుంటుందేమోనని నా అనుమానం." అని ముందు వరుసలోని సంపన్నులనుచూస్తూ శ్రీ సంజీవరెడ్డి సూటిగా పొడిచారు.

ఆలూలేదు, చూలూలేదు

హాస్పిటలుకు స్థాయి వేస్తుండగానే, అనం సంజీవరెడ్డి, వైద్యకళాశాలను కోరడం ఆలూలేదు చూలూలేదన్నట్లుగా వున్నదన్నారు. వైద్యకళాశాలకు 80 లక్షలు రావాలని, దానిని సాధించగలిగితే తాను సంతోషిస్తానని, 'సంజీవి' కోర్కె కొంతకాలానికైనా సాధ్యమవుతుందేమోనన్నారు. ప్రభుత్వం చేస్తుందని అనుకోవద్దని, దానికి ప్రజలు పూనుకుంటే, 3, 4 ఏండ్ల తర్వాత అది సాధ్యం కావచ్చునని కూడా అన్నారు.

ఇంకో వైద్యకళాశాల కావాలంటే జనాభా కోటి పెరగాలె!

లక్ష్మణస్వామి మొదలియార్ సంఘం 50 లక్షల జనాభాకు ఒక వైద్యకళాశాల వుండాలని సూచించిందనీ; 7కోట్ల జనాభాగల ఉత్తరప్రదేశ్‌లో మూడో నాలుగో వైద్యకళాశాలలుండగా, 3½కోట్ల జనాభాగల మనకు 8 వున్నవనీ; జనసంఖ్య ఇంకొక కోటి పెరిగితేతప్ప మనకు మరొక కళాశాలకు అవకాశం లేదని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు. పదేళ్ళవరకు మరొక మెడికల్ కాలేజీని స్థాపించడం ప్రభుత్వానికి సాధ్యంగాదనికూడా వారన్నారు. వున్నవాటిలో శిక్షణపొందే డాక్టర్లను వినియోగించేదే సమస్య అని, ఇతర రాష్ట్రాలకు పంపవలసివుంటుందని వారన్నారు.

నాకు ఇష్టమైన స్కీములు తప్పిపోయినవి

23 లక్షల జనాభాగల శ్రీకాకుళంలో కాలూకాలన్నిటికీ జిల్లాఆస్పత్రిగా పనిచేస్తున్నదని, నెల్లూరులో భవనాలులేకపోయినా హాస్పిటలుకు అవసరమైన అన్నిహంగులు వున్నవనీ; శ్రీకాకుళానికి హెడ్‌క్వార్టరు ఆస్పత్రి అవసరమని; నెల్లూరుకు బలవంతంగా తీసుకొనివస్తే తాను వద్దాననీ; శ్రీకాకుళంలో తనకుతానై శంకుస్థాపన చేశాననీ; కాని దానికి డబ్బు లేదనీ; మూడవ ప్రణాళిక తయారుచేసేటప్పుడు తాను లేననీ; అందువల్ల శ్రీకాకుళం ఆస్పత్రివంటి తనకు అభిమానపాత్రమైన అనేక విషయాలు తప్పిపోయినవని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

కరీంనగరంజిల్లాలో ఆస్పత్రికి స్థలంసేకరించడమే పెద్ద త్యాగం చూపినట్లయినదన్నారు. అదిలాబాద్‌లో అద్దెకొంపలో వున్నట్లున్నదన్నారు. మెదక్‌లో లేకపోయినా, వారికి అంత అవసరం కనబడదన్నారు.

పొడవుజుట్లు కత్తిరిస్తాం

రెండవప్రణాళికలో లేనిస్కీములను చేర్చినందువల్ల ప్రమాదంవచ్చిందని, అందువల్ల ఇతరస్కీములలో కత్తిరింపు చేయవలసివస్తున్నదని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు. ఆ కారణంవల్లనే పన్నులు పెంచక తప్పిందికాదన్నారు. పూలమాలలంటే సరదాపోయిందని, వున్నదానికి నాలుగు పనులుజేసిపోదామనేదే నేడు తమ అభిలాష అని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు. శిస్తు హెచ్చింపు విషయంలోపేదలకు,ధనికులకు ఒకేరకంగా పన్నులు విధించడంపై ప్రతిపక్షాలుచేసిన వాదనలో పసలేకపోలేదని, డబ్బులేక అవిధంగాచేశామని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు. "ఎంతోసేపటికి లేనివారిని లోమికే నిమిషవస్తుంది? అందువల్లనే ఈసారి వున్నవాళ్లని పట్టుకోవాలనిఅని. పొడవుగా వున్న(ధనికుల) జుట్లు కొద్దికొద్దిగా కత్తిరించాలనిచూస్తున్నాం" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ప్రజలనుండి ఒత్తిడి రావాల

సామ్యవాదం సామ్యవాదం అని ఉపన్యాసాలు చెప్పిచెప్పి విసుగెత్తిపోయామని, అందులో ఒక్కఅడుగుగూడా ముందుకు పోలేదని, సమాజంలో హెచ్చుతగ్గులు తగ్గించాలని కాంగ్రెస్‌అధ్యక్షుడుగా ఎన్నికప్రణాళికలో ఒకవాక్యం తాను బలవంతంగా చేర్పించాననీ, అది ఆచరణలోకి యెప్పుడొస్తుందా అని ఆలోచిస్తున్నాననీ, దానికి ప్రజలనుండి ఒత్తిడి, ఆందోళన రావాలని, వారిమాట ముందు కొంత బలహీనంగావున్నా, ఆశ్చర్యం నిదానంగా పెద్దదవుతుందని, కాంగ్రెస్ తన విధానాన్ని అమలుజరుపుటకుగూడా ఒత్తిడి లేకుండా జరగదని, ఒత్తిడివుంటే యెక్కువ జరుగుటకు వీలుంటుందని ముఖ్యమంత్రిచెప్పారు. "సోషలిజాన్నిగురించిన మా ఉపన్యాసాలు మా చెవుల్లో గింగురుమంటున్నాయి. మేమేదో తప్పు (గిల్టీ) చేసినట్లుగా బాధపడుతున్నాము. మా మాటలు మాకే తగులుతున్నాయి (రికాయిల్)" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ఒక సుబ్బారెడ్డి పట్టుదల— ఇంకో సుబ్బారెడ్డి దాతృత్వం

ఒకసుబ్బారెడ్డి (మంత్రి) పట్టుదలవల్ల, ఇంకో సుబ్బారెడ్డి (దాత) దాతృత్వంవల్ల నెల్లూరు ఆస్పత్రికి పునాదిరాయి వేయుటం జరిగిందనీ; పదితో పాతికతో లక్ష రూపాయలు వసూలుచేయవచ్చుననీ; రెండుమూడు కాలాకాలకు లక్ష సంతన వసూలుజేసినా ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం ప్రయోజనంకాదనీ; అవసరకి అనధికార్లు పూనుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. యుద్ధనిధి వసూలు జరుగుతున్న నేడే, ఆస్పత్రి విరాళాల సేకరణకు గూడా పూనుకోవద్దన్నారు. ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయుటకు ప్రజలకు దేముడు శక్తిని, బలాన్ని యిస్తాడని ఆశిస్తున్నానన్నారు.

తిరుగా మునిసిపాలిటీకి ఇచ్చివేస్తాం

జానకీ హాస్పిటల్ విషయం ప్రస్తావించి, దానిని తిరుగా మునిసిపాలిటీకే యివ్వమంటే యిచ్చివేస్తామని, వారు తాము కోరిన పేరుపెట్టుకొని నిర్వహించుకోవచ్చునని వారన్నారు.

ధన్యవాదములు

శాసనమండలి సభ్యుడు డాక్టరు యం. వి. కృష్ణారెడ్డిగారు వందన సమర్పణం చేశారు.

ఆహూతు లందరిని దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ఫల పుష్పాలతో, తాంబూలంతో సత్కరించారు. ఈ శంకుస్థాపనోత్సవానికి ఆహూతులు, కార్యసంఖ్య సహజంగా వున్నట్లుండినది. —మా. వి.

ఇతర జిల్లాలు

(4 వ పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ రామానుజరావునాయుడు సదస్యులకు స్వాగతం చెప్పారు. తదనంతరం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డి, ఆంధ్ర మాజీ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారల భాషా సేవా నిరతిని కొనియాడి, వారికి యూనివర్సిటీ డాక్టరు బిరుదులిచ్చి సత్కరించ నిశ్చయించిందని వెల్లడించారు. ఛాన్సిలర్ శ్రీశ్రీ నగేష్ వారి రువురికి గౌరవ బిరుదులు ఇచ్చారు. తదనంతరము పట్టభద్రులందరూ ఒక్కొక్కరు వేదికపైకిపోయి ఛాన్సిలర్‌కు గౌరవ పురస్కారంగా వందనమాచరించి పట్టా పుచ్చుకున్నారు. గవర్నరు పట్టభద్రులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

తదనంతరం వైస్‌ఛాన్సిలర్ విశ్వవిద్యాలయ కార్యనివేదికను సమర్పించారు.

డాక్టరు గోపాలరెడ్డిగారు తన స్నాతకోపన్యాసాన్ని వుత్తేజకరంగా చదివారు. సుమారు 30 నిముషాలసేపు చేసిన తమ ఉపన్యాసంలో శ్రీ గోపాలరెడ్డి, ప్రస్తుత దేశ పరిస్థితుల్లో విద్యార్థుల బాధ్యతలు, విధులను గురించి చెబుతూ, ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని రక్షించవలసిన బాధ్యతను నాయకులతో పాలుపంచుకోవాలని ఉద్బోధించారు. క్రమశిక్షణ, దేశభక్తి, విద్యార్థుల్లో గాఢంగా అలవడాలని, పట్టాలు పుచ్చుకొన్న విద్యార్థులు దేశసమైక్యతకోసం పాటుపడి, భాష, కుల, మత వైషమ్యాలకు విద్యార్థులు ప్రాముఖ్యము, చోటు ఇవ్వకూడదని సెలవిచ్చారు. కష్టపడి మహనీయులు సాధించి సంపాదించిపెట్టిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవలసిన, రక్షించుకోవలసిన తరుణం వచ్చిందని, అందుకు విద్యార్థులు ముందుకువచ్చి ఏ త్యాగానికైనా సిద్ధపడివుండాలని ఉద్బోధించారు.

తరువాత రిజిస్ట్రారు వందన సమర్పణం గావించారు. సభ జయప్రదంగాముగిసింది.

నదీజలాల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఇరుగు రాష్ట్రాలమధ్య సహకారం అవసరమైన యీ తరుణంలో, అధికారోత్సాహమే ప్రధమలక్ష్యంగా, అత్యయిక పరిష్కారానికి ప్రధాని పూనుకోవలసిననియే, యిక్కడి రాజకీయ నాయకులు పలువురు కోరుకుంటున్నారు. రైతుపెద్ద శ్రీ బ్రహ్మయ్యగారుకూడా అదే మంచిదని అంటున్నారు.

ఈవారం యిక్కడకువచ్చిన జగ్‌జీవన్‌రాంతోకూడా ప్రాజెక్టుల విషయంలో జాతీయ, అత్యయిక ప్రయోజనాదృష్టి అవసరమనియాయనఅన్నారు. అదృష్టితోచూస్తే, తక్కువఖర్చుతో, యెక్కువ ప్రయోజనాలనుయిచ్చే శ్రీ శైలం జలవిద్యుత్ పథకము నిక యింతమాత్రము ఆపియుంచడం తగదని, అదేవిధంగా తెలంగాణా పాలిటి కల్పతరువైన పోచంపాడుకూడా తక్షణ అవసరమని నివేదించారు. జాతీయ రక్షణకు, దేశాన్ని భిక్షాపాత్రనుంచి కాపాడేందుకు అంద్రులు యిట్లు తహతహ చెందుతూండ మైసూరు మంత్రి వీరేంద్ర పాటిల్ నాగార్జునసాగర్ తృతీయదశకు అనుమతినివ్వరాదంటున్నారు,మూడవదశ అంటూ మాకు లేనేలేదంటూ, ఉన్నదల్లా ఒక నాగార్జునప్రాజెక్టు అంటూ, ఇరిగేషన్, విద్యుత్ పథకం దశలు అంటూ రెండు మాత్రమే వున్నాయంటూ మన మంత్రి పి. సి. వారికి ఓనమాలు దగ్గరనుంచి విపరించి చెప్పవలసివస్తున్నది.

ఎవరు ఎన్ని వివరణలు చెప్పినా ప్రయోజనంలేని పిడివాదులను పరిష్కార మార్గంలోకి మళ్ళించేశక్తి ఒక్క ప్రధాని నెహ్రూకు మాత్రమే వున్నది. కావున అత్యయికస్థితియే, అత్యయిక అవసరంగానైనా ఆయన యీ సమస్యను అకళింపు చేసుకుని, పరిష్కరించటం అవసరమని ఆంధ్ర పార్లమెంటు సభ్యులుకూడా వచ్చే వారం వత్తిడి తేబోతున్నారు.

ఇదీలోకవృత్తం

(3-వ పేజీతరువాయి)

కాశ్మీరాన్ని 'తునకగను' జేసి, ఆ సమస్యను పెద్దలు, తమ అస్త్రాలు కలిసి పరిష్కరించుకుంటారట. ఇంతకంటే, జన వాక్యసేకరణ తతంగంకంటే, జాయింట్ కంట్రోల్ ఉభయతారకం.

ఈ సమయంలోనే కాశ్మీరంగాక మిగిలిన సమస్యలనన్నైతం మనవైపునుంచి నేరానికి లేవదీయడానికి సంకోచింపరాదు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O.S. 152 of 55. E.P. 546 of 62

వెల్లటూరి వెంకట్రామాచార్యులు —వాది.

దోడవరపు పణిభూషణాచార్యులు S/o శేషయ్య, సాకిన - అద్దేపల్లి —3-వ ప్రతివాది.

3-వ ప్రతివాది అనువారికి:-

వాది డిక్రీకాకి వసూలు నిమిత్తం నీకు అరెస్టువారంటు పెట్టగా నీకుగల ఆక్షేపణలు తెలియజేసుకొను నిమిత్తం 21-2-63 తేదికి వేసిరి. వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియజేసుకోవలయును.

—పరుచూరి కృష్ణమూర్తి, అడ్వకేటు

గూడూరు ప్రి. డి. ము. కోర్టులో

S. C. No. 230 of 1962.

పర్వేపల్లి మహాలక్ష్మమ్మ —వాది.

పొక్కాళి కోటయ్యశెట్టి —ప్రతివాది.

పైనెంబరులోనివాది ప్రతివాదిమీద ప్రోనోటు బాకీలకుగాను దావాచేసినందున ఈ విషయమై ప్రతివాదికి ఆక్షేపణలున్న ఎడల 22-2-63 తేది పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను.

—టి. కె. శ్రీనివాసన్, అడ్వకేటు.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.